
ఆంధ్రసచిత్రవారపత్రిక


-7-72

50 పైసలు



గ్రోమోర్ కాంప్లెక్స్ ఎరువులు
భూమిలో పోషక పదార్థములను
చేర్చటం మాత్రమే కాదు,
వివిధ పైరులకు కావలసిన
సంపూర్ణ పోషణ నిస్తాయి.
అదే గ్రోమోర్ కాంప్లెక్స్
ఎరువుల ప్రత్యేకత!






చాలా రకాల
ఎరువులు వాడితే

నత్రజని మురుగు నీటి ద్వారాను,
వాయు రూపంలోను వృథా అయిపోతుంది.
భాస్వరామ్లం రసాయనిక మార్పుచెంది
పైరుకు అనుకూలంగా అందదు.

గ్రోమోర్ వాడి
తేడా చూడండి

అమోనియా రూపంలో అందే నత్రజని
భూమిలో నిలిచి పైరు పెరిగినంత కాలం
వృథా చెందక లభిస్తుంది. భాస్వరామ్లం నీటిలో
కరిగి పైరుకు చాలా అనుకూలంగా అందుతుంది.

గ్రోమోర్ కాంప్లెక్స్ ఎరువులు మీ డబ్బుకు
మహత్తరమైన విలువను అందజేస్తాయి!



చేనుకు చేవ,
రైతుకు రొక్కం —
గ్రోమోర్

కోరమాండల్
ఫెర్టిలైజర్స్
లిమిటెడ్

మీకు కావలసిన గ్రోమోర్ ఎరువులు మీకు
దగ్గరలోనున్న ప్యారీ వారి ఎరువుల
డిస్ట్రిబ్యూటర్ల వద్ద కొనండి.


SPR
పదవుల కోసం
పెదవుల కోసం
ప్రాకులాడే కాలంలో ప్రాణాలకు
సైతం తెగించి ప్రజలను
కాపాడిన మహావీరుని గాథ!
విజయలలితా పిక్చర్స్ వారి
అదృష్ట దేవత
రచన-సమర్పణ: వేటూరి * దర్శకత్వం: కె.ఎస్.ఆర్.దాసు
ఛాయ ఎస్.ఎస్.లాల్ సంగీతం కోదండపాణి

ఆంధ్రసచిత్రవారపత్రిక

డిటెక్టివ్ నవలల పోటీ!

ఉత్తమ రచనకి

రు. 1,116 బహుమతి

డిటెక్టివ్ నవలా రచయిత(్రు)లకి మంచి అవకాశాన్ని, ప్రోత్సాహాన్ని కలిగించడానికి ఈపోటీ నిర్వహిస్తున్నాము. పోటీలో ఉత్తమ నవలగా ఎన్నికైన రచనకి రు. 1,116 లు బహుమతి యిస్తాము. రచయిత(్రు)లందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని పోటీలో పాల్గొని దీనిని జయప్రదం చెయ్యగలరని ఆశిస్తున్నాము.

నిబంధనలు

1. పోటీకి పంపే నవలలు 75 అరఠావు (ఎక్సర్‌సైజ నోట్‌బుక్ పేజీకి రెట్టింపు) లకి మించి ఉండరాదు.

2. రచనలు వాస్తవానికి దగ్గరగా ఉండి, తెలుగుదనం నిండి ఉండాలి. స్వంతరచనలు తప్ప అనువాదాలు, అనుసరణలు అయి ఉండకూడదు. ఇంతకుముందు ప్రచురణ అయి ఉండ కూడదు.

3. నవల తమ స్వంత రచనేనని దేనికీ అనుసరణకాని, అనువాదం కాని కాదని రచయిత(్రి) హామీ రాసి పంపాలి. ఈ హామీలు నవలవ్రాత ప్రతిమీదే రాసి ఉండాలి. హామీలేని రచనలు పోటీకి అంగీకరింపబడవు.

4. నవల వ్రాతప్రతిమీద, కవరుమీద, 'డిటెక్టివ్ నవలలపోటీకి' అని స్పష్టంగా రాయాలి. రచయిత(్రి) పేరు, చిరునామా కూడా వ్రాతప్రతిమీద స్పష్టంగా రాయాలి.

5. రచనలని 'సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, 7, తంబుచెట్టి స్ట్రీట్, మదరాసు—1కి' పంపాలి. వ్యక్తులపేర పంపరాదు.

6. ఉత్తమ రచనకి సంబంధించిన తుది నిర్ణయం ఆంధ్ర సచిత్ర వారపత్రిక సంపాదకునిదే. ఈ విషయమై ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపడానికి వీలులేదు. పోటీకి సంబంధించిన ఏ విషయం గురించీ ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపే అవకాశం లేదు.

7. బహుమతి పొందని నవలల వ్రాత ప్రతులని మేమే తిప్పి పంపే ఏర్పాటు చేస్తాము. కానీ వాటివిషయంలో మేము ఎలాంటి బాధ్యతనీ స్వీకరించలేము. రచయిత(్రు)లు తమరచనలతో పాటు, తగినన్ని స్టాంపులు అతికించిన స్వంత చిరునామా కల కవర్లని జతపరచనవసరం లేదు.

8. పోటీకి గడువు తేదీ 30—9—1972. ఆ తర్వాత మా కార్యాలయం చేరిన రచనలని పరిశీలించడం జరుగదు.

9 పోటీలో బహుమతి పొందిన డిటెక్టివ్ నవల ప్రచురణ 1973 సంక్రాంతి సంచికలో ప్రారంభిస్తాము.

ముగింపు తేదీ 30-9-1972

రచయిత(్రు)లందరూ మాతో సహకరించి ఈ పోటీని జయప్రదం చెయ్యవలసిందిగా కోరుతున్నాము.

ఉత్తరాలు

న్యూఢిల్లీ తెలుగు స్కూల్ సొసైటీ కార్యనిర్వాహకవర్గం సంతాపం

న్యూఢిల్లీ తెలుగుస్కూల్ సొసైటీ కార్యనిర్వాహకవర్గంవారు శ్రీ శంభుప్రసాద్‌గారి మృతికి తమ సంతాపాన్ని వెల్లడిస్తున్నారు. తెలుగుభాష పట్ల, విద్యాభివృద్ధిపట్ల శ్రీ శంభుప్రసాద్‌గారికి గల అనురక్తి జగద్విదితమైన విషయం. తెలుగు జర్నలిజం జ్యోతిని ఆయన దేశోద్ధారక నాగేశ్వరరావు పంతులుగారి నుండి స్వీకరించి దానిని జ్వాజ్వల్యమానంగా వెలుగొందేటట్లు చేశారు. వారి కుటుంబానికి సొసైటీవారు తమ గాఢ సంతాపాన్ని తెలియ జేస్తున్నారు.

కె. సూర్యనారాయణ,
సంయుక్త కార్యదర్శి,
తెలుగు స్కూల్ సొసైటీ,
(న్యూఢిల్లీ)

ఢిల్లీ ఆంధ్రా ఎడ్యుకేషన్ సొసైటీ రజతోత్సవాలు

అక్టోబరు 20, 21, 22 తేదీలలో ఢిల్లీ ఆంధ్రా ఎడ్యుకేషన్ సొసైటీ రజితోత్సవాలు జరుపబడతాయి. ఈ ఉత్సవాలకు ప్రారంభోత్సవం చేయడానికి రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి అంగీకరించారు.

ఈ సందర్భంలో తెలుగు, ఇంగ్లీషు, హిం[దీ] భాషలలో ఒక 'సావనీరు'ను ప్రచురించడానికి ని[శ్చ]యించబడింది. ఇందు అనేక ప్రముఖుల వ్యాసాలతో బాటు, భారతదేశంలో ఆంధ్రేతర ప్రాంతాలలో నడుపబడుతున్న ఆంధ్ర తెలుగు— విద్యా సంస్థలు, సాంస్కృతిక సంస్థలు, గ్రంథాలయ, క్రీడా సంస్థల గురించి వ్రాసిన వ్యాసాలు, ఫోటోలు కూడా ప్రచురించాలని సంకల్పించబడింది. కాని మా దగ్గర ప్రవాసాంధ్రుల సంస్థల చిరునామాలు పూర్తిగా లేవు. అందుచేత యీ విషయమై వారికి నేరుగా ఉత్తరాలు వ్రాయడానికి అవకాశం లేకపోయింది. కాబట్టి ఈ ప్రకటన ద్వారా ఆ[యా] సంస్థల అధినేతలను, వారి చిరునామాలు వీలైనంత త్వరలో మాకు తెలియపర్చవలసిందిగా అలాగే వారి వారి సంస్థల చరిత్ర, కార్యకలాపాలను గురించి క్లుప్తంగా ఇంగ్లీషులోగానీ, తెలుగులో గాని వ్రాసి వాటితో ఆ సంస్థల కార్యకలాపాలను, నిర్మించిన భవనాలను చూపెట్టే ఫోటోలను కూడా ఈ క్రింది చిరునామాకు పంపవలసిందిగా కోరుతున్నాము.

టి. రామచంద్రరావు,
Chairman
Souvenir Committee
Andhra Education Society
Silver Jubilee Celebration,
1, Deen Dayal Upadhyay Marg
New Delhi-1

లక్ష్మి యిష్టములను గురించిన తాజా వార్త.

తను నటించిన ఫిల్ము ప్రారంభపు రాత్రి తారగా వెలుగుతున్న లక్ష్మిని మీ యిష్టములు ఏమిటని అడిగితే, ఆమె నవ్వుతూ యిచ్చిన జవాబులు :

'సితార్ : దాని మధురమైన ధ్వనికి నేను పరవశించిపోతాను. సువాసన : తేలికైన అత్తరు వాసనకు నేను ఏదో అయిపోతాను. ఆదివారములు : వారం అంతలో నాకు యిష్టమైన రోజు. నెలలో అన్నీ ఆదివారాలైతే ఎంత బాగుండును అనుకొంటాను!'

మీ సౌందర్య రహస్యము అని అడిగితే లక్ష్మి చిరునవ్వు చిందిస్తూ అన్నారు. 'లక్స్. ఎల్లప్పుడూ'



'నా సౌందర్య రక్షణకు నేను వేరే ఏ సబ్బునూ నమ్మను. శుద్ధమైన, సౌమ్యమైన లక్స్ నేను ఏరి కోరి వాడే సబ్బు'

Lakshmi

హిందుస్తాన్ లీవర్ వారి ఒక శ్రేష్ఠమైన తయారీ.

LTDL. 348

కథలు

'పెళ్ళికానుక' అనేమాటకి 'పెళ్ళి ప్రజెంటేషన్' అని అఫరపురపు తేజోవతిగారు వాడినట్లు తోస్తుంది. 'ప్రెజెంటేషన్' అనే ఉచ్చారణ సరేనా అని 'చాంబర్స్ డిక్షనరీ' తీసి చూడగా సరయిన ఉచ్చారణని తెలుగు లిపిలో సూచించటానికి 'ప్రెజెంటేషన్' అనిరాయా అని అనిపించింది! 'జ'ని ఇక్కడ 'ఒజవాజ'లో లాగ ఉచ్చరిస్తే బాగుంటుందనుకుంటాను.

ఇది తప్పు పట్టటానికి రాసిన ఉత్తరంకాదు. మనం తెలుగులో 'ఇంజనీరు, డిగ్రీ, ఎడ్యుకేషన్' అంటూ ఉంటాము, 'బ్రహ్మ' అని రాస్తాము, 'బ్రహ్మ' అని ఉచ్చరిస్తూ ఉంటాము, అంతేకాదు. 'మూడు'లో మూడుకి ఉన్న ఉచ్చారణ 'ఇంట'లో సున్నాకి లేదు' అయినా 'ప్రజెంటేషను' వ్రాయటానికి కొంచెం బాధ కలిగింది నాకు ....

పి. సి. రావు (కలకత్తా)

* * *

ఉన్నవ విజయలక్ష్మిగారి 'నేను మామూలు మనిషిని' కథలో సరళపాత్ర మమ్మెంతో ఆకర్షించింది. శ్రీ యర్రంసెట్టి శాయిగారి 'రిట్రెంచ్ మెంట్' కథ మానసిక బాధను కల్పించినది.

లతీఫుద్దీన్ అహమద్, వి. నందయ్య. (సుల్తానాబాద్)

* *

జూపాటి సంపత్కుమారాచార్య గారు వ్రాసిన 'ఏడు వుత్తరాల కథ' చాలా బాగుంది. 'శేషగిరి, కుంతలచీర' 'తీయనికలలా—తీరని వెతలు' కథలు బాగున్నాయి. రచయితలకు నా ధన్యవాదాలు. విమలారామం గారి 'రాగధార' సీరియల్ చాలా బాగుంది.

ఇప్పిలి పార్థసారథి, (శాకూరాని)

* * *

మా అభిమాన పత్రికలో 'రిట్రెంచ్‌మెంట్' కథ పత్రికకే మకుటం.

కందుకూరి ప్రేమలత, (హైదరాబాద్)

ఉత్తరాలు

'పెళ్ళి ప్రజెంటేషను'— కథ పుష్కలం వినోదంతోపాటు చక్కని విజ్ఞానాన్ని వెదజల్లింది. పెళ్ళిళ్ళు పాత పద్ధతులు మాని, నేటి కాలానుగుణంగా జరుగుతే, దంపతులుకి, చూసేవారికి చేసేవారికి ఆహ్లాదకరంగా వుంటుంది. లేనిపోని అనవసర ఖర్చులు తప్పిపోతాయి. క్రొత్త సంసారానికి అవసరమైన వస్తువులే కానుక ఇచ్చిననాడు, గుట్టలు గుట్టలుగా పోగుపడిన జాకట్టు గుడ్డలు వుండవు. పాత పద్ధతి మారిననాడు, పెళ్ళి నిజంగా ఒక చక్కని అనుభూతి.

గాదె లక్ష్మమ్మ. (బరంపురం)

* * *

ఈవారం ఆంధ్రసచిత్రవారపత్రికలో ప్రచురింపబడిన —'పెళ్ళిప్రెజెంటేషన్' కథ వాస్తవానికి దూరంగా వున్నప్పటికిని హాస్యాన్ని దృష్టిలో పెట్టుకుని రచయిత్రి కథ నడుపుటవలన పాఠకులకు కడుపుబ్బ నవ్వుపుట్టించేదిగా వుంది.

పబ్బరాజు ఇందిరాదేవి, (ఖమ్మం)

ముఖచిత్రం

23—6—72 తేదీ పత్రికపై ముఖచిత్రం వెన్నిరాడై నిర్మల, చాలా బాగుంది. వాసంతిగారితో ప్రీవివాహ్ ఇంటర్ వ్యూ చాలా బాగుంది.

పెదిరెడ్ల అప్పారావు, (అనకాపల్లి)

*

'మోసగాళ్ళకు మోసగాడు' చిత్రం నిర్మించి ప్రేక్షకుల్లో సంచలనాన్ని సృష్టించిన కృష్ణగారి ముఖచిత్రము [30—6—72] చాల అందంగా వుంది. మంచివాళ్ళకు మంచివాడు లాగనే వుంది. నిజంగా 'కృష్ణ' గారు తెలుగుచలన చిత్ర పరిశ్రమకే వెన్నెముకవంటివారు.

ఉపేందర్, (సికింద్రాబాద్)

త్వరలో
ప్రారంభం!
అనామధేయుని ఆత్మకథ
సీరియస్ హాస్యరచన
'ఆత్రేయ'

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 - 1972)


శుక్రవారం. 14—7—72
శ్రీ విరోధికృన్నామ సం॥ ఆషాఢమాస॥ శుద్ధ పాడ్యమి

సంపుటము : 60 సంచిక : 47

స్థాపితము
1908

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
ఆంధ్రపత్రిక కార్యాలయము
1, తంబుచెట్టి వీధి, మద్రాసు - 1
విడిప్రతి వెల 50 పైసలు

విషయానుక్రమణిక


ఎవరు ముందు?
భారత్-పాకిస్తాన్ సఖ్యత
జనాభా పెరుగుదల
కుటుంబ నియంత్రణ
చైనా
రష్యా
విరక్తి
మార్క్సిస్టులు
అధిక పన్నులు
ఆం. ప్ర.
జరగబోయే సంఘటనల ఛాయలు ముందే కనిపిస్తాయి.
OOMMEN

"నేను ఎలా బతికి బయటపడ్డాను"

——జూలియాన్ కోప్కె——

2

మధ్యాహ్నానికల్లా ఎండ భరించలేనంత ఎదిగి కూర్చుంది. తత్ఫలితంగా నేను చాలా ఎక్కువసార్లు విశ్రాంతి తీసుకోవలసి వచ్చింది. సామాన్యంగా పెరూ అడవుల్లోని ఎండల్లో కాస్త తేమ వుంటుంది. అదే వానాకాలం ఎండైతే నిశ్చయంగా తేమ వుంటుంది. రాత్రుళ్ళయ్యేసరిక్కాస్త ఎక్కువ చలేస్తున్నట్టనిపించేది. అంతేగాక రాత్రి ముదిరేసరికి వురుములతోనూ, మెరుపులతోనూ వాన ప్రారంభమయ్యేది. అయినా నాకు పెద్దగా భయం వేయలేదు. పెద్ద నదులకు దగ్గరగా ఏ జాతి పక్షులుంటాయో, మనుష్యులుండే తావులకు దగ్గరగా ఏ పక్షులుంటాయో నాకు తెలుసు గనుక పక్షుల అరుపులు వినిపించినప్పుడల్లా శ్రద్ధగా వినడం ప్రారంభించాను. కానీ ఒక్కోసారి ఆ అరుపులు సరిగా వినబడేవే కాదు.

దారంతా ఒక్కోచోట భయంకరమైన చీమలు కమ్మేసేవి. ఆ చీమలబారి నుంచి తప్పించుకోవాలంటే తొడ లోతు నీళ్లల్లో నడవాల్సి వచ్చేది. చచ్చి చెడి గంటసేపు నడిచినా, ఒక్క ఫర్లాంగు దూరం కూడా అయ్యేది కాదు. వాన కాస్త ఎక్కువైనప్పుడు మాత్రం చిన్న చిన్న పొదల క్రింద తల దాచుకునే దాన్ని. పొదలు లేకపోతే నిలువునా తడిసిపోయే దాన్ని. వాన కాస్త తగ్గాకే ప్రయాణం ప్రారంభించేదాన్ని. అష్టకష్టాలూ పడి, నానా పొదలగుండా, నీళ్ళల్లోనూ ప్రయాణం చేసేసరికి వో యాభై అడుగుల వెడల్పున్న నది వద్దకు చేరాను.

తినడానికేమీ మిగలనే లేదు.

ఆ నది వొడ్డున నడిచి వెళ్తుండగా మొసళ్ళు పెచ్చరేగిన వుత్సాహంతో నా వైపీదుకురా నారంభించాయి. అసలీ జిల్లాలోనే వున్న అడవుల్లోని నదుల్లో నీరు కొన్నిచోట్ల విషపూరితంగా వుంటుందట. నీళ్ళల్లో విషమున్న చోటు మనం గ్రహించలేక దిగితే... యికంతేనట. చాలా జాగ్రత్తగా నడుస్తే తప్ప బతికి బయటపడడం కష్టమని నన్ను నేను హెచ్చరించుకున్నాను. నది వొడ్డున యీగలూ, దోమలూ...దోమలూ యీగలూ ... కొన్ని లక్షలు.

కాలి నొప్పి రాను రానూ ఎక్కువయ్యింది. దోమలూ, యీగలూ ఆ గాయం మీదనే గుడ్లుపెట్టటం వల్ల యింకా ఆ గాయం ఎక్కువయ్యింది. ఎప్పటి కప్పుడే ఆ గాయాన్ని కాపాడుకుంటూ వుండాల్సింది. కానీ నా దగ్గర ఏ పనిముట్టూ లేదు. చిన్న సంచిలో పెట్టుకున్న ప్రథమ చికిత్స సామగ్రంతా యీ మూడ్రోజుల్లో అయిపోయింది. దోమలూ అవీ కుట్టిన చోటల్లా బ్యాండు వేస్తూ వచ్చాను. అవి కుట్టిన చోటే గాక, ఆ చుట్టూ కూడా గజ్జిలా కొన్ని చోట్ల తయారయ్యింది. చేతులనిండా కూడా ఈ దోమలు కుట్టడంవల్ల చేతులు వాచాయి. రానారానూ బాధ భరించలేనంత అయ్యింది. ఏ బాధా లేదనుకున్నంతసేపూ పట లేదు. యమబాధ ఆరంభమయ్యింది. దోమకాట్లు రెండుచేతులనిండా వ్యాపించిపోయాయి. ఏదైనా ప్రథమచికిత్స చేయకపోతే ప్రమాదమనిపించింది. చేతులు రెండూ గజ్జి వ్యాపించిన చేతుల్లా తయారయ్యాయి.

మా అమ్మ ప్రేమతో యిచ్చిన వుంగరం పోయినా, చుట్టలు చుట్టలుగా చుట్టిన వో వుంగరం మాత్రం మిగిలింది. దాన్ని చిన్న చిన్న ముక్కలు చేసి, ఆ ముక్కలను కత్తిగా వుపయోగించి, చేతులమీది, కాళ్ళ మీది యీగల, దోమల గుడ్లను గీకేశాను.



ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించడానికివచ్చిన హెలికాప్టర్. దీనిని కిందికి దించడానికి అనువైనప్రదేశంకోసం అనేకయిబ్బందులని ఎదుర్కోవాల్సి వచ్చింది.

నన్నీ విష కీటకాలు బ్రతికుండగానే తినే స్తాయేమోనని భయం వేసింది. పుళ్ళు చూసుకునే సరికి నిస్పృహ పుట్టింది; గీకేవి గీకుతుంటే మళ్ళీ కొత్తగా పెట్టేవి పెడుతున్నాయి.

ఓ పెద్ద నదిని చూస్తే, ఆనక జనాన్ని చూడచ్చనే ఆశ అడుగంటింది. అడవి మృగాలు నన్ను చూసి భయపడటం లేదంటే జనమున్న ప్రదేశానికి దరిదాపుల్లో కూడా లేనట్టే కదా! ఈ విషయం తలచుకునే సరికి మొట్టమొదటి సారిగా నా శరీరం భయంతో ముడుచుకుపోయింది. దోమల కాట్లతో, గుడ్లతో చేతులు అసహ్యంగా, భయంకరంగా తయారయ్యాయి.

'భగవంతుడా! యీ దోమలూ, యీగలూ తినడానికా నన్ను బ్రతికించావు! బ్రతికుండగానే యివి నా చేతులూ కాళ్ళూ తినేస్తున్నాయ్' అని ఏడ్చాను.

ఇంతలో పక్షుల అరుపులు వినిపించాయి.

ఆలోగానే వో హెలీకాప్టరు శబ్దం కూడా వినిపించింది. కానీ అది చాలా పైన—అంతరిక్ష మార్గంలో ఎగురుతోంది. విమానప్రమాదంలో బ్రతికి; బయటపడలేక అవస్థ పడుతున్నవారిని వెతికి, సహాయంచేసి, బయటకు లాగడానికి ఆ హెలికాప్టరు బయల్దేరితే — అంత ఎత్తున ఎందుకు ఎగరాలో నాకర్థం కాలేదు. ఈ విషయం అర్థం అయ్యేలోగానే ఆ హెలీకాప్టరు వెళ్ళిపోయింది.

నాకు అలసట వచ్చింది.

విమానంలోంచి పడి, ఎన్నాళ్ళయ్యిందో కూడా గుర్తులేదు. ఇసుకలో కూర్చున్నాను. నే కూర్చున్నచోట టర్టిల్ (తాబేలువంటి జంతువు) పాదాల గుర్తులు కనుపించాయి.

'భరించలేనంత ఆకలి వేసినపుడు; వేరే ఏదీ దొరకనప్పుడూ టర్టిల్‌ను తినచ్చు' అన్నమాట గుర్తుకొచ్చింది.

అలసట వచ్చింది. కాస్సేపలా కునుకుదామనుకుంటే వో అయిదు చిన్న ఉడుములు హుషారుగా నాకేసి చూస్తున్నాయి. వొక్కొటీ 12 అంగుళాలుండేమో! వాటిని చూస్తే భయం వేయలేదు కాని, చుట్టు పక్కల ఎక్కడైనా వాటి అమ్మ నాన్నా వుంటే... ఎంత అలసివున్నా; గమ్మున లేచి, ఆ ప్రదేశం వదలి, నడక ప్రారంభించాను. నాకు పిచ్చెక్కిందేమోనని అనుమానం వచ్చింది. నా బుర్రా, నా చెవులూ నాతో వేళాకోళం ఆడుతున్నట్లు అనిపించింది. ఏది ఏమైనా నది వొడ్డును మాత్రం వదల దల్చుకోలేదు.

1969 లో యీ అడవులలో మా నాన్నగారితో అమ్మగారితో వున్నపుడు నేను యీత నేర్చుకున్నాను. 'జీవితంలో ఏదెప్పుడు ఎందు కవసరం వస్తుందో ఎవరికి తెలుసు. ఈత ఒకనాడు నీకు ప్రాణ భిక్ష పెట్టినా పెట్టచ్చు. నేర్చుకో అమ్మాయీ' అన్నారు. ఆనాడు మా నాన్నగారు నాకు యీత నేర్పుతూ.

కానీ అరణ్యాల్లో నది ప్రవహించేచోట యీదడం చాలా ప్రమాదం. నదికి ఒక్కొక్క చోట వుధృతం ఎక్కువగా వుంటుంది. ఒక్కోచోట సుడిగుండాలుంటుటాయి.

నదిలో వుండే షార్క్ చేపలవంటి చేపలంటే తగని భయం. అవి మనిషిని కొన్ని సెకనుల్లో తినేసి, అస్థిపంజరాన్ని మాత్రం మిగిల్చేస్తాయట. అందుకని అడుగు కనిపించే లోతులోనే నెమ్మదిగా యీదుకుంటూ, మధ్యమధ్య విశ్రాంతి తీసుకుంటూ ప్రయాణం సాగించాను.

పక్షుల అరుపులు వినిపిస్తూనే వున్నాయి. కానీ అవి మనుష్య సావాసం లేని పక్షులు. ఈ అరుపుల్లోని బేధాలను మా అమ్మ నాకు చెప్పింది. సాయంతం అయ్యేలోగానే రాత్రి పడుకోడానికి అనువైనచోటు వెతుక్కుంటూండే దాన్ని. వో రోజు అలా వెతుక్కుంటుండగా కొన్నిగజాల దూరంలో వో ముళ్ళ పందివంటిది నాకేసి చూస్తోంది. భయంతో మొర్రోమని అరచేసరికి నా కేకకు భయ పడినదానిలా పారిపోయింది.

భయం తగ్గడానికి రాత్రి వో చిన్న దీపం వుంటిదున్నా బాగున్నానిపించింది. కాని ఎక్కడనుంచి వస్తుంది! నా పాలిట ప్రతి రాత్రీ భయంకరమైన రాత్రి! నేనున్న ప్రాంతానికి దగ్గరగా ఇండియోస్ (ఓతెగ



ప్రమాదకరమైన ఒకరకం చిన్న చేప

నేను ఎలా బతికి...

వారు) కనుక వున్నట్టయితే నేను దీపాల వెలుతురైనా చూస్తుండేదాన్ని. భయంకర దుష్టశక్తులను పారద్రోలడానికి వాళ్లు రాత్రుళ్లు దీపాలు అలా వెలిగిస్తారట. పగటిపూట విల్లూ అంబులు చేత్తో పట్టుకుని, చేపలవేట కొచ్చినపుడయినా నాకు కనుపించేవారు కదా!

దారిపొడుగుతా, ఈగలు, దోమలు, కొండచిలువలు, ఉడుములు, మొసళ్లు... యివే తప్ప ఒక్కమనిషిని కూడా చూడ లేదు. కొన్నిచోట్ల కోతులను, చిలుకలనూ మాత్రం చూశాను. పెద్ద పెద్ద నల్ల కప్పలను కూడా చూశాను.

ఓ కప్పను పట్టుకుని తింటేనో అనిపించింది. కానీ కనీసం ఒక్కటయినా పట్టుకోడానికి ప్రయత్నం కూడా చెయ్యలేక పోయాను. ఆ చక్కెర కడ్డీలు అయిపోయాక, తినడానిక్కూడా ఏమీ లేకనే పోయింది. ఆ భగవంతుని దయ వల్ల త్రాగడానికి మాత్రం చక్కని నీరుంది.

ఏ చెట్టు పండైనా తిందామంటే కూడా భయం. ఇక్కడి చెట్లకు కాసే పళ్ళల్లో చాలా భాగం విషం పళ్ళుంటాయట.

ఈ అరణ్యంలో బ్రతకడం కోసం ప్రకృతి పోట్లాడుతుంది. చావు బ్రతుకులకు ఎక్కడయినా పోట్లాటే కదా! వెలుతురు కోసం, ఏపుగా ఎదగడం కోసం ఒక చెట్టు తన పక్కనున్న చెట్లను చంపి, తామే నిలుస్తాయి. ఒకే రోజులో ఎనిమిదంగుళాల కన్నా ఎక్కువ ఎదిగే చెట్లు కూడా వున్నాయి. ఈ చెట్లు రయ్యిన రెండొందల అడుగుల వరకూ ఎదుగుతాయి. కానీ, ఆలోగానే వాటిని నరికి వేస్తారు కదా.

అరణ్యంలో ప్రతీదీ నిశబ్దంగా చస్తుంది. అందుకే చచ్చేదాని ఏడుపెవరూ వినరు గనుకనే అరణ్యరోదనం అన్నారు. ఇదే 'అమెజాన్ బయాలజీ.'

కొన్నిరకాల గొంగళి పురుగులను కనీసం ముట్టుకోడం కూడా ప్రమాదమే. ఇక్కడ అగ్నిపురుగులు కూడా వున్నాయి. ఇవి చెట్టు మీంచి మనిషిమీద పడుతూనే, నమ్మశక్యం కానంత వేగంతో ఆ మనిషిని చప్పరించేస్తాయట.

వీటన్నిటినుంచీ, నన్ను నేను వెయ్యి కళ్ళతో కాపాడుకుంటూండాలి. కానీ వొళ్ళు అలసిపోయి; మాట వినడం మానేసింది. ఆశావాదంతో నన్ను నేను వుత్సాహపరచుకోడం ప్రారంభించాను. నాకు అదృష్టం వుంది. అవును. కనుకనే తల్లి చని పోయినా, ఆ విమానంలో అందరూ చని పోయినా, నేను ప్రాణాలతో బయట పడ్డాను. తాత్కాలికమైన యీ అడ్డంకుల నన్ని తప్పించుకుని నేను జనాన్ని చేరగలను...ఆ ధైర్యంతోనే లేని వుత్సాహాన్ని పోగు చేసుకోనారంభించాను.

రియోయుకేయాలీని చూడగలననీ, నా తండ్రిని కలుసుకోగలనని, మా చుట్టాలతో ఆనందంగా గడపగలననీ ధైర్యం నాకుంది.

ఈగల, దోమలగుడ్డ నలాగే వోపిగ్గా పీక్కుంటూ ప్రయాణం సాగించాను. నా కన్ను కొంచెం వాపు తగ్గింది. పగటి ఎండ ప్రాణాలు తీసేస్తోంది. రాను రానూ నడవడమే కష్టమైపోతోంది. ప్రవాహ వేగం ఎక్కువైనందువల్ల యీదలేక పోయాను.

ఈ దిక్కూ, అతీగతీ లేని యీ అడవుల్లో యింకా ఎన్నాళ్ళిలా నడవాలో తెలియలేదు. అడవిలోంచి బయటకు నడుస్తున్నానో, బయటనుంచి అడవిలోపలకు వెళ్ళిపోతున్నానో కూడా బోధపడటంలేదు.

మనస్సుకు కాస్త ధైర్యం వస్తే బాగుణ్ను.

కానీ, అది నా తరం కాలేదు. మనో ధైర్యం రెట్టింపు వేగంతో తగ్గుతూ వచ్చింది. చివరికి అడుగుతీసి అడుగు వేయలేనంత నిస్పృహ పుట్టింది. అసలు విమాన ప్రమాదం! సంభవించి ఎన్నాళ్ళయ్యింది. ఏ తారీఖివాళ! ఏరోజు అన్న విషయాలు కూడా జ్ఞాపకం లేవు. సాయంత్రమయితే రాత్రి పడుకోవాల్సినచోటు వెతుక్కోవాలన్న విషయం మాత్రం గుర్తుంటోంది.

ఆ పని కూడా చేయలేక, వున్నచోటే పడుందామని నిర్ణయించుకుని పడుకుని, చుట్టూ చూశాను.

నా కంటికి అది కనపించింది.

అది...అదో పడవ.

(ఇంకా ఉంది)

వారఫలం

14-7-1972 శుక్రవారం మొదలు
20-7-1972 గురువారం వరకు

మేషం: వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. పోటీవారితో వాద ప్రతివాదాలు తగవు. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు. భాగ స్వాములతో కలసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు.

వృషభం: మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుంటుంది. దైవ కార్యాలు నెరవేరతాయి.

మిధునం: వ్యాపారంలో పోటీవారి పోటీతగ్గుతుంది. సజ్జన సాంగత్యం లభిస్తుంది. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణాలు వాయిదా పడతాయి. వారం ఆఖరులో మీ ప్రయత్నాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి.

స్త్రీలకు:— సంతోషకరమైన వార్తలను వింటారు. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

కర్కాటకం: ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. వారం ఆఖరులో ఆదాయం అధికంగా వుంటుంది.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుంటుంది. సాహిత్య కళా రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

సింహం: అన్ని వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. ప్రయాణాలోచనలు చేస్తారు. అధికారుల వలన జరుగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. బంధు మిత్రులను కల్సుకొంటారు.

కన్య: లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. ప్రయాణాల్లో శ్రమకలుగుతుంది. వారం మధ్యలో వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. మీ ఆలోచనలు లాభదాయకంగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుండదు. సాటివారితో గౌరవం లభిస్తుంది.

తుల: వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వారం మధ్యలో చికాకులు యేర్పడతాయి. మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు బాగుంటాయి.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

వృశ్చికం: మీకంటే పెద్దవారు కూడా ఇప్పుడు మీ సహకారాన్ని కోరవలసి వస్తుంది. సజ్జనసాంగత్యం లభిస్తుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం ఆఖరులో ప్రయోజనంలేని శ్రమకలుగుతుంది.

స్త్రీలకు:— దైవ కార్యాలు నెరవేరతాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు.

ధనుస్సు: వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. అధికారుల వలన జరుగ వలసిన వ్యవహారాలు బాగుంటాయి. మీ ప్రయత్నాలు ప్రోత్సాహ కరంగా ఉంటాయి.

స్త్రీలకు:— వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. బంధు మిత్రులనుకల్సుకొంటారు.

మకరం: శ్రమపడినా ఫలితం ఉండదు. ఉద్యోగంలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు. వారం మధ్యలో ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేయగలరు. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాల్లో చికాకులు కలుగుతాయి. పుణ్య కార్యాలు చేస్తారు.

కుంభం: భాగ స్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగుంటాయి. సాటివారిలో గౌరవం లభిస్తుంది. వారం మధ్యలో ఆందోళన కలుగుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం ఆఖరులో వృత్తివ్యాపారాలు బాగుంటాయి.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుండదు. ప్రయాణాలోచనలు చేస్తారు.

మీనం: వ్యాపారంలో శ్రమమీద అనుకూలత లభిస్తుంది. ఆడంబరం కోసం వ్యయంచేస్తారు. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. వారం ఆఖరులో ఆకస్మికంగా చికాకులు యేర్పడతాయి.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. దైవ కార్యాలు నెరవేరతాయి.

—మహేష్

ఒక వారం విపరీతం — ఫాలాక్షుడు

ప్రేమ-ప్రతీకారం

అరూరుకు చెందిన కుండల్‌మడు అనే గ్రామంలో 45 ఏళ్ళ కాళి అనే ఆయన మొదటి భార్య సీతకు ఇద్దరు కూతుళ్ళూ, ఒక కొడుకూ వున్నారట. రెండో భార్య జలచ్చికి మాత్రం పిల్లలు లేరట. కాళి ఎప్పుడూ సీత యింట్లోనే వుండడంవల్ల జలచ్చికి కసిపుట్టి, ప్రతీకారవాంఛ చెలరేగి, ఒకనాడు తనింటికి వచ్చిన కాళికి కాఫీలో విషం కలిపి ప్రేమతో యిచ్చిందట. అది త్రాగిన కాళి అక్కడికక్కడే చనిపోయాడట.

జోస్యం చెప్పే యంత్రం

పశ్చిమ జర్మనికి చెందిన వో సంస్థ జ్యోతిష్యం చెప్పే యంత్రాన్ని కనుగొన్నదట. ప్రముఖ జ్యోతిష శాస్త్రజ్ఞులు, మనస్తత్వవేత్తలు, గణితశాస్త్రజ్ఞులు, ఇంజనీరులూ కలిసి రెండేళ్ళు కష్టపడి యీ



యంత్రాన్ని తయారుచేశారట. పేరూ, జన్మతేదీ, జననకాలం, జన్మస్థలం, స్త్రీయా, పురుషుడా అన్న విషయాలను ఆ యంత్రానికి తెలియజేస్తే రెండే రెండు నిముషాలలో ఆ వ్యక్తి భవిష్యత్తు గురించి ఆ యంత్రం పుద్యానిస్తుందట. భళిరే....

బీహార్‌లో వడగాడ్పులు-మరణాలు

బీహార్‌లో వడగాడ్పులవల్ల మరణించిన వారి సంఖ్య 283 కు ఎదిగిందట. గడచిన కొన్ని రోజులలో వీస్తున్నయీ వడగాడ్పులవల్ల మోకామేహ్—బరౌని పారిశ్రామిక ప్రాంతంలో ఇంకో 15 మంది, గయ ప్రాంతంలో మరో ఇరువురూ మరణించినట్లు వార్తలందాయట.

బస్సులో ప్రసవం

తిరువనంతపురంలో ఆరోగ్య పరీక్ష చేయించుకోడానికి బస్సులో ఆసుపత్రికి వెళ్తున్న వో గర్భిణి స్త్రీ మధ్యమార్గంలో బస్సులోనే ప్రసవించిందట. బస్సులోని తోటి స్త్రీ ప్రయాణీకులా కాన్పుకు సహాయం చేశారట.

నడివీధిలో నగలని అపహరించిన రక్షక భటులు!

మే 30వ తేదీన ఢిల్లీలో కమలామార్కెట్ పోలీసు స్టేషనుకు చెందిన జానకీ ప్రసాద్ అనే వో కాన్‌స్టేబులు, కరోల్‌బాగ్ పోలీసు స్టేషనుకు చెందిన గుల్షన్ అనే వో కాన్‌స్టేబులు కలిసి చాందినీ చౌక్ ప్రాంతంలో వెళుతున్న వో వ్యక్తి నటకాయించి, అతని వద్దనున్న నగలు తస్కరించి ఇక్కి వంచన లేకుండా పారిపోయారట.

కాల్పులలో మరణించిన కార్మిక నాయకుడు

కొత్తగూడెంలో బేరియం కెమికల్స్ కార్మికులు చేస్తున్న సమ్మె సందర్భంలో జరిగిన దొమ్మీలో పోలీసులూ, వారి తుపాకులూ కలుగ జేసుకోడం వల్ల వో కార్మిక నాయకుడు మరణించాడనీ, పెక్కుమంది గాయపడ్డారని వార్త వచ్చిందట. సమ్మె చేస్తున్న వారు పోలీసుల మీద రాళ్ళు రువ్వారని, అది అనంతరం కాల్పుల వరకూ సాగిందని అంటున్నారు.

మద్రాసు సముద్రతీరంలో స్త్రీ శవం!

మద్రాసుకు చెందిన సుబ్రహ్మణ్యం అనే అతని కూతురు మాల ప్రసవానికి పుట్టింటికి వచ్చిందట. వచ్చి నాలుగు రోజులు గడిచాక, అయిదోనాడు ఆమె కనబడలేదట. ఈ విషయం సుబ్రహ్మణ్యం పోలీసులకు తెలియ జేశాడట. వారు పరిశోధించి, మొన్న సముద్రపొడ్డున ఆమె శవాన్ని కనుగొన్నారట. ఈ చావు ఎలా సంభవించింది? ఆమె ఆత్మహత్య చేసుకున్నదా? లేక హత్య చేయబడ్డదా అన్న విషయం పోలీసులు ఆరాలు తీస్తున్నారు.

హత్యకి దారితీసిన భూమి తగాదా

కులుతుమ్ అనే గ్రామంలో 55 ఏళ్ళ పళని స్వామి, పెరియకన్నన్ అనే అతనితో కలిసి 2 భూమి కవులుకు తీసుకుని వ్యవసాయం ప్రారంభించారట. తత్సంబంధమైన గొడవలలో మాటా మాటా పెరిగి రభస అయ్యే సరికి పెరియకన్నన్ తుపాకితో పళని స్వామిని కాల్చి చంపేశాడట.

కడుపునొప్పి భరించలేక ఆత్మహత్య

వేలూరుకు చెందిన తులసీరాం అనే అతని భార్య 33 ఏళ్ళ వనకవల్లి, కొన్ని నెలలుగా కడుపు నొప్పితో బాధ పడుతూ, ఇహ పడలేక భర్త బయటికి వెళ్ళిన సమయం చూసి, యింట్లోనే వురి పోసుకుని, ఆత్మహత్య చేసుకున్నదట. ఈమెకు 10 నెలల పిల్లాడు కూడా ఉన్నాడట.

ప్రళయంగా మారిన ప్రణయం

కేరళ కళ్ళికోట వైద్య కళాశాలలో డాక్టరు పట్టా పుచ్చుకున్న 25 ఏళ్ళ విజయ అనే అమ్మాయి అదే కాలేజీలో చదువుతున్న వో యువకుణ్ని ప్రేమించిందట. కాని వారిద్దరికీ మధ్య ఏదో ఘర్షణ వచ్చిందట. ఆ తరువాత విజయ కనుపించలేదట. వో రెండ్రోజుల తరువాత సోర నూరు అనే వూరు స్టేషనులో ఆగిన వో ప్యాసింజరు బండిలో ఆమె స్పృహతప్పి పడున్నదట. ఆసుపత్రికి తీసుకు వెళ్ళేలోగానే ఆమె చనిపోయిందట. ఆమె విషం తీస్కున్నట్లు శవ పరీక్ష నిర్ధారణ చేసింది.

పట్టాలు పుచ్చుకున్న నిరుద్యోగులు

భారతదేశంలో చదువు పూర్తయ్యిందని పట్టాలు పుచ్చుకున్న వారిలో 25 శాతం వుద్యోగాల కోసం తడుముళ్ళాడుతున్నారట. ఈ విషయం 1971 లెక్కల ప్రకారం తేలిందట. దేశంలో యిప్పుడు 1,94,000 మంది సైన్స్, వైద్య, ఇంజనీరింగ్ పట్టభద్రులు, 3,25,000 మంది ఆర్ట్స్, కామర్స్ పట్టభద్రులూ నిరుద్యోగులుగా వుంటున్నట్లు (అవి వారికి సరదా కాదు), 32 వేల మంది సైన్స్, ఇంజనీరింగ్, వైద్యశాస్త్ర పట్టభద్రులు దరఖాస్తు పెట్టుకున్నారట—ఎవరికి!



పోలీసు కాన్‌స్టేబుల్ దుశ్చర్య!

మైసూరు రాష్ట్రానికి చెందిన గుడిబండ అనే గ్రామంలో ఓ పోలీసు కాన్‌స్టేబులు, ఉద్యోగం పోయిన ఓ బస్సు కండక్టరు చేరి మొన్న 8 వ తేదీ రాత్రి ఒక యింట్లో జొరపడి, ఆ యింట్లోంచి కన్నెపిల్లను బలాత్కారంగా ఎత్తుకు పోతుండగా వారు పారిపోతున్న కారును ఆ వూరివారు పట్టి ఆపేశారట. సమయానికి ఆమెను రక్షించారట.

ప్రళయం?

సామూహిక సనాతన ప్రార్థనలు మానేసి, సర్వ నాశనానికి ఎప్పుడైతే ప్రారంభోత్సవం జరుగుతుందో అప్పటినుంచి 1290వ రోజున ప్రపంచమే అంతమై పోతుందని, బైబిల్ పాత నిబంధన 12వ అధ్యాయంలో 11వ పద్యంలో డేనియల్ చెప్పియున్నారని, 1969 ఏప్రియల్ 3వ తేదీన పోప్ పాల్‌గారు పవిత్రమైన ప్రార్థనలను రద్దు చేసే కొత్త పద్ధతిని ప్రవేశ పెట్టారని, అంతేగాక ద్రాక్ష రసాన్ని, రొట్టెనూ పవిత్రం చేసే మంత్రాలలో సహితం మార్పులు చేశారని, కనుక ఆ రోజునుంచీ సరిగా 1290వ రోజు అనగా 1972 అక్టోబరు 13వ తేదీన ప్రళయం ప్రారంభమై, మూడు రోజులలో ప్రపంచ చరిత్ర ముగిసిపోతుందని, 13వ తేదీ సూర్యోదయమే అవదని కొచ్చిన్ 'లాటిన్ కాథలిక్స్ ఫర్ ఆర్థడాక్స్'కి చెందిన ఒకాయన వాపోయారట.



మేనల్లుడిని రక్షించబోయి మునిగిపోయిన మేనమామ

జూన్ ఆరవ తేదీన బొంబాయి నగరం ఉత్తర శివార్లలోని తులసి సరస్సులో 18 ఏళ్ళ నసీం అస్లాం అబ్దుల్ హబీబ్ అనే కుర్రాడు మునిగిపోతుండగా, అతని మేనమామ జబ్బార్ ఆలం మ్రజాల్లా అనే 22 ఏళ్ళ ఉపాధ్యాయుడు రక్షించబోయి, తానూ మునిగిపోయాడట. చివరికి మ్రజాల్లా శవం మాత్రం దొరికిందట.

ఒకవారం విపరీతం

అగ్నిప్రమాదాలు

విజయవాడకు 10 కిలో మీటర్ల దూరంలో వున్న కానూరులో గతనెల 9 వ తేదీన జరిగిన అగ్ని ప్రమాదంలో 300 యిళ్ళు, 10 గడ్డి వాములు, దగ్ధమవడమేగాక, వో అయిదేళ్ళ బాలుడు కూడా కాలి, మసయిపోయాడట. విజయవాడకు 22 కిలో మీటర్లలో జరిగిన అగ్ని ప్రమాదంలో 150 పాకలు తగులబడ్డాయట. ఒంగోలులో జయలక్ష్మి టాకీసు కాలిపోవడంవల్ల 2½ లక్షలు నష్టమని తేలిందట. తెనాలి పాండురంగపేటలో 7 వ తేదీ మధ్యాహ్నం అగ్ని ప్రమాదంలో 150 పాకలు, నాలుగు డాబా యిళ్ళు తగులబడ్డాయట. ఈ నష్టం సుమారు రెండు లక్ష లుంటుందని అంచనా. గుడివాడకు పదిమైళ్ళ దూరంలోవున్న కురుమద్దాలి అనే వూరిలో 7 వ తేదీన 40 గడ్డి వాములు, 20 పూరిళ్ళు, ఒక పెంకుటిల్లు, 30 పశువుల పాకలు పూర్తిగా తగులబడ్డాయట.

విజయవాడ అజిత్‌సింగ్ నగర్‌లో 10 వ తేదీన 32 పూరిళ్ళు తగులబడ్డాయట. అన్నవరంలో 8 వ తేదీ మధ్యాహ్నం దారుణమైన అగ్ని ప్రమాదంలో సుమారు వెయ్యిళ్ళు దగ్ధమైపోయాయట. నష్టం సుమారు 5 లక్షలని అంచనా వేశారట. విజయవాడకు చెందిన భాస్కరరావుపేట, కృష్ణలంకలు కాలి దగ్ధమైపోయాయట.

ఇవన్నీ చూస్తుంటే ఎవరో విద్రోహకులు కావాలనీ పనులు చేస్తున్నారేమోనన్న అనుమానం వస్తోందని, కనుక యీ విషయంలో సదరు ప్రభుత్వం పరిశీలించాలని విజయవాడ శాసనసభ్యుడు డాక్టరు దవ్వాలపాటి రామారావుగారన్నారట. ఎబ్బెబ్బె అలాటిదేమీలేదు. ప్రజలలో అలాటి అనుమానా లక్కరలేదు. ఇది మామూలుగా జరిగినదేకానీ, ఏ ద్రోహుల పనీ కాదు కాదని ముఖ్యమంత్రి శ్రీ నరసింహారావుగారన్నారట.

ఆగ్రహంతో ఆపరేషన్‌ని మధ్యలో వదిలేసి వెళ్ళిన లేడీ డాక్టర్!

కొత్తపేటకు చెందిన కెరంగి గ్రామ వాస్తవ్యురాలు 18 ఏళ్ళ మీనమ్మ అనే గర్భిణి స్త్రీని ఆమె తల్లి అల్లూరు ఆసుపత్రికి తీసుకు వెళ్ళిందట. అక్కడ లేడీ డాక్టరు మీనమ్మకు ఆపరేషను చేయాలని, ఆపరేషను చేయడానికి తనకు వంద రూపాయలు యివ్వాల్సి వుంటుందనీ చెపితే, మీనమ్మ తల్లి తన దగ్గరున్న 15 రూపాయలూ ఆమె కిచ్చి, మిగతాది తెచ్చిస్తానమ్మా అని చెప్పి, తాను బజారులో ముష్టెత్తి మరో నలభై రూపాయలు సంపాదించిందట. ఈ విషయం తెలిసిన వూళ్ళో జనం వో 200 వందలమంది ఆసుపత్రికి వెళ్ళి, బీదవాళ్ళ దగ్గర్నుంచి డబ్బు లంచం గుంజుకోడాన్ని గర్హిస్తూ, ఆ డాక్టరమ్మపేర నినాదాలు చేశారట. దాంతో ఆవిడకు కోపం వచ్చి, చేసే ఆపరేషను మానేసి 'ఈ మనిషిని వరండాలోకి యీడ్చెయ్యండి' అని చెప్పి, 'నన్ను మీరేం చేస్తారో చేసుకోండి' అనో సవాలు విసిరి వెళ్ళిపోయిందట. దాంతో అక్కడ చేరిన వారిలో కొందరు మీనమ్మ నో టాక్సీమీద నెల్లూరు చేర్చి ఆసుపత్రిలో జేర్చారట. అక్కడ డాక్టర్లు విశ్వ ప్రయత్నం చేసినా, మీనమ్మ, ఆమె పసిగుడ్డు కూడా చ[illegible]నారట. చేస్తూ చేస్తున్న ఆపరేషను ఆపే[illegible] మళ్ళీ చాలాసేపయ్యాక ప్రారంభించడంవల్ల యీ విపత్తు జరిగిందని నెల్లూరు డాక్టర్లన్నారట. ●

అవీ — ఇవీ . . .

బొంబే డైయింగ్‌కి ఎగుమతి ఎవార్డు

విదేశాలకి నూలు వస్త్రాల ఎగుమతిలో బొంబే డైయింగ్‌కి ఎవార్డు లభించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో విదేశీ వాణిజ్యశాఖ ఉపమంత్రి శ్రీ ఎ. సి. జార్జి ఈ ఎవార్డుని బొంబే డైయింగ్ మానేజింగ్ డైరెక్టరుకి అందజేశారు. 1968—69 సంవత్సరంలో ఎగుమతికి ఈ ఎవార్డు లభించింది. స్వాతంత్ర్యం లభించినప్పటినుంచి యింతవరకూ ఈ సంస్థ నూరు కోట్ల రూపాయల పైగా ఎగుమతులని చేసింది. విదేశాలన్నిటిలో ఈ సంస్థ ఉత్పత్తులకి ఒక ప్రత్యేకత ఉంది. అమెరికా, యూరోపు, ఇంగ్లండ్, ఆస్ట్రేలియాలలో బొంబే డైయింగ్‌కి మంచి పేరుఉంది. నమ్మకానికీ, నాణ్యతకీ నాగరికతకీ దేశంలోనేగాక విదేశాలలో కూడా బొంబే డైయింగ్ పేరు పొందింది. —(ఒ. వి.)

కలం స్నేహం

18 ఏళ్ళ జపాన్ దేశస్థుడు తకాషి ఇకెడా భారత దేశంలో, ముఖ్యంగా మదరాసులోని తన ఈడువారితో కలంస్నేహం కోరుతున్నాడు. ఇతనికి ఫోటోలు తీయడం, టేబుల్ టెన్నిస్ ఆడటం, ప్రయాణాలు చెయ్యడం, విదేశాలలోఉన్నవారికి ఉత్తరాలు రాయడం అంటే యిష్టం.

చిరునామా:

Takashi Ikeda
1-8-9. Kairoen
Irsukaichi - Cho
Hiroshima 738, Japan.

ప్రయోజనాత్మకమైన తెలుగు నాటకం 'గాలి పటాలు'

భారత రాజధానిలో జూన్ 21 వ తేదీన సప్రూహోలులో 'గాలి పటాలు' అనే తెలుగు నాటకాన్ని ప్రప్రథమంగా ప్రదర్శించారు.


'గాలి పటాలు' నాటక రచయిత శ్రీ సూరత్తు వేణు గోపాలరావుగారు ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వంలో ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా పని చేస్తున్నారు. బాలనేరస్థుల మనస్తత్వం గురించి చేసిన పరిశోధనలు ఆధారంగా వ్రాసిన ప్రయోజనాత్మక నాటకమే 'గాలిపటాలు'.

తల్లితండ్రులు సరిగ్గా పిల్లలను తీర్చిదిద్దక పోయినట్లయితే వారు ఏవిధంగా నేరస్థులవుతారో, దాని పరిణామాలు ఏమిటో నిరూపిస్తుంది యీ నాటకం.

ఇక్కడ రామకృష్ణాపురంలో ఢిల్లీలోని దక్షిణ ప్రాంతములందు నివసించు తెలుగు పిల్లలకై నడుపబడుతున్న తెలుగు స్కూలు సహాయార్థమై యీ నాటక ప్రదర్శన జరిగింది. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తులు శ్రీ తాతాచారిగారు ముఖ్య అతిథులుగా వచ్చి కళాకారులని ఉచితరీతిని సత్కరించారు. (ఒ. వి.) ●



21—6—72 న ఢిల్లీ సప్రూహౌస్‌లో ప్రదర్శించిన "గాలిపటాలు" నాటక ప్రదర్శనలోని ఒక దృశ్యం. సాంఘిక కార్యకర్త వేషధారిణిగా శ్రీమతి వర్ధని, సుమతిగా శ్రీమతి పార్వతీ శివాజీ. యీ నాటకానికి శ్రీ పి. ఎస్. రామారావు దర్శకత్వం వహించారు. సంగీత నిర్వహణ—శ్రీ వి. ఆ. సుబ్బారావు.


భూమినుండి బంగారమా!
అవును! మనము
సుఫల 15:15:15
వాడితే సాధించవచ్చు
అధిక దిగుబడికి, మిశ్రమ ఎరువుల రూపములో ఎక్కువ పోషక పదార్థములను పైరులకు అందించవలసిన అవసరం ఎంతైనా వుంది. మీ భూసారమును పెంచుటకు తద్వారా మీకు ఆర్థిక విజయమును చేకూర్చుటకు ఎక్కువ పోషకపదార్థములను కలిగియున్న 'సుఫల' మిశ్రమ రసాయనపు ఎరువులను వాడండి.
పలురకములైన పైరులకు, మేలైన ఎరువు 'సుఫల' 15:15:15
అధిక దిగుబడి రకములకు, వరి, మొక్కజొన్న, జొన్న, వేరుశనగ, పసుపు, మిరప, ప్రత్తి, చెఱకు, అరటి మొదలగు పంటలకు వాడవలసిన ఎరువు 'సుఫల' 15:15:15.
మీ భూమినుండి బంగారం పండించుటం కొరకు 'సుఫల' 15:15:15 వాడండి
గుంటూరుజిల్లా, మంగళగిరిలోనున్న మా భూసార పరిశీలనా కేంద్రమునుండి 'ఉచిత' భూసార పరిశీలనాసేవ పొందండి. "మీ నేలనెరిగి సాగుచేయండి."
ఇతర వివరములకు వ్రాయండి.
FCI
ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ట్రాంబే యూనిట్)
(కేంద్రప్రభుత్వ యాజమాన్య సంస్థ) 5-10-173, ఫతేమైదాన్ రోడ్డు, హైదరాబాదు - 4
सुफला
KIRON • FCI-3

ప్రశ్నావళి

...కె. రామలక్ష్మి ...

ఆర్. వి. ఆర్, కాకినాడ

మీమీద ఎన్ని కంప్లయింట్లు రాసినా పత్రిక కార్యాలయంవారు చర్య తీసుకోక పోవడం చాలా ఆశ్చర్యంగా ఉంది. నచ్చక పోతే పేజీ తిప్పమన్నారు ... మీ షార్ప్టు టెంపరు చూస్తే నాకు చిరాకు. అసహ్యం.

చాడీలు చెప్పగానే వాతలు వేయడానికిదేం— పక్కుబాయా—అత్తగారికథా?! —పత్రికా కార్యక్రమం. . . . . వోర్పు వుంది కనుకనే ముద్దుగా భయపడకుండా 'పేజితిప్పేయ్' అన్నాను. అదే షార్ప్టు టెంపరయితే— 'అస్సలు నా ప్రశ్నావళి ఎవరు చదవమన్నారం'టూ విరుచుకుపడనా వీరభద్రా!

వి. వి. డి. బృందం, హైదరాబాదు

మీ రెంతసేపూ సాంసారికమైన ప్రశ్నలకే జవాబు లిస్తారు. మావంటి యువకు లడిగే అత్యవసర ప్రశ్నలకు జవాబు లివ్వరు...

ఏమిటా అత్యవసర ప్రశ్నలు— సినిమాలో సెక్సు ఉండాలా? మీకెంత జీతం? మీతో కలం స్నేహం చెయ్యొచ్చా? ప్రేమించాను ఏం చెయ్యను? యువా ...సర సమస్యలు?!. . . . ఈదేవాడికి తెలుస్తుంది లోతు అన్నారు. సంసార సాగరంలో పడ్డాక— తెల్సుకోండి— ఏవి అత్యవసరమో.

ఇ. ఎస్. ఆర్; సిమెంట్ నగర్

సెల్ఫ్‌పిటీకీ డిగ్నిటీకీ తేడా ఏమిటి ?

ఏనుక్కీ దోమకీ ఉన్నంత తేడా వుంది. సెల్ఫ్‌పిటీ —అసహాయతకి చేతకాని తనానికి చిహ్నం అయితే— డిగ్నిటీ ప్రయత్నానికీ, ఆత్మగౌరవానికీ చిహ్నం. డిగ్నిటీ ఉన్న మనిషి ఓడినా గర్వంగా వుంటుంది. సెల్ఫ్‌పిటీ కలవాడు గెలిచినా అసహ్యం వేస్తుంది.

పి. వి. ఆర్. కె, వేమగిరి

సినిమాలలోనూ, కథలలోనూ తప్ప నిజజీవితంలో కలసిమెలసిఉండే అత్తాకోడళ్లు ఉంటారంటారా?

ఉంటూనే ఉంటారు — అత్తగారు లేని కోడలూ, కోడలులేని అత్తా!

ఎమ్. పి. డి, శ్రీకాకుళం

ప్రతి అమ్మాయీ తనతో సమానంగా చదువుకున్నవాణ్నిగాని తక్కువ చదువుకున్న వాడిని కాని భర్తగా ఎందుకు ఒప్పుకోదు?

ఎక్కువ చదువుకుంటే పేచీ లేదు. కాని తనకంటే తక్కువ చదువుకున్న వాడిని చేసుకుంటే—యిద్దరికీ సహృదయత కావాలి. లేకుంటే భర్తగారికి ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్సు వచ్చి ఆ సంసారం నరకంగా మారతుంది.

కె. బి. పి., ఎస్. కె. పి, కాకినాడ

రామలక్ష్మిగారూ, సినిమాలు చూస్తే కళ్లుపోతాయంటారు నిజమేనా ?

అబద్ధం తమ్ముడూ, యీ రోజుల్లో కొన్ని పుస్తకాలు చదివితే— కళ్లేం కర్మ— మతులుకూడా పోతున్నాయి కదా! సినిమా యింకా అంత డేంజరస్ కాలేదనే అనుకుంటున్నాను.

టి ఆర్, బెల్లంపల్లి

తెలియక చిన్న అబద్ధం ఆడాను. అది నా మనస్సుకి యిప్పుడు మాననిగాయమై వేధిస్తోంది. దానికి ఎదురీదలేకపోతున్నాను.

గాయానికి మందు వెయ్యడం లేదా? అలాగే ఆడిన అబద్ధానికీ—ఎప్పుడో ఒకప్పుడు విరుగుడు వెయ్యాలి. లేకుంటే అబద్ధానికి అబద్ధం వేస్తూ జీవితాంతం గడపాలి. కొంచెం కష్టమే అయినా ఆడిన అబద్ధం ఒప్పేసుకుంటే గాయాన్ని చేతో తీసేసినట్టే.

దివాకర్, రామసాగరం

దేవుడున్నాడని నమ్మకం ఏమిటి?

లేదు. ఉంటే—నేనున్నానోయ్ అని చాటుకోడా?! ఏమంటారు?

ఎమ్. సిహెచ్. ఎస్. రేపల్లె

దేశం అంతా విరసంతో చేయి కలిపిందన్న మాటలో వాస్తవం ఎంతున్నది? కాని ఆ సంస్థ అధ్యక్షులదే శోచనీయమైన స్థితి. మే 19న ఈ ఊరు వచ్చారు తోటి సభ్యులతోటి. ఆయన ఉపన్యాస సారాంశం యిది...యింతకీ తను ఆచరణలో పెట్టలేని ఆశయం కలవాడై యితరులను ఎందుకు విమర్శించాలి? ఆయిన నాయకత్వం నమ్ముకున్న ప్రజల గతి ఏమిటి ? నేతిబీరకాయలో నెయ్యి ఎంతో విరసంలో విప్లవం అంతేనా ? యువతను కల్లోలపరుస్తున్నారా ? కార్యవాదిగా తీర్చిదిద్దుతున్నారా ?

మీ సుదీర్ఘమైన లేఖ ఏ జమీను రైతుకో పంపి వుండవలసింది— దానిలో వారి ఆదర్శాల చర్చ జరుగుతోంది. ఇక నమ్మేవాడు తన ఆశయాన్ని కోడై కూయడు. తనకు తానై ఆచరించుకుంటూ పోతాడు. ఆచరణ యోగ్యం కాదు కనుకనే— కంఠశోష కావలసి వస్తోంది. ఇక యువతరానికి కార్యశూరత్వం నేర్పడం సంగతి తెలియదు గాని, కవిత్వం సులభతరం చేసిన ఘనత విరసానిదే. మెరికల్లాంటి యువకులు యిలా టెల్గా రాసేస్తున్నారు—పద్యాలు. చాలదా?

వి. ఆర్. ఆర్, కళింగపట్నం

ఒక మిత్రుడు తన ధర్మాన్ని కాపాడుకోలేనప్పుడు ఏం చేయమంటారు?

ఏమిటా మిత్రధర్మం? సినిమాకి డబ్బుపెట్టక పోవడమా? కాఫీ యిప్పించక పోవడమా? అంతక్కమించి నేటి కుర్రాళ్లలో మిత్రధర్మాలు కనిపించడం లేదు.

ఎమ్. ఆర్. ఆర్, టాటానగరు

ఎక్కువ పుస్తకాలు చదివినవాళ్ళు సున్నిత మనస్కులౌతారనుకుంటాను.

ఎక్కువ హత్యాసాహిత్యం చదివేవారు హంతకులూ ప్రణయ సాహిత్యం చదివేవారు ప్రేమికులూ అవుతారని కూడా— కనిపెట్టారా?!

బి. ఎస్. ఎస్, నిజామాబాదు

సాటి రచయిత్రిగారైన మాలతీ చందూర్‌పై మీ అభిప్రాయం ఏమిటి?

మాలతిమీద అభిప్రాయం చెప్పకల్గినంత ఘనత వహించిన రచయిత్రిని కానునేను. నాకున్న నిజమైన స్నేహితురాలు మాలతి ఒక్కతే. ఏమీ తోచకపోతే, ఏమీ బాగుండక పోతే— ఓ గంట విశ్రాంతిగా నే కాలం గడప కల్గినది మాలతి దగ్గిరే.



✷ ఆయన పేరు రంగారావు. పి. డబ్ల్యు. డిలో పనిచేసి, క్రిందటేడే రిటైరయ్యారు. రంగారావుగారు ప్రతీ రోజూ సాయంత్రం ఆరుగంటలకి మా యింటి ముందు నించి వాక్‌కి వెడుతూ వుండేవారు. ఒకరోజు ఆయన మా యింటి ముందుకి రాగానే వర్షం మొదలయింది. రంగారావుగారు తల దాచుకోడానికి మా యింట్లోకి వచ్చేరు.

నేను ఆయన్ని లోపలికి ఆహ్వానించేను. నా భార్య, రాధ, వేడి కాఫీ తెచ్చి యిచ్చింది. రంగారావుగారు ఏదో ఖబుర్లు చెపుతూనే వున్నారు.

'నువ్వు శాస్త్రీయ సంగీతం ఎప్పుడైనా కళ్ళుమూసుకుని విన్నావా రాజూ'? అని అడిగేరాయన ఉన్నట్టుండి.

అది విని రాధ చిలిపిగా చూసింది నాకేసి. 'పాట పాడవా బుజ్జిపాపా' అని నేను రాత్రి రాధని తరచు అడుగుతూం టాను. రాధ నామీద ఒరిగి కూర్చుని 'ఏం పాడనా?' అని ఆలోచిస్తూంటే 'పాడు మరి' అని ముద్దుపెట్టుకుం టూండే వాడిని. 'మీరా ముద్దులావక పోతే నోట్లోంచి పాటెలా వస్తుంది స్వామీ' అనేది విలిబడ్డ వడుం పీంత

చేతులు వేసుకుని, మెడ నిఠారుగా పెట్టి, అలా రాధని చూస్తే మనసంతా గిలిగింతలు పెట్టేసినట్టుంటుంది. చెబ్బు చాచే వాడిని. రాధ నా చేతిలో చెయ్యేసి. దగ్గరకు వచ్చేది. నా తలని తన వళ్ళో పెట్టుకుని, నా జుత్తుని తన వేళ్ళతో నిమురుతూ పాడేది తియ్యగా. నేను కళ్ళు మూసుకుని వినేవాడిని ఆమె పాటల్ని. ఎంత హాయిగ వుండేది అలా.

నా మొహం మీద చిరునవ్వు చూసి ఆయన ఏమనుకున్నారో. 'నువ్వు పాడలావా అమ్మా' అన్నారు రాధని చూసి.

'నన్నడగండి. ఆవిడ పాటలవల్ల పడే బాధంతా నాది' అన్నాను నవ్వులా.

'అందుకే కాబోలు అస్తమానూ పాడ మంటారు' అంది రాధ, తలవంచి కళ్ళు పైకెత్తి నాకేసి కోపంగా చూస్తూ.

'నిన్ను ఎంకరేజ్ చెయ్యడానికోయ్ అది' అన్నాను నేను మళ్ళీ నవ్వుతూ.

'ఒక పాట పాడమ్మా' అన్నారు రంగారావుగారు.

'ఆగండి, వీణ తీసుకొస్తాను' అని లోపలికెళ్ళింది రాధ.

రంగరావుగారు నాకేసి చూసి అన్నారు 'అదృష్టవంతుడవోయ్' అని.

రాధ వీణతెచ్చి శృతిచేసింది. 'ఏం పాడ మంటారు' అంది రంగారావుగారికేసి చూసి.

'అక్కడికి అన్నీ వచ్చున్నట్టు! అహిర్ భైరవ్‌లో పాడు చూద్దాం' అన్నాను.

'మిమ్మల్ని ఎవరూ అడగలేదు' అంది రాధ చిరుకోపంతో.

రంగారావుగారు 'ఖరహరప్రియ రాగంలో పాడమ్మా' అన్నారు.

రాధ వీణ వాయిస్తూ 'పక్కల నిలబడి' పాడుతుంటే, నా మనసు పులకరించింది. 'మై లవ్లీ డార్లింగ్' అనుకున్నాను నాలో నేనే.

రాధ పాట పూర్తిచేసి తల పైకెత్తింది. రంగారావుగారికేసిచూసి, ఆదుర్దాగా నాకేసి చూసింది. నేను అంతవరకూ రంగారావు గారిని చూడలేదు, నా చూపులు రాధమీదే నిలిచిపోయేయి. రాధ మొహంలో భావం చూసి, రంగరావుగారికేసి దృష్టితిప్పగానే, ఆశ్చర్యపోయాను. ఆయన కళ్ళల్లోంచి కన్నీళ్ళు ధారగా వస్తున్నాయి. ఆయన ఈ లోకంలో వున్నట్టు కనబడలేదు.

సర్వే జనా...

నేను రాధకి మౌనంగా వుండమని సంజ్ఞ చేసేను. కొద్ది క్షణాల్లో రంగారావుగారు సర్దుకుని కూర్చున్నారు. కండువాతో కళ్ళు తుడుచుకున్నారు. ఆయన ముడతలుపడ్డ ముఖంలో నాకు విచారం లీలగా కనబడింది. హఠాత్తుగా ఆయన చిరునవ్వు నవ్వేరు.

'బాగా పాడేవమ్మా' అన్నారు తృప్తిగా.

'ఇంకోటి పాడనాండి' అంది రాధ వుత్సాహంగా.

'వద్దు' అన్నాను నేను చేతులు రెండూ ముఖంముందు పెట్టుకుని, వాటి వెనుక ముఖం దాచుకుని. రాధ లేచివచ్చి నా తల మీద మొట్టికాయవేసి మళ్ళీ వెళ్ళి కూర్చుంది వీణముందు.

ఆ రోజు రాధ నాలుగు పాటలు పాడింది.

బయట వర్షం. వెచ్చగా కాఫీ తాగి, రాధ అద్భుతమైన పాటలు వింటూంటే, 'ఇలాంటి బ్రతుకు పది రోజులున్నా చాలు, జీవితమంతా సఫలమైనట్టే' అనిపించింది. అలా హాయిగా అనిపించినప్పుడు, అదే నేను పైకి అంటే, రాధ 'మీకు పిచ్చి' అని నా తలని తన గుండెలమీద పెట్టుకుంటుంది. 'అదృష్టం నాది మీదికాదు' అనేది నా మెడమీద ముద్దుపెట్టుకుని. అలా అని పించినా, రంగారావుగారిముందు ముద్దు పెట్టుకోలేనుకదా, గాలిలోనే చేతితో చిన్న ముద్దు పంపేను. రాధ చిరునవ్వు నవ్వి 'థాంక్యూ' అన్నట్టు తల క్రిందకి వంచింది. రంగారావుగారు అదిచూసి పకపకా నవ్వేరు.

'రెండు మూడు రోజులకోసారి మీ యింటికి వస్తే మీ కేం అభ్యంతరం లేదుగా' అన్నారు ఆయన మేం ఆహ్వానించే ముందే.

'రెండుమూడు రోజులకోసారి ఏమి టండీ, రోజూ రావాలి' అన్నాను నేను.

'వెడతాను' అన్నారు రంగారావుగారు.

నేను చిరునవ్వునవ్వి, తల పక్కకి వంచేను 'మీ యిష్టం' అన్నట్టు.

రంగారావుగారు అలా వెళ్ళగానే రాధ అందుకుంది 'మీకు సిగ్గులేదు' అంది.

నేను నవ్వలేక చచ్చేను. 'నిన్ను వబ్లిగ్గా ముద్దుపెట్టుకుంటాను. ఎవరడుగుతారో రమ్మను. తంతాను వెధవల్ని' అన్నాను రాధని దగ్గరగా తీసుకుని, గడ్డంకింద చిన్న ముద్దిచ్చి.

ఇంతలో రంగరావుగారు హఠాత్తుగా లోపలికొచ్చేరు. 'సారీ, నా తాళాలు మర్చి పోయాను' అని టేబిల్ దగ్గరకొచ్చి తాళాలు తీసుకుని వెళ్ళిపోయారు.

రాధ మొహం ఎర్రగా కందిపోయింది. 'తలుపులెయ్యాలని తెలియదూ' అంది.

'నువ్వే తమరు వెయ్యక పోయేరా?' అన్నాను.

* * *

రంగరావుగారు, ఆ తరువాత, తరచూ మా యింటికి వస్తూండేవారు. నేనూ అప్పుడప్పుడు వాళ్ళింటికి వెడుతూ వుండే వాడిని.

రంగారావుగారు జీవితంలో పోగొట్టు కొన్నది చాలా విలువైనది — అది కన్న కొడుకు అభిమానం. ఎనిమిదేళ్ళ క్రితం, ఆయన ఒక్కగా నొక్క కొడుకు శంకరం, ఆయనతో దెబ్బలాడి యిల్లు వదిలి వెళ్ళి పోయాడు. అప్పుడు శంకరానికి పద్దెనిమి దేళ్ళు. 'ఆరోజు వుద్రేకంలో, 'పోతేపోరా అడ్డగాడిద వెధవా' అన్నందుకు ఈరోజు వరకూ ఏడుస్తున్నాను రాజా' అనేవారు

ఎండమ్మ

ఎండమ్మా నీసెగలు బహు మెండమ్మా.
ఎండమ్మా నీ పొగలు తెగమండమ్మా.
కాకినాడను కాల్చి పారేశావు.
విజయవాడను విధ్వంసం గావించావు.
వడదెబ్బ ఉడ్పులకు వందలాదిగ చచ్చారు.
వేడి గాడ్పులకు వేలాదిజనులు పిడారు ప్రాణాలు
చెట్లు చేమలు మాడిపొయ్యాయి
జంతుజాలాలు గల్లంతులయ్యాయి
కొండలు కోనలు మండిపొయ్యాయి
పూరి గుడిసెలకిక తావు లేదని
పేదవారికి మరో దిక్కు లేదని
నిప్పుకులోంగిని పూరికప్పు లేదని.
ఎప్పుడు జాగ్రత్త అత్యవసరమని.
పొగలెత్తి చాటావు.
నిలువెత్తు మంటలతో ఎలుగెత్తి చెప్పావు.
పంపు ద్రోహాలకు చనువిచ్చినావు.
సర్కారువారికి కనువిప్పినావు.
కట్టిస్తారు—ముందికి పేటల బదులు
మురిపించే వాడలు.

—ఎల్. మాలకొండయ్య


విరహ తాపాన్ని తెచ్చింది దుర్వాసన!
COLGATE DENTAL CREAM
కాల్గేట్ డెంటల్ క్రీమ్‌తో నోటి దుర్వాసనను ఆపండి... రోజంతా దంతక్షయాన్ని నివారించండి!
కాల్గేట్ 10 మందిలో 7 గురికి వెంటనే నోటి దుర్వాసనను నివారించినదనీ, భోజనము అయిన వెంటనే కాల్గేట్ పద్ధతిలో పళ్లు తోముకొంటే ఎక్కువ దంతక్షయమును, ఎక్కువ మందికి అరికట్టినదని దంతశాస్త్ర చరిత్రలో పూర్వము ఎప్పుడూ ప్రకటింపబడనట్లు శాస్త్ర పరీక్షలు నిరూపించేయి. ఎందుకంటే: కాల్గేట్ డెంటల్ క్రీమ్‌తో ఒకసారి పళ్లు తోముకొంటేనే 85% వరకు నోటి దుర్వాసన మరియు దంతక్షయమును కలిగించే సూక్ష్మ క్రిములు పోతాయి. ఎంత చక్కని పెప్పర్ మెంట్ రుచి కూడ ఉంది—కాల్గేట్ డెంటల్ క్రీమ్‌తో రోజూ పళ్లు తోముకొనుటకు పిల్లలు యిష్టపడతారు।
శుభ్రమైన, తాజా శ్వాసకు మరియు తెల్లగా మెరిసే పళ్లకు...
ఎక్కువ మంది జనులు ప్రపంచములో ఏ యితర టూత్‌పేస్ట్ కంటే కాల్గేట్‌నే కొంటారు!
పూర్తి దంత రక్షణకు
కాల్గేట్ టూత్ బ్రష్
వాడండి
15 రకములలో. ప్రతివారికి
అనువైనది లభించును.

ఆయన. ఆయన కొడుకు విశాఖపట్నంలో ఉద్యోగం చేస్తున్నాడనీ, విడిపోయిన తర్వాత, ఇంతవరకూ తండ్రీ కొడుకులిద్దరూ మొహాలు చూసుకోలేదనీ చెప్పేరాయన.

ఒకసారి ఆయన అన్నది వింటే నాకాశ్చర్యం వేసింది. 'రాజా! నీతో వున్నప్పుడు హాయిగా వుంటుంది. కొడుకు దగ్గర లేదన్న బాధ తెలియదు' అన్నారు.

'నేను కూడా ఇంకొళ్ళ బాధని మరిపించగలనన్నమాట, నాట్ బాడ్' అనుకున్నాను, అప్పుడు, నాలో నేనే.

* * *

ఆరోజు, శనివారం, మొత్తం చాలా విచిత్రమైన రోజు. నా మనసు ఆరోజు బాగా లేదు. ఆఫీసులో పనివల్ల అలసట, అనుకున్నట్టు ఒక్కపనీ జరగక పోవడం మూలాన్ని చీకాకుగా వుంది యింటి కొచ్చేటప్పటికి. కారు తలుపు దభేలుమని, మూసి లాక్ చేసేను ఇంటి దగ్గర. రాధ కిటికీలోంచి నన్ను చూస్తున్నదనుకుంటా. నేను పూలమొక్కల మధ్య నించి నడచి మెట్ల దగ్గరకు వస్తుంటే, వగరుగా గులాబీల వాసన ముక్కు దగ్గరకు చేరింది. విచ్చుకున్న పువ్వుల్ని అలా చూస్తుంటే, మామూలుగ అయితే 'హా' అనుకునేవాడిని. కాని, ఆరోజు ఏమీ అనిపించలేదు. తలుపు తెరిచి వుంచే యింట్లోకి అడుగు పెట్టేను. రాధ తలుపు వెనక నించి

సర్వేజనా...

'హా' అంది హఠాత్తుగా. నేనేం మాట్లాడకుండా లోపలికి నడిచి సోఫా మీద కూలబడ్డాను.

'కాఫీ పడెయ్యవోయ్ నా మొహాన్ని' అన్నాను చిరాగ్గా.

రాధ మొహం చిన్నదయింది. మౌనంగా వెళ్ళి కాఫీ తెచ్చి నా ముందు పెట్టి, వెళ్ళబోయింది. రాధ చెయ్యి పట్టుకుని ఆపు చేసేను.

'నన్ను తిట్టవా' అన్నాను రాధ కళ్ళలోకి చూస్తూ.

'ఎందుకు?' అంది రాధ.

'కోపం వచ్చిందా' అన్నాను. రాధ నా పక్కన కూర్చుని నుదుటి మీద వేళ్ళతో రాసింది.


'ఆ వచ్చింది' అంది సీరియస్‌గా. ఒక క్షణం ఆగి 'నామీద నాకు వచ్చింది కోపం' అంది.

నాకు ఆశ్చర్యం వేసింది, చిరాకు పోయి. 'ఎందుకు' అన్నాను.

'నా మూలాంచేకదా మీకు కోపం వచ్చింది' అంది రాధ.

'సిల్లీ! నువ్వేం చేస్తావు దానికి. ఇటువైపు నించి చిరాకు రాకుండా చూసుకోవాలి నేను' అన్నాను.

'ఏం చిరాకు వస్తే తప్పా' అంది రాధ.



నాకు సమాధానం దొరకలేదు. రాధ అన్నది రైటే — చిరాకు వస్తే తప్పా?

'చిరాకు రాకుండా వుంటే ఈ క్షణాలు కూడా హాయిగా వుండేవి కదా' అన్నాను సీలింగ్ కేసి చూస్తూ.

'జీవితంలో అన్ని క్షణాలూ ఆనందంలోనే వుంటే ఆనందం విలువేమిటి యింక' అంది రాధ.

'సినిమాకి వెడదామా' అన్నాను.

'గుడ్ ఐడియా, ఏం చూద్దాం' అంది రాధ.

న్యూస్‌పేపరు తీసి రెండో పేజీలో వెతికేం. 'ఓడియన్ వెడదాం' అన్నాను.

కాఫీ పూర్తి చేసి, బాత్‌రూమ్‌లోకి వెళ్ళేను స్నానంచెయ్యడానికి.

బాత్‌రూమ్‌నించి తిరిగివచ్చేసరికి రంగారావుగారు సోఫాలో కూర్చుని పేపరు తిరగేస్తున్నారు. నేను తువ్వాలుతో అలాగేవచ్చి 'నమస్కారం సార్! ఎంతసేపయింది వచ్చి' అన్నాను.

'ఇప్పుడేనోయ్! బట్టలేసుకురా, వెడదాం' అన్నారాయన.

'మీరు సినిమాకివస్తున్నారా' అన్నాను, రాధ అప్పుడే చెప్పివుంటుందని వూహించి.

'సినిమాకెడుతున్నారా? అయితే మళ్ళీ వస్తాలే' అని లేచేరు సోఫాలోంచి.

'మీరూ రాకూడదూ' అన్నాను.

'లేదు లేదు వెడతాను' అన్నారాయన.

'కూర్చోండి. మేం వెళ్ళేటప్పుడు మీ యింటిదగ్గర డ్రాప్‌చేసి వెడతాం' అన్నాను.

'లేదోయ్! కొద్దిగా నడిస్తే మంచిదే కదా యీ వయసులో' అన్నారాయన.

'మీ ఇష్టం' అన్నాను నేను.

ఓడియన్‌కి డ్రైవ్‌చేస్తుంటే, మధ్యదారిలో అన్నాను రాధతో 'రాధా! రంగారావుగారేదో ప్రత్యేకంగా చెప్పడానికి వచ్చేరనిపించడంలేదూ' అన్నాను.

'మేబీ' అంది రాధ ఆలోచిస్తూ.

సినిమా చూసి తిరిగివస్తుంటే, దారిలో రంగారావుగారింటి బయట, ఎవరో చేతులు కట్టుకుని నిలబడి, ఎదురుగావున్న దీపస్తంభంకేసి ఏదేకంగా చూస్తుంటే 'ఎవరో' అనుకున్నాను. కాస్త దగ్గరకొచ్చేక, రంగారావుగారేనని గుర్తించి, ఆశ్చర్యపోయేను. ఏదో వింతగా అనిపించింది నాకు.

'రాధా చూసేవా ఆయన్ని' అన్నాను.

'మూసేను' అంది రాధ.
'ఆగుదామా' అన్నాను.
రాధేం మాట్లాడలేదు. నేను ఆయనదగ్గర ఆపుచేసి 'రంగారావుగారూ', అని పిలిచేను.
'అయిపోయిందా సినిమా' అన్నారు రంగా రావుగారు.
'ఆఁ! అక్కడ నిలబడ్డారేమిటి? మా యింటికివస్తారేమిటి' అన్నాను.
'ఇంత రాత్రి ఎందుకు లేవోయ్' అన్నా రాయన.
'రేపు ఆదివారమేకదండీ; సెలవురోజు



సర్వేజనా...

ఇవ్వాళ ఆలస్యంగా నిద్దపోయినా ఫరవా లేదు. రండి' అని పిలిచేను.

రంగారావుగారు ఇంట్లోకెళ్ళేరు. చెప్పే రనుకుంటాను 'బయటికి వెడుతున్నా'నని. ఆయన వచ్చి కారు వెనకసీట్లో కూర్చు న్నారు. మా యింటికి చేరేలోగా రెండు సార్లన్నారాయన 'మరీ జోరుగా నడుపు తున్నావోయ్! వేగం తగ్గించు' అని.

'జోరుగా డ్రైవ్‌చేస్తే ఏంటండి? ఏక్సిడెంటవుతుంది అంతేగా! ఏక్సిడెంటయి ఏమవుతుంది? చచ్చిపోతాం అంతేగా. జరి గేది జరక్కమానుతుందా?' అన్నాను.

'ఛీ! ఏమిటామాటలు' అంది రాధ నా చేతిమీద చెయ్యివేసి.

రంగారావుగారు ఏమీ మాట్లాడలేదు.

మా యింట్లో మేం భోజనంచేస్తుంటే రంగారావుగారు సోఫామీద కూర్చుని కబుర్లు చెబుతూవున్నారు.

భోజనంచేసి రంగారావుగారికి ఎదురుగా కూర్చున్నాను. రాధ ఏపిల్‌ముక్కలు తెచ్చి మా మధ్య టేబిల్‌మీద పెట్టింది. నేను నా ప్రక్కచోటు చూపించేను రాధని కూర్చోమని.

రంగారావు అన్నారు 'రాజా! జీవితం చాలా విచిత్రమయినదోయ్' అని.

నేను సాలోచనగా చూసాను ఆయనకేసి ఇందాకానేననుకున్నది రూఢి అయినట్టు నిపిం చింది. రంగారావుగారు ఏదో చెప్పాలనుకుం టున్నారనిపించింది.

ఆరోజు రాత్రి పన్నెండున్నరవరకూ రంగరావుగారితో మాట్లాడుతూ కూర్చు న్నాను. రాధ పదిన్నరకే నిద్రవస్తోందని వెళ్ళిపడుక్కుంది. రంగారావుగారి కొడుకు విశాఖపట్నంలో పెళ్ళిచేసుకోబోతున్నట్టు తెలిసిన వాళ్ళెవరో విశాఖపట్నంనించి వార్త తెచ్చేరు రంగారావుగారి దగ్గరకి.

'వాడెవర్ని పెళ్ళిచేసుకున్నా నా కభ్యం తరంలేదు కాని, కన్నతండ్రిని, వాడి పెళ్ళి నా చేతులమీదుగా చెయ్యాలని వుండదా రాజా' అన్నారు ఆయన.

రంగారావుగారు వెళ్ళిపోతూ అడిగేరు 'రేపు మా యింటికి రా, రాధని తీసుకుని' అని.

రంగారావుగారిని పంపించి తలుపులేసి బెడ్‌రూమ్‌లోకి వచ్చేటప్పటికి రాధ చిన్న పిల్లలా తలగడా కౌగలించుకుని పడు క్కుంది. రాధ బుగ్గమీద చిన్న ముద్దిచ్చి పడుక్కున్నాను.

ఆదివారం పొద్దున్న పదిన్నరకి రంగా రావుగారింటికి వెళ్ళేం. గంటసేపు కూర్చుని వచ్చేసేం.

బయటికివచ్చి కారు స్టార్టుచెయ్యగానే 'అమ్మయ్యా! వదిలింది బోరు' అంది రాధ. నేను రాధ తలమీద చిన్నగా మొట్టికాయ వేసేను 'తప్పు! హి యీజ్ ఎ నైస్ మాన్' అన్నాను.

'అయితే వెళ్ళి యింకో పది గంటలు కూర్చోండి వాళ్ళింట్లో' అంది రాధ చిరాగ్గా.

'ఏమయిందని?' అన్నాను నేనూ చిరాగ్గా.

'ఏమీ అవలేదు. పదండి' అంది రాధ.

ఇంట్లోకెళ్ళగానే రాధ 'మీకొకటి చెప్తే తాను ఏమీ అనుకోరు కదా' అంది.

'ఏమిటి? చెప్పు' అన్నాను, బెడ్ రూమ్‌లోకి వెళ్ళబోతూ ఆగి.

రాధ నా చెయ్యిపట్టుకుని సోఫాదగ్గరికి తీసుకెళ్ళింది.

'మీరు మునపటంత యిదిగా వుండడం లేదు, ఎందుచేత?' అంది.

'ఇదిగా అంటే' అన్నాను.

'ప్రేమగ' అంది రాధ.

'నీ మొహం! అలా ఎందుకనుకున్నావు అసలు నువ్వు?' అన్నాను రాధ కళ్ళల్లోకి చూస్తూ.

రాధ హఠాత్తుగా ఏడుస్తూ నావళ్ళో వాలిపోయింది.

'ఏమయింది? పిచ్చీ! మీారు నేనంటే ఇష్టంలేదని చెప్పినా నమ్మను నేను' అంటావు ఎప్పుడూను, ఏమయింది నీకు హఠాత్తుగా?' అన్నాను.

'రంగారావుగారు కలిసి నప్పటినించీ మీరు నాగురించికూడా మర్చిపోయి ఎందుకు తిరుగు తున్నారు ఆయనతో' అంది.

నాకు మతిపోయినంత పనయింది. గట్టిగా నవ్వేను. 'సిల్లీగర్ల్! ఆయనతో తిరిగితే నిన్ను మర్చిపోయినట్టా? నువ్వెవరు, ఆయనెవరు నాకు? నిన్ను వదిలి ఆయన్ని పెళ్ళి చేసుకుంటాననుకున్నావా?' అన్నాను.

రాధ కన్నీళ్ళు తుడుచుకుని, నవ్వింది 'మీరలా గంటల తరబడి నన్ను వదిలి ఎలా తిరుగుతున్నారు? మీరు పది నిముషాలైనా లేకపోతే అదోలా వుంటుంది నాకు' అంది.

'నన్ను నీ చీరంగామార్చి, కట్టేసుకో ఎప్పుడూ నీతోనే వుంటాను' అన్నాను.


'ఇదే మీతో వచ్చింది. నాఫీలింగ్స్ అర్థం చేసుకోరేం? మీారు మిాజోకులూను'అంది.

'లేకపోతే ఏమిటి రాధా! యిలాంటి పిచ్చి ఫీలింగ్స్ రానివ్వకు, మంచిదికాదు' అన్నాను.

'మంచో చెడో నాకు తెలియదు. నాకని పించినది చెప్పేను. తప్పా?' అంది.

'తప్పు! డావ్ మి ఇఫ్ బి సేపో'అన్నాను.

'అయితే ఓ పదిహేను నిముషాలు నోరు మూసుకుని నేను చెప్పేది వినండి. తొంభై



సాయంత్రాలు మీరు రంగారావుగారితో కలిసి బలాదూరు తిరుగుతున్నప్పుడు ఒక్కసారైనా నేను వంటరిగా యిక్కడ ఎంత బోర్ అవుతున్నానో ఆలోచించేరా? (భాష వింటే నవ్వొచ్చింది నాకు) ఒకరోజు ఆఫీసు నించి తిన్నగా వెళ్ళి వాళ్ళింట్లో కూర్చోడం. నేను మీ కోసం వెయిట్ చేస్తున్నానని తెలియదా? మీకు నాకంటే ఆయనే ఎక్కువయ్యేరా? ఒకరోజు మీరు మధ్యాహ్నం ఆఫీసునించి ఇంటికి భోజనానికి వచ్చినప్పుడు, నేను పక్కింట్లో వుంటే మీరెంత గొడవపెట్టేరు! 'నేను ఇంటికొచ్చే టైములో అలా ఎక్కడికీ వెళ్ళకు. చంపుతాను' అనలేదూ మీరు. నేను మాత్రం ఆడుకోనా? నన్ను వంటరిగా వదిలి ఎప్పుడూ వెళ్ళద్దు మీరు' అంటూ, మళ్ళీ కన్నీళ్ళు పెట్టుకుంది రాధ.

రాధని గట్టిగా కౌగలించుకున్నాను 'అయామ్‌సారీ రాధా! నువ్విలా బాధపడతావని ఊహించలేదు. నిన్ను వంటరిగా వదిలి వెళ్ళడం నాకు మాత్రం సరదానా? రంగారావుగారి బాధ చెప్పేనుకదా! ఈ వయసులో ఆయనకి కాస్త మనశ్శాంతి ఇవ్వడంకోసం ఆయనతో స్నేహం పెంచుకున్నాను. నువ్విలా అనుకుంటే ఎలా? ఆయనని దూరంగా వుంచితే ఆయన బాధపడరా?' అన్నాను.

'సరే అయితే! ఆయనతోనే తిరగండి. నాకంటే ఆయన ఎక్కువకాదూ మీకు. ఆఖరికి పార్కులో కూడా మనతో ఆయన వుండాలి. వంటరిగా మనని వదిలిపెట్టాలని ఆయనకి తెలియనప్పుడు మిమ్మల్నను కునేం లాభం' అంది రాధ.

రెండు నిముషాలు యిద్దరం ఏమీ మాట్లాడలేదు.

రాధ లేచి 'కాఫీ తాగుదామా' అంది.

'తీసుకురా' అన్నాను. రాధ కాఫీచేసి తెచ్చింది.

కాఫీ తాగుతుంటే నెమ్మదిగా అంది 'ఫ్రాంక్‌గా చెప్పండి. మీకు నేనంటే మునపటంత పిచ్చిలేదుకదూ. నేనంటే ప్రేమవుంటే, నేను తప్పు చెప్పినాసరే 'అవును నేవారు' అంది.

నాకు హఠాత్తుగా కోపం వచ్చింది 'కమాన్ రాధా! బీ సెన్సిబిల్' అన్నాను.

రాధ కళ్ళలో మళ్ళీ నీళ్ళువచ్చేయి. నాకేంచెయ్యాలో అర్థంకాలేదు.

'ఇటుపైనించి రంగారావుగారితో తిరగడం తగ్గించాలి' అనుకున్నాను.

రెండురోజుల తరువాత రంగారావుగారే వచ్చి చెప్పేరు; వాళ్ళ అబ్బాయి దగ్గర్నుంచి ఉత్తరం వచ్చిందనీ. విశాఖపట్నం వెళ్ళి అతన్ని కలుసుకుంటున్నాననీ......!!

సర్వేజనా సుఖినోభవంతు!!!

స్కిజోఫ్రీనియా

—పి. రమేష్ నారాయణ.

మానవ సమాజంలోని వ్యక్తుల్లో కనబడే విచిత్రమయిన మానసిక స్థితిని స్కిజోఫ్రీనియా అనవచ్చు. విరుద్ధ మనస్తత్వం వ్యక్తపరచే ఈ వ్యాధిగల వారికి మంచి ఉదాహరణ డాక్టర్ జకిల్—మిస్టర్‌హైడ్. నిజానికిది ఒకే వ్యాధికాదు. ఎన్నో కారణాలవల్ల వ్యక్తుల ప్రవర్తనలో భిన్నంగా కనబడే విపరీతపు లక్షణాలు ఈ వ్యాధిరూపంలో గోచరిస్తాయి. దీన్ని గుర్తించడానికి సరయిన 'డయాగ్నసిస్' అంటూ ఏదీ లేదు. మూత్రము, రక్తము, ఎక్స్‌రే పరీక్షల్లాంటివి సరిగా పనిచేయవు. కాని కొన్ని రకాల మనస్తత్వ పరీక్షలవల్ల ఈ రోగులను కొంతవరకు గుర్తించవచ్చు. అంతేగాక ఈ రోగాల్లో 20 శాతం మందికి పూర్తి నివారణ గమనించబడితే, కనీసం 35 శాతమయినా ఈ వ్యాధికి బలిగాక తప్పదని తేలింది.


స్కిజోఫ్రీనియా వ్యాధిపై నేటివరకు కొనసాగిన పరిశీలనల ఆధారంగ తేలిన విషయాల నిలా చెప్పవచ్చు. ఈ వ్యాధికి గురయిన వ్యక్తులు సాధారణంగా కలత లెక్కువగ వుండే కుటుంబాల్లో వుండే అవకాశాలు హెచ్చుగ నున్నాయి. అంతేగాక కుటుంబంలో చీటికి మాటికీ సంభవించే కలతలవల్ల వారి సంతానంలో మానసిక అశాంతి, నిరుత్సాహము ఏర్పడి కుటుంబ సభ్యుల మధ్య వుండాల్సిన సామరస్యం లోపిస్తుంది.

మరో ముఖ్యవిషయం ఏమంటే ఈ రోగుల తలిదండ్రుల్లో తప్పక తల్లి బలీయమయిన, తన మాటే నెగ్గుకొని వచ్చే తత్వాన్ని కలిగి వుంటుంది. అలాంటపుడు తండ్రి తన భార్య మాటకే విలువెక్కువగా ఇస్తుంటాడు. ఇలాంటివారి సంతానంలో వ్యక్తిత్వం లోపించే అవకాశాలు హెచ్చుగనున్నాయి. ఒకవేళ వ్యక్తిత్వాన్నంటూ బిడ్డలు నిలుపుకోదలచినా దానివల్ల కుటుంబంలో వచ్చే కొన్ని పర్యవసానాలు ఇష్టపడక దాన్నణచుకోవలసి వస్తుంది. ఇలాంటి స్థితిలో నున్న యువకులయితే, నిరాశ, నిస్పృహలతో కూడిన అశాంతికరమైన జీవితం గడుపుతుంటారు. సున్నిత మనస్తత్వాలు గల యువతులు కూడా సులభంగానే గురవుతారు. ఇలాంటి పరిస్థితులు వ్యక్తుల్లో 'సింపుల్ స్కిజోఫ్రీనియా'కు దారితీస్తాయి.

స్కిజోఫ్రీనియా రోగులకు సరయిన వైద్య సదుపాయాలుండాలి. వీరు వైద్యశాలల్లో చేర్చబడినపుడు సైకియాట్రిక్ వార్డులలో ప్రత్యేక సంరక్షణ పొందాల్సి వుంటుంది. ఈ రోగులు ఆత్మహత్యా ప్రయత్నాల్లాంటివి కొనసాగించకుండా తగు రక్షణ చర్యలు తీసికోవాలి. క్లోర్‌ప్రమజీన్ లాంటి రసాయనాల వాడకము, ఎలెక్ట్రిక్‌షాక్ ట్రీట్‌మెంటు నివ్వటము కొంతవరకు ఈ రోగులకు మానసిక శాంతి నిస్తాయని వైద్య పరీక్షల్లో తేలింది.

ఈ అంశానికి సంబంధించిన మరో ముఖ్య విషయం— ఈ వ్యాధి జన్యు సంబంధమైనదని. అంటే వంశపారంపర్యంగా కూడా కొందరిలో వచ్చే అవకాశాలున్నాయనొచ్చు. కానీ వ్యక్తుల పరిసరాలు, వివేకము, శరీరతత్వము కూడా కొంతవరకు దీన్ని వ్యక్తం చేయవచ్చునని నవీన పరిశోధనలు తెల్పుతున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ 450వ టెక్నికల్ రిపోర్టు ఆధారంగా మన కేంద్రనాడీమండలంలోగాని, రక్తంలోగాని వుండే ఒక విపరీతపు అమైన్ లేదా ప్రోటీను అంశం ఈ రోగానికి ముఖ్య కారణమని తేలింది.

ప్రస్తుతం సైకియాట్రీ, క్లినికల్ పాథాలజీ, బయోకెమిస్ట్రీ, న్యూరోమెడిసిన్ విభాగాల్లో ఇంగ్లండు, అమెరికాల్లో ప్రముఖంగా కొనసాగుతున్న వైద్యశాస్త్ర పరిశోధనలు ఈ అంశంపై గల సిద్ధాంతాలను, వైద్యవిధానాలను రోగ నివారణ విషయంలో సత్ఫలితాలు నిచ్చే రీతిగ రూపొందుతున్నాయనవచ్చు.



!డుదువుగాని ఉండు.'

'చాదస్తమా మావయ్యా నీకూడా! బయలుదేరినప్పటినుంచి బూట్లతో మగ్గిపోయిన కాళ్ళు ఎలా ఉంటాయో ఎరగనివాడివా?'

లోపలినుంచి వచ్చి గుమ్మాని కడ్డంగా నిలబడింది కళ్యాణి. 'ఆగు బావా, అమ్మ నీళ్ళు తెస్తోంది.'

'స్నానం ఆనక!'

గలగల నవ్వింది కళ్యాణి. 'స్నానానిక్కాదు స్వామీ, తమరి పాదప్రక్షాళనానికి.'

చిరాకేసింది సారధికి. 'అందరికీ నా కాళ్ళగురించి అంత శ్రద్ధేమిటోయ్ — తప్పుకో ముందు! కావాలంటే నా కాళ్ళు చూపించనా, తమలపాకుల్లా రాక్‌ఫెల్లర్ పాదాల్లాగా ఉన్నాయి.'

'ఆయన కాళ్ళతో నీ కెప్పుడు పనొచ్చిందో?'

'ఛవ్! ఇంతింత మాటలన్నాక చస్తే కడుక్కోను. తప్పుకుంటావా లేదా?'

'ఊహుఁ'

'ఇదుగో చూడు కళ్యాణి, నాకు సిగ్గు లేదు. కొత్తగా సిగ్గు నేర్చుకున్నదానివి నువ్వే—వచ్చేస్తున్నాను.'

గభాలున తప్పుకుంది కళ్యాణి.

అడుగేయబోయిన సారధికి ఎదురుగా నీళ్ళు చెంబుతో ఎదురయింది సరస్వతి.

'ముందు కాళ్ళు కడుక్కో నాయనా' అంది.

సారధికి నిలువునా కోపం వచ్చేసింది. 'భోజరాజుకి సాలభంజికలు మెట్టు మెట్టుకీ అడ్డొచ్చాయిట. నువ్వు ఇప్పటికీ మూడవ దానివి నన్నడ్డుకునేందుకు! ... నేను కడుక్కోను. ఇలాగే వెడతాను లోపలికి.'

'సరే నీ ఇష్టం. మొండివాడికి చెప్ప గలిగేవారెవరు ? నిన్న మీ పెద్దబావనురిది కాళ్ళు కడుక్కోకుండా వచ్చాడు ... తెల్లవార్లూ పసిపిల్ల కక్కుటిర్చిపోయింది. కంటికి కునుకు లేదు.'

ఆగిపోయాడు సారధి. 'అదెందుకుట?'

'అడ్డమయిన కాళ్ళతోనూ పురిటి గదిలోకి వెడితే పిల్లలు పోరుపెడతారు. తప్పుకోవే కళ్యాణి, లోపలికి వెడతాట్ట. ఏడుపు ఆపించడం కూడా నీవంతే నీ కూతుర్ని.'

ఆవిడ చేతిలోంచి చెంబుతీసుకుని గబగబ వాకిట్లోకి వెళ్ళాడు సారధి.

కళ్యాణి పకాలున నవ్వింది. సరస్వతి కళ్ళతోనే మందలించింది. 'అలా తిక్క [illegible]

★ 'బావ వచ్చాడు కాళ్ళు కడుక్కుందుకు నీళ్ళు తెండే!'

'అక్కర్లేదు. ఏమీ అక్కరలేదుకే. బూట్లు [illegible]

ఉండవు' అని కూర్చుని గబగబ బూట్లు విప్పేసి మేజోళ్ళతో లోపలికి పోబోయాడు సారధి.

[illegible]

మనిషి— నవ్వకుండా, చూడకుండా వెనక్కి తిరిగి వెళ్ళిపోయినా పోగలడు.'

'వెడితే ఆయనకేగా ఇబ్బంది! భార్య మీద, పిల్లమీద పాటలు పాడుకుంటూ కూర్చోవాలి. చుట్టుపక్కలవాళ్ళు ఊరుకుంటారేమిటి.'

కాళ్ళు కడుక్కుని లోపలికి వచ్చాడు సారధి.

'చూద్దువుగాని పద. యువరాణి పుట్టేసింది—ఇక నువ్వు రాజ్యాన్ని సంపాయించడమే తరువాయి.'

'ముందు నీకొక ఫకీరుని వెతికాక!'

ఫక్కున నవ్వింది కళ్యాణి. 'సర్లే, ఇప్పటికొచ్చిన ఒక్కడు చాలు నంటున్నారు నాన్నగారు.'

'కళ్యాణీ' అంది సరస్వతి హెచ్చరికగా.

'రా, రా చూద్దువుగాని. చాలా అదృష్టవంతులం బావా, నీ పోలిక రాలేదు. భగవంతుడు మనల్ని దయతలిచాడు.'

'అవును కళ్యాణీ, ఒక్కొక్కసారి నాకు నిద్రకూడా వచ్చేదికాదు. మీ అక్కయ్యకేమో నువ్వంటే చాలా ఇష్టమూ. అచ్చం నీలానే పుడితే నా గతేం కాను. అదృష్టవంతుడ్ని.'

'సర్లేవయ్యా స్వామీ! నీ పోలిక కాదన్నాను గాని నా పోలికా లేదన్నానా? అచ్చం నా పోలికే! చూపించవే అక్కయ్యా నీ హేమమాలినిని.'

'పేరు పెట్టేశావేమిటి— చెట్టంతవాడిని నేనుండగానే!'

'సరే నీకు తెలియాలంటే లేటెస్టు భాష మాట్లాడకూడదులాగుంది. నేచెప్పిన పేరు సినిమా ఆవిడదిలే!'

తల్లి డొక్కలోంచి బయటపడేసేందుకు చిరాగ్గా ఓపికలేని ఒక ఏడుపు ఏడుస్తూ ముడుచుకు పోతున్న పాప అగపడింది సారధికి.

'ఎంత చిన్నదో' అన్నాడు ముచ్చటగా చూస్తూ.

'లేకపోతే నీ అంతా ఉంటుందనుకున్నావా?'

ఆ మాటలు పట్టించుకోలేదు సారధి. కూతుర్ని చూడటం అయిపోయాక శ్యామల మీదికి మళ్ళిందతని చూపు. ఎప్పుడో రెండునెలల క్రితం చూశాడు. అప్పటికి నిండుగోదావరిలా ఉండి ఆకర్షించే మంచోలేకపోయేది!

ఇప్పుడో—గాలి తీసేసినట్లయిపోయింది. కాని ఇప్పటి ఈ స్థితిలో అతని కంటికి మరీ అందంగా అగపడింది. కష్టపడి తను కన్న పాపని దగ్గరకు లాక్కుంటున్న ఆమె కళ్ళలోని తృప్తి చూస్తే అతనికి ముచ్చటేసింది.

దగ్గరగా, వాళ్ళిద్దరికీ అతి దగ్గరగా ఉండాలన్న అతని కోరిక కళ్యాణిఉండటంతో ఆగిపోయింది.

తనవంక అతను చూడటం గ్రహించుకున్న కళ్యాణి 'ముగ్గురూ కబుర్లు చెప్పుకుంటారు లాగుంది.' అని నవ్వి బయటికి వెళ్ళిపోతూ 'అక్కయ్య మంచం తాకినట్లు తెలుస్తే బామ్మ తలనిండా స్నానంచేయించుతుందని గుర్తుచేయక్కయ్యా!' అంది.

చంటిపాప ఏడవటంతో సారధి కళ్ళు మళ్ళీ దానిమీదికి వచ్చాయి. దగ్గరకు లాక్కోబోతున్న తల్లి వేళ్ళు తగలగానే పాలనుకుని నోరు తెరిచి వెతుక్కుంటోంది. కాసేపుకి నోటికేమీ తగలకపోవటంతో ఏడుపు మొదలెట్టింది.

'ఎంచక్కా ఏడుస్తోందో చూడండి. మీరొచ్చారని దానికి తెలుసులా ఉంది! నిన్నటినుంచీ పాలివ్వకపోయినా ఏడిచిందనుకున్నారా?'

ఒక మూలనుంచి పాపాయిలా ఏడుస్తుంటే శ్యామల నవ్వుతూ కబుర్లు చెపుతుండడం అతనికేమీ బాగాలేదు 'సోది తరువాత చెబుదువ్గాని ముందు దానికి పాలివ్వరాదూ.'

నవ్వింది శ్యామల 'మీరవతలికి వెళ్ళండి మరి.'

'మరినీ, మరినీ—పెద్దజోకు. నువ్వు... పిల్లకి పాలివ్వడానికి నేనవతలికి పోవాలా? నైస్ గుడ్నెస్'

'అటు తిరిగి కూర్చోండి పోనీ!'

'మళ్ళీ అదేమాట—అసలు నవ్విలా...'

'సిగ్గులేని మాటలు! పిల్ల ఏడుస్తోంది వినబడడంలేదూ! నాకేం ఎలా ఏడ్చి ఏడ్చి సొమ్మసిల్లి నిద్రపోతుంది పాపం.'

ఖంగారువచ్చాడు సారధి. 'సరే, సరే పాలిచ్చుకో! ఇటు తిరుగుతున్నాలే! మధ్య మధ్య చూడవచ్చా పోనీ? ఐమీన్—పాలుతాగే పాపాయిలంటే చాలా ఇష్టం నాకు.'

'వీల్లేదు.'

కాసేపు తిరిగి కూర్చున్నాడు. గాని తోచలేదు సారధికి. హఠాత్తుగా ఆమెవైపు తిరిగి 'రాత్రి సినిమా కెళ్ళానోయ్ శ్యామలా — సినిమాలో జ్యోతిలక్ష్మిని చూస్తుంటే నువ్వే గుర్తుకొచ్చావు సుమీ!'

'ఏమండీ' సాధ్యమయినంత, పెద్దగా అరిచింది.

'వ్హాట్—ఏం జరిగింది.'

'అదికాదు నేను మీ కంటికి అలాగా...'

'అదా ఐ మీన్ అది కాదోయ్, చూడగానే భార్య గుర్తుకొచ్చిందని నా ఉద్దేశ్యం'

'అదా! పాపం ఎవరిపిల్లోగానిండి చాలా మంచిదిలాగుంది. ఇంటిని, ఇల్లాలిని మరిచిపోయినవాళ్ళకి వాటిని గుర్తుచేస్తోంది.'

భోజనాలయినాక మళీ గదిలో చేరాడు సారధి. కళ్యాణి శ్యామలకి కంచంలో అన్నం పెట్టి తీసుకొచ్చి ఆమె ముందుపెట్టి కూర్చుంది.

'ఏం బావా, మీ పాపాయికి పేరేం పెడతావు?' అంటూ లోపలికి వచ్చాడు పెద్ద బావమరిది శ్రీనివాసు.

మాట్లాడలేదు సారధి.

'రహస్యం లేరా అన్నయ్యా. కీ సొల్యూషన్ బ్యాంకులో దాచినట్లు భద్రంగా దాచుకున్నాడు. పోనీ అక్కయ్యకి తెలుసా?'

సారధి మాట్లాడలేదు.

భద్రం వచ్చాడు — వాడు చిన్న బావమరిది. 'బావ మాట్లాడాలంటే ఒక బ్లాక్‌బోర్డు, చేతికొక చాక్‌పీసు ఇవ్వాలని చెప్పానా లేదా! అప్పటిగ్గాని లెక్చరిచ్చే మూడ్‌లోకి రాడు— రోజూ అలవాటుగా!'

'అతి వాగుతున్నాడుగాని బావా, వెధవని బెంచెక్కించు' అంది కళ్యాణి.

'దాన్ని ముందు క్లాసులోంచి బయటికి పంపించేయండి మాస్టారూ, విప్పారూ మమ్మల్ని విమర్శిస్తుంది.'

'బావా వాళ్ళ కాలేజిలో బెంచి ఎక్కించటాలు కూడా ఉన్నాయట తెలుసా?'

'నిజంగానా బావా?'

టాపిక్ మారిపోయిందనిపించింది భద్రానికి. 'మీ ఊరి ఇలవేలుపు కనకదుర్గ కదా బావా! శుక్రవారం పుట్టింది కనక 'లక్ష్మి' ఉండాలి. ఇప్పుడు అదృష్టం కలగాలంటే అందరూ 'విజయ' తగిలిస్తున్నారు పేరుముందు. కనుక 'విజయలక్ష్మి కనకదుర్గ' అని పెట్టేయమంటోంది అమ్మ. మొత్తం అడ్రసు వచ్చేస్తుందందులో!'

'అటువంటి బాధస్తాక ఉండకూడదంటాను. మన కున్న ఫాన్సీలు, నమ్మకాలూ, వాళ్ళ మీద రుద్ద కూడదంటాను. పెద్దయినాక వాళ్ళు మనల్ని, మన మూఢనమ్మకాలని తలుచుకుని బాధపడకూడదంటాను. పేరు చెప్పకునేందుకు సిగ్గుపడే స్థితి వాళ్ళకి రానీయ కూడదు.'

'వ్రాయవలసిన దేమయినా ఉంటే డాక్‌సీస్‌దిగో బావా, ఆ అలమారుమీద రాసేయ్ ఫరవాలేదు' అన్నాడు శ్రీను.

'సస్పెండ్ చేయి బావా వీడిని!'

'ష్. అయితే ఏటువంటి పేరు కావాలంటావు బావా?' అడిగింది కళ్యాణి.

'చెప్పకూడదు.'

'అంత సిగ్గుపడే పేరా?'

'పేరు తలుచుకుని సిగ్గుపడవలసిన వాళ్ళు మీ ఇంట్లో వాళ్ళు. మీరు పిలుస్తున్న మీ పేర్లకి ముందు ఒక్కొక్కళ్ళకి విశేష పేర్లున్నాయి. ఏం భద్రం నీ పేరు మొత్తం రాయాలంటే పావుతావు సరి పోతుందా? నానీ ఆడపిల్లకదా కళ్యాణి పేరు మొత్తం చెప్పాలంటే రాత్రయే పెళ్ళికొడుకు గుమ్మం దగ్గర పావుగంట నిలబడాలి.'

'సరే, రకరకాల దేవుళ్ళు, పెద వాళ్ళు అందర్నీ తృప్తిపరిచేసరికి ఇంతింత పేర్లవుతాయి. ఎవరి ఇబ్బందులు వారివి. ఏమే అక్కయ్యా?'

'అవునవును.' అంది శ్యామల.

'నాన్సెన్స్. అటువంటిపనే చేయకూడదు' అన్నాడు సారథి.

'అయితే చెప్పటానికేం విని ఆనందించే వాళ్ళమేగా!'

'ముందుగా పేపరవుటనకూడదు.'

అందరూ వప్పేశారు...

మధ్యాహ్నానికి సారథివాళ్ళ బామ్మ వచ్చింది. వస్తూనే సారథిని విదలేపి 'నా తండ్రీ, నా కన్నా ముందే వచ్చావురా చూసేందుకు. అమ్మ యెక్కడుంది? లక్ష్మి పుట్టిందిరా—ఎన్నాళ్ళకెన్నాళ్ళకి ఆడపిల్ల మనింట్లో!' అంటూనే సంబరపడి పోతూ కాళ్ళు కడుక్కుని పురిటి గదిలోకి వేరుకుంది.

'అదేమిటే అమ్మా. పథ్యం తిని నిద్ర పోతున్నావు? శ్శ, శ్శ, భలే దానివే! పసి

పెన్నిధి

కట్టు బిగించుకోవడం అలాగా! మీఫాపన్ను అవి మా కొద్దో తల్లి, ఒక పాత్రంలాగా అయిపోతే బాధపడేది నా మనవడు—అసలే అర్భకుడు వాడు. ఏదీ మా లక్ష్మి... అసిసి, అమ్మదగ్గర దాక్కున్నావా?' అంటూ పసి దాన్ని చేతుల్లోకి తీసుకుంది.

'ఇంటినిండా మగ వెధవలయిపోయి ఆడపిల్లకి సుఖం వాచినట్టయింది.' ఆవిడికి ఒక్కడే సంతానం సారది వాళ్ళ నాన్న. ఆయనకి ఇద్దరూ మగపిల్లలే!

'ఇదేమిటి పిల్లకి ఆముదం రాయలేదా? భలేవాళ్ళు! ఏది ఆ సీసాలోది ఆముదమేనా—వళ్ళు పెళుసెక్కిపోతుందే ఇప్పటినుంచి వెధవ పౌడర్లురాస్తే!...కాటుకపెట్టలేదూ అదేమిటే లక్షణంగా ఆడపిల్ల పుడితేను' అంటూనే ఆముదం ఒత్తుగా పట్టించేసింది

సారథికి తనవంటికి పట్టినట్టున్నట్టుగా అనిపించింది 'ఊరుకో ఉండి ఏమనుకుంటుందేమోనే బామ్మా'

'ఏడిశావు, దానికి తెలుసేమిటి? నీకు పాలిసే రాయించుకున్నావేమిటి చిన్నప్పుడు ఆ వయసులో నావేవాడివి రోజల్లా!'

కళ్యాణి పక్కున నవ్వేసింది 'ఈమాట పెద్దగా అన్నారంటే మా మనవడికి కాబోయే పిల్లలో అదేపేరు పెట్టేస్తారు—ఇప్పుడున్నది చాలక.'

'ఎవడాపెట్టేది, నాదగ్గరకు తీసుకొస్తే డొక్కచీరికలు చేస్తాను.'

'రాక్షసిలాగుంది, అంత కాటుక పెట్టారేమిటమ్మమ్మగారూ'అంది కళ్యాణి పాపాయి వంక చూస్తూ.

సారథికి ఆమాటలు నచ్చలేదు. వాళ్ళ బామ్మచేసింది రైటనిపించిందతనికి. కళ్ళ నిండా కాటుకపెడితే అది కదలడంలో బుగ్గలకి అంటుకుని చక్కగా ఉంది పాపాయితనికి 'రోజా అలా కాటుకపెట్టాలి తెలుసా? నాకూ ఇష్టమే!' అన్నాడు శ్యామలతో.

'నేను లేనురా నాన్నా నీకెందుకు ఏమే అమ్మాయి, మీరే చిన్నపిల్లలు — మీకు పసిపిల్లల్ని పెంచడం తెలుస్తుందా ఏమ స్తుందా...మా సారథి ఏలికలాగా ఉండే వాడు చిన్నప్పుడు.'

'బామ్మా, బామ్మా!' అన్నాడు ఉడుకుగా సారథి.

'పోనీలే బావా, ఏలుకల్లో కొంచెం అందమయిన ఎలుకననుకో. చెప్పిందమ్మమ్మ గారు, కాబట్టి పుట్టినప్పటినుంచి అలాగే ఉండేవాడన్నమాట' అంది కళ్యాణి.

'ఆసిసి, ఎంత మేనత్తకొడుకయినా నా మనవడికే వంకలుపెడుతున్నావా. అటువంటి వాడు ఎన్నిపూజలుచేస్తే వస్తాడే నీకు!'

'పూజలుచేస్తే వచ్చేవాళ్ళటువంటి వాళ్ళే అయితే అవికూడా ఎందుకు దండగ!'

'రోజుకు నాలుక్కాగులు వేడినీళ్ళు పోసే దాన్ని వీడికి—స్వభంగా నలుగెట్టి ఏడాది వచ్చేసరికి వబ్బపండులా తయారయ్యాడు.'

పిల్లకి మాలీషులు చేయడం అయేసరికి ఆది సొమ్మసిలి నిద్రపోయింది. అప్పుడు స్నానంచేసి పట్టుచీర కట్టుకుని 'నాన్నా—సారథీ' అని పిలిచిందావిడ.

'ఏమిటే బామ్మా.'

మంచం ఒకటి వాల్చుకుని 'రారా నాన్నా, అలా దబ్బనంలా అయిపోయా వేమిట్రా? అన్నా, మీ తాతయ్యచేత ఉత్తరం రాయించాను కదా—పిల్ల వెంబడు నీళ్ళు పోసుకుని తిరిగి వచ్చేదాకా రెండు నెలలు శలవు పెట్టి ఇంటికొచ్చెయ్యమని'

'ఎలా వస్తాడే బామ్మా, నా లేనా ఇప్పుడూ ఎవడిస్తాడే కా! ... తాతయ్య రాలేదేమని?'

'మీనాన్న ఉత్తరం రాశాడు వెంటనే రమ్మనమని. ఆయనటు వెళ్ళారు. నేనిటు పిల్లని చూసిపోదామని వచ్చాను' అని నవ్వి 'మీ నాన్నకి డబ్బు తీసుకువెళ్ళారు తాతయ్య. ఆయనతో పోట్లాడి నేన్నీకు తెచ్చాను.'

సారథి ముఖం విప్పారింది. 'ఎంత తెచ్చావే బామ్మా?'

'ఎంత కావాలేమిట్రా నీకు?'

'రేడియో కొనుక్కోవాలే!'

'ఉంది కదురా — మీ మావగారిచ్చాడుగా!'

'అదికాదు లేవే, ట్రాన్సిస్టర్ కావాలి!'

'మంగలిపెట్టా?'

'ఆఁ ఆఁ అదే లే మూలొందబంటే మంచిదౌస్తుంది.'

'కళ్ళుమూసుకుని చేయిపట్టు.'

'ఊఁ' అన్నాడు చేసిలిపట్టి సారథి.

కొంతసేపు దాపుకున్న నోట్లకట్ట తీసి అతని చేతిలో పెట్టిందావిడ. కళ్ళు తెరిచిన

పెన్నిధి

సారథి 'బామ్మా!' అన్నాడాశ్చర్యంగా.

'పిల్లకి మెడలో గొలుసు, మామిడి పిందెల మొలత్రాడు చేయించమని వెయి రూపాయలు ఇచ్చారు తాతయ్య.'

సారథికి ఉత్సాహం వచ్చేసింది. 'అవునే బామ్మా, నిన్ను మా ఊరు రమ్మన్నాను కదా! డాక్టరుకి చూపించి చేతులు వణకడం తగ్గటానికి మందులు రాయిస్తానన్నాను కదా!' అన్నాడు నిష్ఠూరంగా.

'వస్తాలేరా నాన్నా, అమ్మాయొచ్చాక! ముందారబ్బాయి ఇన్ని కంసాలిని పిలిపించి ఆర్డరిచ్చి వెడతాను — బారసాలనాటికి తయారయిపోవాలి. అవునుగానోరేయ్ పిల్లకి పేరేం పెడతావురా?'

'రాజ్యలక్ష్మి. ఉట్టి 'లక్ష్మి'అని పెడితే సినిమాల్లో పనిమనుషులు గుర్తొస్తారే అందుకని 'రాజ్య' కూడా కలిపాను. బావుందా?'

'అదేమిట్రా నాన్నా, పెద్ద మనవడివి! తాతయ్యని మరిచిపోతే ఎలారా?'

తెల్లబోయాడు సారథి 'అదికాదే...'

'ఏదికాదు? నీ ముఖం. పూర్వపు రోజుల్లో అయితే పదేసిమంది పిల్లల్ని కనేవాళ్ళు కనుక ఒకరిక్కాకపోతే ఒకరికి పెట్టుకునేవారు. ఇప్పుడిద్దరేసేగా! తప్పనావా! పెద్దవారు; మీ నాన్న ప్రయోజకత్వమేనా నీ చదువు? చూస్తూనే ఉన్నావుగా— తాతయ్య ఆస్తి సంపాయించకపోతే అడుక్కుని తినేవాడు మీ నాన్న. ప్లీడరీమీద ఆయన సంపాదన ఆయన సాదరుకి చాలదు. రెండు తరాలదాకా వెతుక్కోనవసరం లేకుండా సంపాయించాడు తాతయ్య! ఏమంటావు?'

'అవుననుకో—అయినా పేరు చిన్నదిగా ఉండాలని...'

'మరీ చిన్నపేర్లంటే దిష్టి తగులుతుంది నాయనా! పైగా మీ తాతయ్య పేరు కలుస్తుంది బాగా.'

'అవుతే తాతయ్య పేరు రాధాకృష్ణమూర్తి కదా—'రాధ' కలపమంటావా దీని పేరుకి?'

'రాధ కాదురా నాన్నా 'కృష్ణ' కూడా కలుపు.'

'అదేమిటే, రాధాకృష్ణ అంటే మగ పేరయిపోవడంలే?'

'మరీ చిత్రంరా నీది. 'రాధాకృష్ణ రాజ్యలక్ష్మి'అని పెట్టు. ఫస్టుగా ఉంటుంది. నువ్వనుకున్న పేరుకూడా బాగుంది.'

అవాక్కయి పోయాడు సారథి.

'నీ కెందుకురా నాన్నా, పిల్లకి మురుగులు, ఉంగరంకూడా చేయిస్తాగా తాతయ్యకి చెప్పి' అన్నది ఆవిడే మళ్ళీ.

'అలాగే లేవే!' అనేశాడు సారథి.

'మా తండ్రే!...పిల్ల ఏడుస్తోంది, మీ ఆవిడకి నిద్ర ఎక్కువ. పోయిచూడు' అందావిడ నిద్రకుపక్రమిస్తు.

సాయంత్రం పెద్ద బావమరిది శ్రీనివాసు పిలిచాడు సారథిని. 'అలా షికారు పోదాం రారాదూ బావా, ఏం తోస్తుంది ఆడవాళ్ళలాగా ఇంటిలో కూర్చుంటే' అంటూ.

నిజానికి సారథికి కదలాలని లేదు. భార్యతో కబుర్లు చెపుతూ, కొత్తగా వచ్చిన కూతుర్ని చూస్తూ కూర్చోవాలనే ఉంది. అయినా పౌరుషం వచ్చి బయలుదేరాడు.

'ఎటువెడదాం?'

'ఎటేమిటి బావా, ఇక్కడొక బాబా గారున్నారు— అటుకేసి'

'నా కిష్టం ఉండదు.'

'ఆయన దగ్గరక్కాదు. అటువెళ్ళే రోడ్డు బాగుంటుంది.'

ఇద్దరూ సైకిళ్ళేసుకుని బయలుదేరారు. శ్రీనివాసు చెప్పినవైపు వెళ్ళే రోడ్డు నిజంగానే చాలాబాగుంది సారథికి. రెండు ప్రక్కలా సరుగుడు తోటలు, అవి దాటాక రెండు వైపులా చేలు పంటకాలువలు మధ్యన పక్కాటి తారు రోడ్డు.

'బావా బావా పాము' అన్నాడు శ్రీనివాసు. ఖంగారుపడిపోయి సైకిలు మీదనుంచి దూకాడు సారథి.

'అదుగదుగో' చేత్తో చూపించాడు శ్రీనివాసు. రోడ్డువారగా జరజర పాక్కుంటూ పెడుతోంది.

'అదేమిటోయ్' అన్నాడు మరోవైపు చూపించి సారథి.

'ఏముంది, ఇదికూడా పామే! కదలకు నిలబడిపో—మావాళ్ళని సైకిలుకి అడ్డంగా మరోపాము పాకుతోంది.'

గుండె గుబేలుమంది సారథికి. దానికడ్డంగా ఖంగారులేకుండా పాకుతుంది పాము. 'పదపద తిరిగిపోదాము' అన్నాడు సైకిలు వెనక్కి తిప్పుకుని.

'అగు మరి, అదుగదిగో అటు చూశావా?'

డింకీషాపులో అద్దాలలో వేలాడి ప్రతిబింబాలు అగపడినట్లయింది సారథికి. ఎటు చూసినా పాములే!

ఇంటికొచ్చేసరికి కోయవాడొకడు గుమ్మంలోనే ఎదురయ్యాడు. సారథిని చూస్తూనే 'సోంకి దండాలు. ...ముఖం చూసి చెప్పగలను దొరా, జరిగింది, జరగబోయేది! కూన పుట్టినది దొరా నీకు—లక్ష్మి పుట్టింది దొరా! బలంలేదు పిల్లకి, అర్భకురాలు నాగరాజు కనబడినాడు దొరా నీకు' అన్నాడు.

సారథి తెల్లబోయాడు.

'భయంలేదులే దొరా నీకు దోషంవచ్చింది అందుకనే గుర్తుచేసిండు స్వామి! పిల్లకి పేరుపెట్టుకొమ్మని గుర్తుచేసిండు. పెట్టు పెట్టు—ఎదురులేదు దొరా నీ కూనకి! మహాజాతకురాలు—లక్ష్మి! ఉద్యోగం పెద్దదవుతుంది నీకు. అమ్మ కడుపున ఇంకా రెండు కూనలుంటాయి...పుంజాలేలే!' అన్నాడు కోయదొర.

'అవునోయ్ చెయిచూస్తావా ఈయనది' అన్నాడు శ్రీనివాసు.

'వద్దులే దొరా! కోయరాజులం, ముఖం చాలు మాకు! నాగరాజుని తొక్కిందిలే అమ్మ. అందుకే కాస్త కోపం మీదున్నాడు. స్వామి పేరెట్టుకుని ఈ తాయెత్తు కట్టు దొరా పిల్లకి. చల్లబడతాడు.'

సారథి ఏమీ మాట్లాడకపోవడం చూసి వాడికి రెండు రూపాయలు చేతిలోపెట్టి తాయెత్తు తీసుకున్నాడు శ్రీనివాసు. వాడు వెళ్ళిపోయాక 'ఆఁ, వీళ్ళని నమ్మకూడదులే బావా, ఎందుకయినా మంచిదని తీసుకున్నానంతే! లేకపోతే ఏమయినాచేస్తాడని భయం వేసింది.'

'మనకి దారిలో పాములగపడ్డాయని వీడికెలా తెలుసా అని' ఆశ్చర్యంగా అడిగాడు సారథి.

'వీళ్ళనలా కొట్టెయ్యడానికి వీల్లేదు బావా, ఫలితే కరెక్టుగా చెబుతారొక్కొక్కసారి! మనమెక్కడో చూసినవి వీడు చూసినట్టు చెప్పగలగడం వింతే మరి! వీళ్ళకేదో ఉపాసనలుంటాయి.'

'అవును.'

'మా ప్రేమందుకి ఒకసారి ఇలాగే ఏదో చెప్పాడు కోయవాడు. వీడు లెక్కపెట్టకుండా చెప్పినది చేయలేదు. అంతే నా సుఖానికి ఎన్ని అవస్థలు పడ్డాడని!'

'సర్లే, సర్లే, ఇప్పుడవన్నీ చెప్పబోకు మనం మీ స్నేహితుడిలాగా చేయబోవడం లేదుగా, భయందేనికి?'

'అవున్లే ఏందుకయినా మంచిది వాడు చెప్పినది చేస్తేపోయె!... అబ్బబ్బ ఎన్ని పాములగవడ్డాయో.'

సారధి ఆలోచిస్తూనే లోపలికి వెళ్ళాడు. పురిటిగదిలో వాళ్ళ అమ్మమ్మ అగపడింది అతనికి. 'నువ్వెప్పుడొచ్చావమ్మమ్మా?' అనడిగాడు.

'ఇప్పుడేరా నాయనా, ఉత్తరం వేశాడు మీ మామగారు. ఉన్నపళంగా బయల్దేరి వచ్చేశాను, అసలు వెళ్ళక వెళ్ళక వారం క్రితం కదిలాను—ఇంతలోనే నీ కూతురు పుట్టుకొచ్చేసింది... పేరేం పెడతావురా దీనికి?'

మాటాడలేదు సారధి.

'అమ్మ మొక్కుకుంది చెప్పిందోలేదో నీకు! సలక్షణంగా జరిగితే ఏడుకొండలవాడి పేరు వచ్చేలా పెడతానని.'

కాసేపు మాట్లాడకుండా ఉండిపోయాడు సారధి. చివరికి 'అలాగే' అన్నాడు నీరసంగా మనసులోమాత్రం కలుపవలసినవన్నీ కలుపుకుని. 'అయ్యో బాబోయ్ ఎంత పేరయిపోయిందో?' అనుకున్నాడు.

కళ్యాణి వచ్చిందంతలో 'బావొమ్మోయ్, ఇందాక వీళ్ళ బామ్మవచ్చి మనవడ్ని చాటుకు తీసుకుపోయి వాళ్ళ తాతయ్య పేరు పెడితే పిల్లకి ఏడువారాలసొమ్ములు చేయిస్తానంది.'

'ఏంతిచ్చిందేమిటా సారధీ.'

'గొలుసుకి, మావిడిపిందెలుట వాటికేను మురుగులు, ఉంగరం చేయిస్తానంది.'

'ఆసిసి, అసాధ్యురాలురా మీ బామ్మ! ఆవిడకేం లక్ష్మి తాండవిస్తుంటుంది ఏప్పుడూ ఏంతయినా ఇస్తుంది.'

'మరి నువ్వుకూడా పేరుచెప్పి ఏదయినా సమర్పించుకో అమ్మా— యాత్రాస్పెషల్‌లోలా ముందుగా డబ్బుకట్టి పేరురాయించుకోవాలి. లేకపోతే ఖాళీలుండవు మళ్ళీ.'

'నాకు అంత తాహతెక్కడుందే అమ్మా, అయినా ఆ ఏడుకొండలవాడి పేరేగా మీ తాతయ్యదీను.'

'ఏం బావా ఇంకెక్కడయినా డబ్బులిచ్చే వాలుంటే చూడమంటావా? తరువాతి పిల్లాడికి ఇప్పటినుంచి అడ్వాన్స్ బుకింగ్ పెట్టేద్దాం! అన్నట్టు బామ్మా. తరువాత మగ పిల్లాడే పుడతాడుట బావకి—ఇందాక కోయదొర చెప్పాడు.'

'నువ్వెప్పుడు విన్నావు?' ఆశ్చర్యంగా అడిగాడు సారధి.

'నేనా!' అని కాసేపాగి ఫక్కున నవ్వి 'నేనూ ఒక కోయదొరనుకోరాదూ. చూడనివి చూసినట్టు నేనూ చెప్పగలను. సరా!... ఇప్పుడు మా [illegible] నీ కూతురికి వందరూపాయలిస్తుంద[illegible]డా చెప్పగలను'

'ఎందుకు?'

'ఎందుకేమిటి బావా, పెద్ద మనవరాలికి మొదటి కూతురు. దేవుడి పేరుతో మా తాతయ్య పేరు ఎటూ కలుస్తుంది.'

'నువ్వూరుకోవే! నేనెందుకు నంద ఇస్తానుకున్నావురా అబ్బి—నా మనవరాళ్ళకందరికీ ఇలా ఇవ్వడం నా కలవాటు. ఇంకా బ్రతికే ఉన్నాను కదా ఈనాటికి. సరే వాళ్ళ పిల్లలికీకూడా నేనున్నంత వరకు ఇస్తాను'

'భలే అదృష్టవంతుడివి బావా, నీ కూతురు పేరుచెప్పి ఇప్పటికి పదకొండు వందలు కొట్టేశావు అప్పనంగా! ఇంకా వాగ్దానాలున్నాయి.'

'నువ్వుకూడా చప్పున పెళ్ళిచేసుకోరాదూ!'

'నా పిల్లల్ని చూసినమీదట నీ సంతానం వంక కనీసం కన్నెత్తి చూసేవాళ్ళుండరు. అందుకని జాలేసి ఆగిపోయాను.'

'నా కూతురులాంటిదాన్ని తపస్సు చేసినా కనగలవు టే' అంది శ్యామల నవ్వుతూ.

'అదేమిటిలే, కాకిపిల్ల కాకికి ముద్దు: అందుకే నేను బావనేమీ తప్పు పట్టటం లేదుగా' అంది కళ్యాణి.

మర్నాడు పొద్దున్న ఇంట్లో ఇచ్చిన కాఫీ, టిఫిన్ సరిపోక బజారుకి బయలు దేరాడు సారధి. 'భద్రం వస్తావా' అనడిగాడు వరండాలోనే నిలబడి ఉన్న బావ మరిదిని.

'వద్దామనేగా నిలబడింది. ఈ పురుడు హడావుడిలో పడి భోజనాలాలస్యం అయిపోతున్నాయి. కనుక నువ్వే నాకు టిఫిన్ పెట్టించాలి!'


'పాపం భయపడిపోయి తను తినడం మానేస్తాడేమో — బావనికూడా తినమను భద్రం' అంది కళ్యాణి.

'నీక్కూడా తెమ్మంటావా ఇంటికి' అని నవ్వుతూ బయటికి నడిచాడు సారధి.

వాళ్ళ కాలేజి విషయాలు చెబుతూ ఒక హోటల్లోకి దారితీశాడు భద్రం. 'ఇదెందుకోయ్ బావున్నట్టు లేదు' అన్నాడు సారధి.

'లేదు బావా, ఇక్కడ ఇడ్లీ ప్రత్యేకం. నెయ్యికూడా మంచిది వేస్తారు. ముఖ్యంగా గోల ఉండదు.'

లోపలికి నడిచారు. భద్రం సారధి చేయి



పెట్టుకుని 'అడుగో బావా, ఆమూల కూర్చున్నాడే ఆయన జాతకాలు బాగా చూస్తాడు. నీకు నమ్మకం ఉంది కదూ!'

'అవునమకో, అయినా కుర్రాడిలా ఉన్నాడు.'

'లేదు బావా,' బాగా తెలిసినవాడు. ఊరికే అలా చూసి చెబుతాడుట! మా ఫ్రెండు నాన్నగారికి ఇతనంటే బాగా గురి. నేనూ ఈయన్ని వాళ్ళ ఇంటిలోనే చూశాను. పరిచయం ఉంది—మాట్లాడదామా?'

'పద.'

అతనికేసి వెళ్లారు. భద్రం 'నమస్కార మండి. ఈయన మా బావగారు' అంటూ సారథిని పరిచయం చేశాడు.

'టీచింగ్ ప్రొఫెషన్ కదూ?'

సారథి ఆశ్చర్యపోయాడు.

అతను నవ్వి 'వింతలేదు లెండి. నేనే కాదు, లెక్చరర్నని ఎవరు చూసినా చెప్ప గలరు— వాళ్ళ చూపుల్లోనే ఉంటుందది. కనబడిన వాళ్ళనందరినీ విద్యార్థుల్లాగావే చూస్తారు.'

'మా బా వ గా రి కి జ్యోతిషంమీద నమ్మకం బాగా ఉంది' అన్నాడు భద్రం.

'సంతోషం. తెలిసినవారు కనుక నమ్మ తారు. అడిమిడి జ్ఞానం వారికే ఈ నమ్మకాలు లేకపోవడమన్నది. ఇటీసైన్స్— కాదనగలవారెవరు ?'

'కరెక్ట్. నా అభిప్రాయం కూడా అదే! మోసం చేసేవాళ్ళు ఎక్కువయిపోయి అసలు శాస్త్రాన్నే అనుమానించేలా చేస్తున్నారు... మీ పేరేమిటన్నారు భద్రం?'

'నా పేరు అతనెరగడు. చైనులంటారు నన్ను.'

'అవుతే ఈ జ్యోతిషం అన్నది వంశ పారంపర్యంగా వస్తున్నదా ఏమిటి మీకు?'

నవ్వాడతను 'మా నాన్నగారు చక్రం వేయడం వగైరాలు నేర్పారు. నేను హస్త సాముద్రికం నేర్చుకున్నాను. తరవాత రెండూ కలుస్తే కరెక్ట్ రీడింగ్స్ ఇవ్వచ్చు నని నా అభిప్రాయం.'

సారథికి చేయి చూపించుకోవాలన్న కోరిక కలిగింది ... కాని జంకాడు. అది గ్రహించిన భద్రం 'మా బావగారి చేయి చూడండి' అన్నాడు.

కాసేపు పరిశీలనగా చూసి 'ఇద్దివర కెక్కడన్నా చెప్పించుకున్నారా?'

పెన్నిధి

'లేదండి. ఉట్టి కుతూహలం తప్పించి వివరిదగ్గరా చేయిచూపింది లేదు. మీ దగ్గ రనే మొదలు'

ముగ్గురూ నవ్వుకున్నారు.

'మీది మంచి జాతకమండి, జీవితంలో కష్టపడి ఎరగరు. కాలు మీద కాలేసు క్కూర్చున్నా దివ్యంగా జరుగుతుంది ... విదేశయానం కూడా ఉంది మీకు.'

'నిజంగానా? ఎప్పుడు'

'కరెక్ట్ రీడింగ్ రావాలంటే వివా జనన కాలం కావాలి. హరోస్కోపుంటే మంచిది. అన్నట్టు మీకిపాటికి ఒక సంతానం ఉండి ఉండాలే — మూడుపాళ్లు ఆడ పిల్లయి ఉండాలి!'

'అవునండి ఈ రోజుకి నాలుగు రోజు లయింది' అన్నాడు సారథి.

'పాపాయి జాతకం చూస్తారేమిటి సార్?' అడిగాడు భద్రం.

'సరయిన టైము చెబుతే. పుట్టిన కాలమన్నమాట!'

'ష్యూర్, ష్యూర్' అంటూనే చెప్పాడు సారథి.

అతనొక కాగితం తీసుకుని కాసేపు చక్రం వేశాడు. లెక్కవేసి 'తరవాత తాపీగా చూసి చెబుతాను. జాతకం మాత్రం చాలా మంచిది. యోగ జాతకం. ఎటువంటి హడావుడులూ ఉండవు. ఆరోగ్యవంతురాలు... పేరేం పెడదామని?'

భద్రం సారథి వంక చూశాడు. సారథి నవ్వుతూ 'నేననుకున్నది 'రాజ్యలక్ష్మి' అని. అదల్లా పెద్దవాళ్ళ వత్తిడి వలన పెరుగు తోందనుకోండి!' అన్నాడు.

'దట్స్‌గుడ్. ఇవన్నీ సహజం ... పేరు పెరుగుతూంటే భయం లేదు. మరీ చిన్న పేరు పెడతారేమోనని భయపడ్డాను — ఎలాగా చెప్పటమని. ఎటూ పెద్దదే కనుక నేను చెప్పినది కూడా కలపండి. 'పద్మావతి అలివేలు' అని. బాగా యోగిస్తుంది అమ్మాయికీపేరు'

మాట్లాడ లేదు సారథి.

'నాకు తెలుసు మీకు నచ్చదని. కాని సార్, ఇప్పుడు మన దక్షిణాది రాష్ట్రాలకి ఇలవేలుప్పు ఎవ రంటారు?'

'వెంకటేశ్వరుడు'

'తప్పునా! ఆయన లేనిదే వివాహా జరగడం లేదు కదా. ఆఫీసర్ని ప్రసన్ను లని చేసుకోవాలంటే వాళ్ళకి కానుక లివ్వాలిట! అలాగే ఆ స్వామిని ప్రసన్నుడ్ని చేసుకునేందుకు ఆయన దేవేరుల పేర్లు తగిలించాలి! ఇక మన పోషణ భారం ఆయనదే అవుతుంది. అమ్మాయిది చాలా మంచి జాతకం. కొంచెంగా దోషాలున్నాయి. వాటిని దీనితో పోగొట్ట వచ్చును. ఎందుకు చెప్పానో వినండి! ఆ రెండు పేర్లూ కల పండి. పిలవడమే మరోపేరుతోనే పిలుస్తారు కదండి... జరుగుతుంది. పూర్తి రీడింగ్ తరవాత చూద్దాం.'

అందరి బిల్లు సారథి ఇచ్చాక బయటికి నడిచారు ముగ్గురూ.

బారసాల పీటలమీద అన్నాడు సారథి శ్యామలతో 'నేనసలు పాపకి 'రాజ్యలక్ష్మి' అని పెడదామనుకున్నానోయ్' అని.

వెనకనుంచి కళ్యాణి ఫక్కున నవ్వింది 'ఛీ, ఫో', అన్న మనిషిమీద నీకెందుకు బావా ఇంత అభిమానం?'

'అంటే!' అంది శ్యామల వింతగా.

'అదేనక్కయ్యా, రాజ్యలక్ష్మి అన్నపిల్లని చూసేందుకు వెళ్ళాడట బావ. చాల బావుం దిట. చేసుకుందామని ముచ్చటపడితే ఆ అమ్మాయికీయన నచ్చలేదుట. అదీ ఈయన మమకారం.'

'ఏమండీ ఇదంతా నిజమేనా?' అంది శ్యామల.

'అయితే ఏంచేయమంటారేమిటి, చివరికి ఈ పేరుకూడా మార్చేయమంటారా? సరే 'స్వరాజ్యలక్ష్మి' అంటాను సరా? నిండా మునిగిన నాకింకా చలేమిటి' అని పురో హితుడివైపు తిరిగి 'ఇదుగో పంతులు గారూ పళ్ళెంలో బియ్యంపోసి నన్ను పేరు రాయమంటే కుదరదు. ఒక బస్తా బియ్యం నేలమీద పోయించండి రాయడం మొదలెడతాను' అన్నాడు.

'ఒకటి కాకపోతే రెండుబస్తాలు పోయి స్తాను. నాకొచ్చేదేగా' అన్నాడు పంతులు గారు ఉత్సాహంగా.

'పేరు వినండి—నాగ వెంకటరాధాకృష్ణ పద్మావతి అలివేలు స్వరాజ్య లక్ష్మి. వ్రాయడం ఆపేస్తున్నాను. ఇంకా ఎవరి కయినా కోరికలుంటే చెప్పండి కలిపేస్తాను!' అన్నాడు.

భోజనాలయినాక శ్యామల వడిలో నిద్ర పోతున్న పాపాయిజుట్టుతో ఆడుకుంటున్నవాడల్లా లోపలికివస్తున్న ఒకతన్ని చూసి 'అడుగో శ్యామలా. అతను మంచి జ్యోతిష్కుడు పిలవనా' అన్నాడు.

'ఎవరూ, ఆ చారల చొక్కాయేనా?'

'అవును పిలవమంటావా?'

నవ్వింది శ్యామల 'వాడు జ్యోతిష్కుడేమిటండి నా ముఖం! భద్రానికి క్లాసుమేటు. పిలుస్తూ ఉండండి' అని పెద్దగా 'సుబ్బారావు, ఇటు రావోయ్' అని పిలిచింది.

తెల్లబోయాడు సారథి.

క్షణంలో సుబ్బారావు వచ్చి 'నమస్కారం బావగారు' అన్నాడు నవ్వుతూ.

ఆ వెనకే భద్రం, శ్రీనివాసు, కళ్యాణి వచ్చేశారు లోపలికి.

'ఇప్పుడిక బహుమతి ప్రదానం మిగిలింది బావా. కోయవాడి వేషం వేసింది భద్రం. కాలేజిలో కూడా వాడి వేషానికి ఫస్టు ప్రయిజు వచ్చింది. జ్యోతిష్కుడు సుబ్బారావు—భద్రం ఫ్రెండు. ఇంకా ఎవళ్ళురా?' అని నవ్వుతూ 'సరే, సమర్పణ కళ్యాణి అనబడే నేను' అంది కళ్యాణి.

సారథికి వింతగా ఉంది. 'మరి పాములు?' అన్నాడు.

నవ్వాడు శ్రీనివాసు 'ఆ రోడ్డులో ఏరోజున సాయంత్రం పూట వెళ్ళినా అన్ని పాములూ అగపడతాయి. అన్నీ బురద పాములు! ఆ రోడ్డు విషయం మాకు తెలుసు నీకు తెలియదు.'


'వారిని ఎన్ని నాటకాలాడారు?'

'పేర్లు పెట్టడంలో మన కోరికల్ని మించిన శక్తులు చాలా ఉంటాయన్నది ఈ నాటకానికి నీతి' అంది కళ్యాణి.

'నీళ్ళేకాదు, మా అమ్మమ్మ కూడా నాటకం ఆడింది. మీ అమ్మగారు వెంకటేశ్వరస్వామికి మొక్కుకోలేదట! ఉనిదే ఆహా అబద్ధం ఆడి మా తాతయ్య పేరు కలిసేలా చేసుకుంది!' అంది శ్యామల.

సారథికి ఉక్రోషం వచ్చేసింది. 'నాన్సెన్స్, అసలీ పేర్లేసీ పిలవకుండా "పాపాయి" అంటాను నాకు పళ్ళుమండితే' అన్నాడు కసిగా. ●

కర్మత్రయం—ధర్మపథం



బులుసు వేంకటరమణయ్య

సంసారబంధం నుంచి విడుదల పొందడానికి, మానవులు తాము పూర్వజన్మలోను, ఈ జన్మలోను, భవిష్యత్తులోను చేసుకున్న ఫలాన్ని తగులు, మిగులు లేకుండా అనుభవించాలనీ, ఆ కర్మలు సంచితం, ప్రారబ్ధం, ఆగామి—అని మూడువిధాలనీ ఇదివరలో ఒకసారి తెలియ జేయబడింది.

ఆ విధంగా కాకుండా కర్మలను మరో రీతిని మూడువిధాలుగా పెద్దలు విభజించి ఉన్నారు.

అవి నిత్యములూ, నైమిత్తికములూ, కామ్యములూ అని.

ప్రతినిత్యమూ చేయవలసిన కర్మలు నిత్యకర్మలు.

మనం ప్రతిరోజూ నిద్ర లేచిన తర్వాత కొన్ని పనులను క్రమంగా చేసుకుంటు న్నాము. బహిర్భూమికి పోయిరావడం, దంతధావన చేసుకుని ముఖం కడుక్కోవడం, స్నానం చేసుకోవడం, భోజనాదులు జరుపుకుని, జీవికకు కావలసిన ఉద్యోగాదులను నిర్వర్తించుకోవడం పరిపాటి. అవి క్రమంగా జరగకపోతే ఆరోగ్యం చెడిపోతుంది. జీవయాత్ర జరపడం కష్టమవుతుంది. ఆ పనులు మనకు ఎంత అవసరమో నిత్యాదులైన కర్మలు కూడా అంత అవసరమే!

ఆయా మతాలను అనుసరించి నిత్యాలయిన దైవప్రార్థన, సంధ్యావందనం మున్నగునవి కర్మలుంటాయి. ఆ నిత్యకర్మలను నిర్వర్తిస్తే ప్రత్యేకమైన ఫలం ఏమీ ఉండదు. కాని, వాటిని జరపకపోతే విహిత ధర్మాన్ని నిర్వర్తించని పాతకం మాత్రం చుట్టుకుంటుంది. అందువల్ల నిత్యకర్మలను నెరవేర్చడం అవసరమే!

ప్రతిదినం కాకుండా — అప్పుడప్పుడు నియమిత సమయాల్లో నిర్వర్తించవలసిన కర్మలు కొన్ని ఉంటాయి. పితృకార్యాదులైన శ్రాద్ధములు, సంక్రాంతులలో జరుపవలసిన తర్పణాములు మున్నగునవి. నిమిత్తాల మూలంగా జరుపవలసిన కర్మలగుటవలన వాటికి నైమిత్తికాలని పేరు. వీటిని జరపడమూ ఆవశ్యకమే! జరపకపోతే ప్రత్యవాయం కలుగుతుంది.

మూడోరకం కర్మలు కామ్యకర్మలు. అంటే ఏదో ఒక కోరికతో నెరవేర్చేవి. పూర్వం జరుపుతూ వుండే రాజసూయం మొదలయిన యాగాలు, పుత్రకామేష్టి మొదలైన ఇష్టులు, తమ కోరిక నెరవేరే సంకల్పంతో చేసే పూజలు, నోములు వ్రతాలు మొదలైనవన్నీ కామ్యకర్మల కిందికి లెక్కకు వస్తాయి.

ఏదో కోరికతో చేసే కర్మకంటె నిష్కామమైన కర్మ ఉత్తమమైనదని అందరికీ తెలుసును. విహితకర్మలను నెరవేర్చడం ప్రధానం. వాటిని క్రమంగా జరపకపోతే పాతకం సంభవిస్తుంది కూడా.

అందువల్ల కర్మాచరణలో మన దృష్టిని విహిత కర్మలవైపే మరల్చవలసి ఉంటుంది. ●



విద్యార్థి

తేజోవతి

'కూ...ఝుగ్...ఝుగ్...'మంటూ వచ్చి ఆగింది రేపల్లెనుండీ వస్తున్న పాసింజరు బండి, గుంటూరు ఒకటవ నెంబరు ప్లాట్‌ఫాం మీద...

రైలు ఆగీ ఆగగానే ప్లాట్‌ఫాం మీదవున్న వాళ్ళ లోనూ, రైల్లోవున్న వాళ్ళలోనూ సంచలనం ఎక్కువైంది. రైలు దిగేవాళ్ళను దిగనీయకుండానే, ఎక్కే ప్రయత్నంలో ప్రతి కంపారుమెంటు తలుపుదగ్గర జనం గుంపుగా చేరి ఒకళ నొకళ్లు తోసుకుంటూ, దిగేవాళ్లను వెనక్కి నెట్టేసుకుంటూ ఎక్కేస్తున్నారు జనం.

కంపార్టుమెంటులో కొంచెం 'సమర్ధవంతమైన'వాళ్ళు ఎక్కేవాళ్ళను తోసుకుని దిగగల్గుతున్నారు. అలా చెయ్యలేనివాళ్ళు ఎక్కుతున్నవాళ్ళకు, వాళ్ళ ఖాళీ పాలడబ్బాలకు, యింకా గోతంమూటలకు చచ్చినట్టు చోటిస్తూ, కంపార్టుమెంటు గోడలకు అతుక్కుపోయి మరీ నిలబడుతున్నారు.

'అయ్యో :...రైలు అరగంటసేపు ఆగుతుంది ఎక్కడికీ పోదు...కాసే పుండే అందరం దిగిపొయ్యేవాళ్ళమే కంపార్టుమెంటంతా ఖాళీ అవుతుంది... కాస్సేపాగండి' అంటూ చిన్నసైజు పుపన్యాసం యిస్తున్నారు కొందరు పెద్ద తరహా మనుషులు, యీ లోపల కాస్త తీరిక చేసుకుని.

వాళ్ళకంటె కొంచెం తెలివైనవాళ్ళు 'ఆ బాహాబాహి, ముష్టాముష్టి యుద్ధం'లో 'బలప్రదర్శన' చెయ్యలేమను కున్నవాళ్ళు, కొంచెం యుక్తిగా కిటికీ తలుపులదగ్గరకు వెళ్లి, కిటికీ పక్క సీట్లలో

కొత్త సీరియల్ నవల ప్రారంభం



తను సామాన్లు పెట్టేసుకుని 'రిజర్వు' చేసేసుకుంటున్నారు.

అందులోనూ కాస్త వెనకబడ్డవాళ్ళు, 'మాష్టారూ! ... ఈ సంచీ కాస్త మీరు లేచిన ఆ ఖాళీ స్థలంలో పెడతారూ ?...' అంటూ కిటికీలోంచి సామాను అందిస్తున్నారు, ఎక్కబొయ్యేవాళ్ళు, దిగబొయ్యే వాళ్ళకు.

ఈ ఎక్కేవాళ్ళ దిగేవాళ్ళ హడావుడి కాస్త సర్దుకున్నాక, పాంటు జేబులోవున్న బ్యాంక్ పాస్‌బుక్, ఒకచేతిలోవున్న ఒరిజినల్స్ పెట్టుకున్న కవరు పూర్తిగా నలిగిపోకుండా జాగ్రత్తపడుతూ దిగగలిగాడు విద్యార్థి.

ప్లాట్‌ఫారంమీద కూడా మళ్ళీ ఈ రద్దీ అలాగా వుండడంతో కాస్త ఒక పక్కగా నిలబడ్డాడు.

పక్క కంపార్టుమెంటుమంది దిగిన ఓ ముచ్చటైన జంట, అందానికీ, ఆనందానికీ ప్రతీకల్లా, ఏ బంధాలూ లేని స్వేచ్ఛా విహంగాల్లా, పరిసర ప్రపంచంతో తమకేమీ సంబంధంలేనట్లు, ఒకరిభుజంమీద ఒకరు చేతులేసుకుని, మధ్యమధ్యలో, 'ఛర్మింగ్ పీపుల్...' అని అందంగా విసుక్కుంటూ నెమ్మదిగా నడుస్తున్నారు.

విద్యార్థి కళ్ళు లిప్తపాటు ఆ చక్కటి జంటమీద పడినయి ... టెర్రికాట్ పాంటు, టెర్లిన్‌షర్టు, కళ్ళకు అందమైన రోల్డ్‌గోల్డ్ ఫ్రేమ్ గ్లాసెస్‌తో చూడ ముచ్చటగా వున్నాడతడు ... లేత రోజా రంగు ఫుల్‌వాయిల్ చీర, అదే కలరు రూబీ జాకెట్, మెడలో పగడాల నెక్లెస్, చేతులకు మాచ్ అయ్యే గాజులు, నుదుట రోజారంగు పెన్సిల్‌తో దిద్దిన బొట్టు, పెదవుల రోజారంగు యింకా రాణింపుగా కనబడేందుకు కాబోలు లిప్‌స్టిక్ దిద్ది, చూచేందుకు అతి మనోహరంగా వున్న ఆ యువతివైపు క్షణంపాటు పరిశీలనగా చూశాడు విద్యార్థి, ఆమె నుదుటున చిన్నె లేమన్నా కనబడుతయ్యేమోనని ... అలాంటి దేమీ కనిపించనందున, వాళ్ళు వివాహబంధానికి కూడా అతీతులేమోనన్న అనుమానం రాగా, 'ఓహ్! ... వాళ్ళ జీవితం ఎంత హాయి!' అనుకుంటూ చూపు మరల్చుకున్నాడు విద్యార్థి...

ఎదురుగా ఒక మధ్య వయస్కుడు,

విద్యార్థి

'పోర్టర్!... పోర్టర్...' అంటూ వెతికి వెతికి ఒక పోర్టరును పిల్చుకొచ్చి, కంపార్టుమెంటులో నుంచీ చిన్న సూట్‌కేస్ తెప్పించి, ఆ సూట్‌కేసును అతడు ముందు పట్టుకెళ్ళుతుంటే, తమ సామాన్లు తామే మోసుకుంటూ, చివరికి మూడేళ్ళ పిల్లాడికి కూడా చేతికో మర చెంబు యిచ్చి, మిగతా ఆరుమంది చేతికి, లాంతరు, చాపలు, చిన్న సంచీలు యిచ్చి, ఒక చంకలో బిడ్డనెత్తుకున్న భార్య కుడిచేతికి రంగుపోయిన పాత ట్రంకు పెట్టె యిచ్చి, తాను ఒక గోతం బస్తా, జంపఖానాలు వేసి చుట్టిన బెడ్డింగు, ఇంకో చేతిలో ఒక వెదురు పేళ్ళ బుట్ట వగైరా వగైరా సామాను తీసుకుని, 'పదండి.' అంటూ భార్యను పురమాయిస్తున్న, ఓ సామాన్య గృహస్థు వైపు 'అసహ్యం'గా చూస్తూ, చేతిలో వ్యానిటీ బాగ్ వూపుకుంటూ నెమ్మదిగా నడుస్తోంది ఆవిడ, తన హుందాతనాన్ని ప్రదర్శించుకుంటూ...

విద్యార్థి కూడా నెమ్మదిగా నడక సాగించాడు...అతడి పక్క నుండి బాణంలా దూసుకుంటూ వెళ్ళి, ప్లాటుఫారం చుట్టూ తిరిగి వెళితే ఆలస్యమౌతుందని కాబోలు, ప్లాట్‌ఫాం దిగి, 'బాక్' అవుతున్న యింజనును కూడా గమనించకుండా హడావుడిగా పట్టాలు క్రాస్ చేసి, రెండో నెంబరు ప్లాట్‌ఫాం మీదకు ఎక్కి రాకెట్‌లా ముందుకు పోతోంది ఒక పడతి. ఆ అమ్మాయి కట్టిన మామూలు వాయిల్ చీర, చేతిలో వున్న పుస్తకాలు, వాటితో బాటు చిన్న టిఫిన్‌బాక్సు చూసి, సీజన్ మీద వస్తూ కాలేజీలో చదువుకుంటోంది కాబోలు అనుకున్నాడు విద్యార్థి.

ఆ జనప్రవాహంలో నడుస్తున్నా అతడి మనసు ఆ ప్లాట్‌ఫాం కంటె గందరగోళంగా వుంది, తెనాల్లో ఎక్కినప్పటి నుండీ మధన పడుతున్న సమస్యకు యిప్పటికీ పరిష్కారం దొరక్క, యిలకా ఏం చెయ్యాలి...ఎటు పోవాలి అనేది నిశ్చయించుకోకుండానే అడుగులు ముందుకు పడుతున్నయి...

ప్లాట్‌ఫాం మీదకు రైలు వస్తుంది... కాస్సేపుంటుంది. వెళ్ళిపోతుంది ... మళ్ళీ యింకో రైలు వస్తుంది ... అతని మనసులోనూ అలాగే, ఎన్నో ఆలోచనలు వస్తున్నయి, పోతున్నయి ...

అలాగే రైలుగేటు దాటి, థర్డ్‌క్లాస్ పాసింజర్సు, వెయిటింగ్ హాల్లోకి వచ్చాడు. ఇంకా ఎటు పోవాలో నిశ్చయించుకోని విద్యార్థిని, 'బాబూ రిక్షా...'; 'అయ్యా! రిక్షా తెమ్మంటారా?' అంటూ చుట్టుముట్టారు రిక్షావాళ్ళు...

వాళ్ళను తప్పించుకుని కొంచెం యివతలగా వస్తే, నాట్లకని వెళ్ళున్న కూలి జనం అక్కడే భోజనాలు, పడకలూ ఏర్పరచుకుని, తమ తమ సంసారాలతో అడ్డంగా కూర్చోడంతో, పోయే దోవ లేక వాళ్ళను దాటుకుంటూ, అన్యమనస్కంగా నడుస్తున్న విద్యార్థికాళ్ళకు, అప్పుడప్పుడే అడుగులెయ్యడం నేర్చుకుంటున్న ఏడాది పిల్లాడు అడ్డువచ్చి పడబోయి, పక్కనున్న వాళ్ళు పట్టుకుంటే వాళ్ళచేతుల్లో నిలవకుండా మళ్ళీ నడవబోతున్న ఆ పిల్లాడి వైపు ఆశ్చర్యంగా చూసిన విద్యార్థిని చూసి నవ్వాడు పసిపిల్లాడు...

ఆ పిల్లాడి నవ్వులో తన సమస్యకు చిన్న పరిష్కారం సూచించినట్లు కన్పించిన విద్యార్థి, స్టేషనుదాటి, రిక్షా స్టాండులో తన రిక్షా దగ్గరే నిలబడి, ఈలోపలకు వెళ్ళి అందరికంటె ముందుగా బేరాలు కుదుర్చుకుంటున్న రిక్షావాళ్ళు తనకు ఒక్కబేరమైనా కుదరనిస్తారా అని పాసింజర్స్‌వైపు ఆశగా చూస్తున్న ఓ రిక్షావాలా దగ్గరకు నడిచి వెళ్ళి రిక్షా ఎక్కి కూర్చుని, 'పోనియ్' అన్నాడు కనీసం ఎక్కడికో గూడా చెప్పకుండా...

అంతమంది రిక్షావాళ్ళను తప్పించుకుంటూ వచ్చి తన రిక్షా ఎక్కిన ఆ యువకుడి వైపు కృతజ్ఞతగా చూస్తూ రిక్షా యివతలికి తీసి, స్టేషను యార్డు దాటుతుండగా, 'ఏడకు పోవాల బాబూ?' అని అడిగాడు.

'స్టేట్ బాంక్‌కు పోనీ' ముక్తసరిగా జవాబిచ్చాడు విద్యార్థి.

'అంటే యీడ స్టేషన్దగ్గర కాడ... కొత్తగా పెట్టిండ్రు...ఆడకు పొమ్మంటారా...ఆడ పాత బాంకీ, పోలీసు గ్రౌండు కాడ బాంకికి పోనియ్యమంటారా?'

'ఒక్కడికే...అరండలుపేట బాంకికి!'

రిక్షా స్టేషను యార్డుదాటి, ఓవర్ బ్రిడ్జి దగ్గరకు వచ్చి, అటుపక్కగా తిప్పి, జనరల్ హాస్పిటల్ గేటుదగ్గర మళ్ళీ తిప్పుకొని, కాన్వెంటు హాస్పిటల్‌కు దగ్గరగా ఓవర్ బ్రిడ్జి మీదకు ఎక్కించి, సగం బ్రిడ్జిదాకా, అలాగే చేతో నడుపుకుంటూ వచ్చి, డౌన్‌లో రిక్షా ఎక్కి హైరోడ్డుమీద క్రాస్‌చేసి, అరండల్‌పేట స్టేట్‌బాంకి దగ్గర ఆపాడు రిక్షా అతడు.

అతడిచేతిలో అర్ధరూపాయి పెట్టి, లోపలకు వెళ్ళి, ఎక్స్‌ట్రాయల్ ఫారం తీసుకుని, దాన్ని పూర్తిచేసి యిచ్చి అక్కడే కూర్చున్నాడు విద్యార్థి. మొత్తానికి ఒక అరగంటలోపునే రెండువందలు అందుకున్న విద్యార్థి యివతలికి రాగానే తను భోజనం చెయ్యలేదన్న విషయం జ్ఞాపకం రాగా దగ్గర్లో వున్న హోటలుకెళ్ళి భోజనం కానిచ్చాడు... అతడి మనసులో మాత్రం యింకా ఆలోచనా గంద్రగోళం తగ్గలేదు. ఇప్పుడు తన గమ్యం ఎటు అనేది యింకా నిర్ణయించుకోలేక పోతున్నాడు ... హోటల్లోంచి యివతలికి వచ్చి పక్కషాపులో పాట్సాం కొనుక్కుంటుంటే వార పత్రిక కన్పించిం దతడికి ఆ కిళ్ళీకొట్లో ... యాధాలాపంగా పత్రిక కొని తెరిచిన విద్యార్థికి, పేజీ తియ్యగానే బుద్ధుడి మహాభి నిష్క్రమణం చిత్రం కన్పించింది ... ఇటు సకల రాజ భోగాలు, అద్వితీయ సౌందర్యరాశి యగు

విద్యార్థి

భార్య, పాలుతాగే పసికూన...అటు కంటకావృతమైన తపో మార్గము ... అయినా బుద్ధుడు అదే మార్గాన్ని ఎంచుకున్నాడు!...

ఆ పేజీ త్రిప్పాడు విద్యార్థి...

దుర్గమ పర్వతారణ్య సానువుల్లో, ఘోర తపోనిష్ఠ గరిష్ఠయైన అపర్ణాదేవి! ... తన పుట్టింటి సకల సుఖాలూ వదిలి, కుసుమ పేశలమైన శరీరాన్ని, కఠోర వ్రత నియమాలతో శుష్కింప చేసి, ఏకైక లక్ష్యంతో తపస్సు చేస్తున్న పార్వతీ దేవి చిత్రం...!

విద్యార్థి ఆ పత్రిక మూసేసి రిక్షా ఎక్కి కూర్చున్నాడు...కూర్చుని, 'మ్యునిసిపల్ ఆఫీసుకు పోనీ.' అన్నాడు...

రిక్షా పరుగులు పరుగుల మీద ఓవర్ బ్రిడ్జి దాటి, కాన్వెంట్, ఎల్. వి. ఆర్...అండ్‌సన్స్ క్లబ్, ఎ. సి. కాలేజి స్టూడెంట్స్ హాస్టల్ వగైరాలు దాటుకుంటూ హిందూ కాలేజి మీదుగా పోతోంది...హిందూ కాలేజి దగ్గరకు రాగానే వున్నట్టుండి 'యిక్కడ ఆపెయ్.' అన్నాడు విద్యార్థి...

రిక్షా దిగి వడివడిగా కాలేజి దగ్గరకు వెళ్ళి, అక్కడ యింకెవరితోనో మాట్లాడుతున్న యువకుడి దగ్గరిగా వెళ్ళి, 'సత్యం!' అన్నాడు ఒక్కసారి ప్రాణం లేచి వచ్చినట్టు, అతడి భుజాల మీద చేతు లేస్తూ...

అంతదాకా అటు తిరిగి ఎవరితోనో మాట్లాడుతున్న సత్యం, ఒక్కసారి యిటు తిరిగి, 'విద్యార్థీ!...' అంటూ ఆప్యాయంగా పలుకరించాడు...

'ఏరా బి. ఏ. పాసయ్యావుటగా ...' చిరకాల మిత్రుడ్ని చూసిన ఆనందంతో, అంతకంటే అతడు పాసయ్యాడన్న సంతోషంతోనూ ఎంతో వుత్సాహంగా అడిగాడు సత్యం...

'ఊఁ...నువ్వు కూడా పాసయ్యావని, గ్రూపులో సెకండ్‌క్లాస్ వచ్చిందని చెప్పాడే కుమార్...'

'అవున్రా ... ఇక్కడ పోస్టు గ్రాడ్యుయేట్ సెంటరు పెడుతున్నారు గదా. దానికి ఎప్లై చేశాను ... సీటు కూడా వచ్చింది 'ఎకనామిక్స్'లో...అన్నట్టు నువ్వు కూడా ఎప్లై చెయ్యక పోయ్యావా?'


'చేశాను... నాక్కూడా సీటు వచ్చింది యింగ్లీష్ లిటరేచర్‌లో.'

'నిజంగానా!... అయితే యిద్దరం మళ్ళీ యిక్కడ కలుసుకుంటామన్న మాట ...' ఎంతో సంతోషంతో విద్యార్థి భుజం మీద చెయ్యివేస్తూ, 'అన్నట్టు...యితడ్ని పరిచయం చెయ్యడం మర్చిపోయ్యాను... ఇతను నా ఫ్రెండ్ లోకనాథం...మా కాలేజీయే...నాతోబాటే చదివాడు...ఇతడికీ పి. జి. సెంటరులో ఎం. కాం. లో సీటు వచ్చింది.' అని ప్రక్కనతడ్ని విద్యార్థికి పరిచయం చేస్తూ లోకన్ వైపు తిరిగి, 'లోకన్...యితడు విద్యార్థి అని...నీకు చాలా సార్లు చెబుతుండేవాడిని ... అతడే యితడు...యిద్దరం హైస్కూల్లో కలిసి చదువుకున్నాం...మావూరు దగ్గరే వాళ్ళవూరు కూడా ... ఇద్దరం ఒక్కజట్టు, ఒక్కమాటగా వుండేవాళ్ళం...వీడు తెనాలి కాలేజీలో చేరాడు...నేను యిక్కడ యీ కాలేజీలో చేరాను.' అన్నాడు సత్యం.

'అయితే జీతం కట్టేశారా?...' లోకన్ బాబు ప్రశ్నించాడు విద్యార్థిని.

ఆ ప్రశ్నతో సమసిపోయ్యాయనుకున్న ఆలోచనలన్నీ మళ్ళీ గుర్తు వచ్చేయి విద్యార్థికి. బరువుగా నిట్టూరుస్తూ, 'లేదండి' అన్నాను.

'అయితే పద...మేం కూడా జీతం కట్టడానికే వచ్చాం .. ముగ్గురం వెళ్దాం.'



అన్నాడు చాలా వుత్సాహంగా సత్యం.

జీతం కట్టడమన్నా, కాలేజీ అన్నా ఏదో పిరికితనం, భయం ఆవహిస్తున్నాయి విద్యార్థికి... 'అయితే వెళ్ళమంటావా?' అన్నాడు చాలా నీరసంగా.

అతడి నిరుత్సాహం చూసి ఆశ్చర్యం వేసింది సత్యానికి.

'అదేమిట్రా ... లక్షణంగా పాసయి ... ఎం. ఎ. లో సీటొచ్చి...జీతం కట్టమంటే అలా వూపిరి లేనివాడిలా మాట్లాడుతున్నావ్?... అయినా యిందాకట్నుండీ చూస్తున్నా..అలా ఎలక్షన్లో డిపాజిట్ గల్లంతయిన వాడిలా ముఖం పెట్టావేంరా?'

సమాధానంగా మళ్ళీ నిట్టూర్చాడు విద్యార్థి. 'అదే భయంరా...డిపాజిట్ అయినా దక్కుతుందా..అనే అనుమానం'

'అంటే కొంపదీసి..సైడు బిజినెస్‌గా ఏ ఎలక్షన్లోనైనా నిలబడ్డారేమిటి గురూగారూ...?' చొరవగా అడిగాడు లోకన్‌బాబు.

'అబ్బే..ఆ రాజకీయ ఎలక్షన్ను గురించి కాదండీ...ఇదుగో యీ చదువు గురించే ఆలోచన..ఎం. ఎ. లో చేరడం అమ్మకసలు యిష్టమే లేదురా..అందుకని జీతం కట్టనా వద్దా అని ఆలోచిస్తున్నానురా సత్యం.' అన్నాడు సత్యంవేపు తిరిగి..

'అదేం అమ్మగారికెందుకు ఇష్టంలేదు?' ఆశ్చర్యపోతూ అడిగాడు సత్యం.

'ఆవిడ యీ చదువు ఆపేసి పెళ్ళి చేసుకోమంటోంది..'

'పెళ్ళి!!..చదువూ పూర్తికాక.. వుద్యోగమూ లేక...పెళ్ళిచేసుకుని ఏం చేస్తావురా!!..'

'ఆవిడ వుద్దేశం వేరు..నీకు మా ధనుంజయరావు మామయ్య తెలుసుగదరా సత్యం?'

'ఎవరు?..ధనం మామయ్య అనేవాడివి.. ఆయనేనా?'

'ఆఁ.. ఆయనే.. ఆయనకో పుత్రికారత్నం ఏడ్చిందిలే..ఆవిడగార్ని కట్టుకొమ్మని..' కసిగా అన్నాడు విద్యార్థి..

'ఊఁ.. కట్టుకోవా?..'

'మా మామయ్యకో రైసుమిల్లుందిరా. కొడుకు చిన్నవాడు..అందుకని నమ్మకంగా ఆ మిల్లు మానేజి చేసేవాళ్ళు కావాలని ఆయన అభిలాష.. ఆ విధంగా వుద్యోగం వెదకనూడా తప్పుతుంది గదా..అని మా అమ్మ వుద్దేశం..అయినా నా ఖర్మరా.. ఈ ఏడ్మిషన్సు కార్డు, ఆయన దగ్గర నుంచీ వుత్తరం రెండూ ఒక్కరోజునే వచ్చాయి...'

'మామయ్య ఏమని రాశాడు వుత్తరంలో?'

'అదే ... రెండు మూడు రోజుల్లో వచ్చి అన్నీ మాట్లాడుకుని వెళితే, శ్రావణ మాసంలో ముహూర్తాలు పెట్టుకోవచ్చు అని రాశాడు, ఆయనకు తీరికలేదుట !... అమ్మను గానీ...నన్నుగానీ...వచ్చి మాట్లాడి పొమ్మని రాశాడు. . .'

ఇంతలో లోకన్‌బాబు కల్పించుకుని, 'అదీ,.. అలా చెప్పండి! కాంతా కనకాలు రెండూ కాళ్ళదగ్గరకొస్తున్నాయి కాబట్టి అమ్మగారు అంతగా చెప్పారు. గురూగారూ నేనయితే...యీ సరికి ఆ మునలాయన్ను.. ఆ ధనంజయుడుగార్ని గుప్పిటిలో పెట్టుకుని, ఆ మిల్లు మొత్తాన్నీ నెత్తిమీద త్రిప్పక పొయ్యేనా ... ఏమిటండీ మీరింకా ఆలోచిస్తున్నారు! ... వదిలెయ్యండి వెధవ చదువు...కష్టంలేకుండా డబ్బు వస్తే... ఎవడండీ..కాలదన్నుకునేది?...లక్షణంగా ఆ మిల్లు చేజిక్కించుకుని...మెల్లిగా ఏ ప్రెసిడెంటో అయ్యి...ఛాన్సు తగిలితే... ఏ ఎమ్. ఎల్. ఎ. గానో సంపాయించారంటే...యీ గ్రాడ్యుయేట్లు మీ చుట్టూ గిరికీలు

విద్యార్థి

కొడుతూ తిరగరటండి...' అన్నాడు.

విద్యార్థి బిక్కచచ్చిపోయ్యాడు. నిజంగానే యింత ఉజ్జ్వలమైన భవిష్యత్తు ఏమిస్తుంటే తను కాలదన్నుకుంటున్నాడా? చదువుకొని పైకి రావాలనే తన అభిలాష... మాస్టర్సు డిగ్రీ తెచ్చుకోవాలనే తన చిరకాల వాంఛ అమ్మ అన్నట్లు కేవలం... మూర్ఖత్వమేనా?...తను పొరపాటు చేస్తున్నాడా!...ఇంతదాకా చేసుకున్న నిశ్చయాలు కూడా ఒక్కసారి దూదిపింజలా ఎగిరిపోయి, అతడి మనసు మరీ బేజారెత్తిపోయింది...

ఇంతలో సత్యం కలుగజేసుకున్నాడు ...

'అరేయ్ లోకన్ ... నువ్వీ పాముల— నిచ్చెన్ల సలహాలు మానెయ్. పెళ్ళి చేసుకుని పెళ్ళాం పెట్టే కూడు తింటూ, మామగారి దయాదాక్షిణ్యాల మీద ఆధారపడుతూ పడుండమనా సలహా యిస్తున్నావ్ వాడికి?'

'బాగుంది...బ్రతక నేర్చిన వాడు చేసే పనే అని. ఏం తప్పేముంది.

బ్రతకనేర్చినవాడు చేసే పనులు కావు. ... నేయడం కృషి మీద బ్రతకడం ఎలాగో చేసేగాని వాడు చేసేపనులవి. బ్రతకడమంటే — జేబులు కొట్టో, మాటలిచ్చో, లోకం నెత్తిన చేతులు పెట్టో డబ్బు సంపాదించడం కాదురా లోకన్...బ్రతుక్కూడా ఒక అర్థంవుంది. అరేయ్ విద్యార్థి వాడి మాటల్లో నీకేంగాని...చేరాలనుకున్న వాడిని ఎలాగో చేరు...చదవాలనుకున్న వాడిని చదువు ... ఎలాగో సీటుకూడా వచ్చింది కాబట్టి జారవిడుచుకోడం ఎందుకు? ... కావాలంటే అప్పుడే పెళ్ళిచేసుకోవచ్చు... ఏం... మీ మామయ్య మాత్రం...అల్లుడు పోస్టుగ్రాడ్యుయేట్ అవుతానంటె వద్దంటాడా?' అన్నాడు సత్యం.

'మా మామయ్య సంగతి నీకు తెలియందేముంది. ఆయనకు కావలసింది ... అల్లుడు పోస్టుగ్రాడ్యుయేట్ అవడం ... అల్లుడి అభీష్టాలు తీరడం కాదు. ఆయనకు కావలసింది ఆయన అభీష్టాలు, ఆయన ప్రయోజనాలూ తీరడమే ... నాక్కూడా చదవాలని చాలా పట్టుదలగా వున్నమాట నిజమే కాని, అమ్మ అనడం... నా జాతకంలో...పై చదువులు చదివే గీత లేదంటోందిరా... చాలామంది జ్యోతిష్కులు అలాగే చెప్పారుట...', చాలా మెల్లిగా చెప్పాడు విద్యార్థి...

'ఎందుకొచ్చిన బెడద విద్యార్థిగారూ... సుఖానున్న ప్రాణం దుఃఖాన పెట్టుకోడం. గీతలో లేందే గిల్లుకున్నా రాదట... ఆ భగవంతుడు మీకు హాయిగా సుఖపడమని రాసి పెట్టాడు ... కష్టాల్నికోరి తెచ్చుకోడం ఎందుకండీ?' అన్నాడు లోకన్ బాబు.

'వాట్ నాన్సెన్స్ యు ఆర్ స్పీకింగ్ లోకన్! ... జాతకంలో లేదని మన అభిలాషల్నీ ఆశయాల్నీ మానుకుంటామా?... జాతక ప్రభావం వుంటే వుంటుందేమో గానీ ... దానికంటె మన సంకల్పబలం ప్రభావం చాలా వుంటుంది...మన జాతకం మన అభీష్టాన్నిబట్టి మారాలి ... మన దీక్షనుబట్టి మారాలి ... మన దృఢసంకల్పాన్నిబట్టి మారాలి ... మారుతుంది కూడా ... అంతేగానీ జాతకాన్నిబట్టి మన అభీష్టాల్ని మార్చుకోడం యిన్సల్ట్!' ఎన్నడూ లేంది సత్యం చాలా ఆవేశంగా మాట్లాడాడు.

కాస్సేపటికి తమాయించుకుని, రిస్టువాచ్ వైపు చూసుకుంటూ, 'లోకన్... చాలా టైమయిందిరా ... మనం కాలేజికి వెళ్ళడం మంచిది ... బస్సుకూడా వచ్చేవేళయింది' అంటూ విద్యార్థివైపు తిరిగి, 'నువ్వూ...డబ్బు పట్టుకు వచ్చావా?' అని అడిగాడు...

'ఊఁ'

'అయితే...వచ్చేట్లయితే రా...మేం కాలేజికి వెళ్తున్నాం అంటూ బయలుదేరాడు సత్యం.

అతడి వెనకాలే బయలుదేరాడు లోకన్...

కాస్సేపు తటపటాయించాడు విద్యార్థి...

'పోనీ మీ మామయ్యతో మాట్లాడి ఆయన ఒప్పుకుంటేనే జీతం కట్టండి' అన్నాడు లోకన్ బాబు

ఆ మాటతో విద్యార్థి ముఖం కొంచెంగా విరుపెక్కింది ... వెంటనే వాళ్ళ వెనకాల బయలుదేరుతూ, 'పదండి. నేనూ వస్తాను' అన్నాడు...

ఆ ముగ్గురూ మ్యునిసిపల్ ఆఫీసు సెంటరు దగ్గరకు చేరుకున్నారు.

పట్టాభిపురంనుండి లయోలా పబ్లిక్ స్కూల్‌కి వెళ్ళే సిటీబస్ మ్యునిసిపల్ ఆఫీసు సెంటరు దగ్గర ఆగుతుంది. ముగ్గురూ అక్కడికి చేరుకునేసరికి బస్సు వచ్చి వున్నది ... అప్పటికే పెరుగుతట్టల వాళ్ళు ఒకళ్ళను ఒకళ్ళు తోసుకుంటూ ఎక్కేశారు. వాళ్ళతో పడి నెట్టుకొని ఎక్కలేరు కాబట్టి సత్యం, లోకన్, విద్యార్థి ముగ్గురూ కాసేపు ఆగారు. ఆ తర్వాత ఎలాగో ఎక్కగలిగారు. బస్సులో రద్దీ ఎక్కువగా వుండడంతో ముగ్గురికీ నిలబడ్డానికి మాత్రమే చోటు దొరికింది.


బస్సు మార్కెట్ పక్కనుండి ఐ. ఎల్. టి. డి. కంపెనీ మీదుగా యిన్‌స్పెక్షను బంగళాదగ్గర వచ్చి ఆగి, మళ్ళీ మిరపకాయల యార్డు దాటి, అంకిరెడ్డిపాలెం, నల్లపాడు దగ్గరికి వచ్చింది. నల్లపాడులో చాలామంది పెరుగు అమ్మేవాళ్ళు వాళ్ళూ దిగిపోవడంతో బస్సు యించుమించు ఖాళీ అయింది. ముగ్గురూ కూర్చున్నారు. సిటీ బస్సు నల్లపాడు దాటాక రోడ్డు మలుపు తిరిగింది.

సాగుతున్న బస్సులోంచి చూస్తే, ఎదురుగా భూమాతకు పాపిడిలా నున్నగా వుంది సిమెంటురోడ్డు. విద్యార్థి రెప్పవెయ్యకుండా అలాగే చూస్తున్నాడు. కానీ, కొంచెం దూరం పొయ్యేసరికి ఆ సిమెంటురోడ్డుకు ఒక పెద్దకొండ అడ్డంగా వుంది. విద్యార్థి ఆశ్చర్యపోయ్యాడు ఈ బస్సు ఎక్కడదాకా వెడుతుందో బాబోయ్ అనుకున్నాడు.

ఆ రోడ్డును, దాని కడ్డంగావున్న ఆ కొండనూ చూస్తే మానవ ప్రయత్నాలకు అడ్డు నిల్చిన విధిలా అనిపించిందతడికి. దాని కిరువైపులా కొండలబారులు, మనుష్యుల్ని [illegible] బంధం పట్టాయేమో అనిపిస్తోంది.

దాన్ని చూడగానే విద్యార్థి తలపక్కకు తిప్పుకున్నాడు. రోడ్డు పక్కల అప్పుడే 'సాగర్' ఆయకట్టు క్రింద సాగుచేస్తున్న భూముల్లో నాట్లు పడుతున్నాయి. విద్యార్థి మళ్ళీ ఆలోచనలో పడిపోయాడు. ఇంతలో కాలేజి వచ్చింది. సత్యం, లోకన్‌తో బాటు విద్యార్థి కూడా దిగాడు.

(ఇంకా ఉంది)



రంగపతి రైల్వేప్లాట్‌ఫారం మీదకు వచ్చేసరికి సరిగ్గా రైలు రావడానికి ఒక అరగంట టైముంది. రైలు తప్పిపోకుండా వుండేందుకూ, రైల్లో తనకు అనుకూలంగా కూచోటానికి సీటు దొరికేందుకూ తన ప్రయత్నంగా అలా ముందే వచ్చి కూచున్నాడు. అయితే రైలు ఎప్పుడొచ్చినా ఆలస్యంగా మాత్రమే వస్తుందనీ, మహావస్తే సరయిన టైముకే వస్తుంది గాని అంతకంటె ముందు మాత్రం రాదనీ రంగపతికి తెలుసు. మరి తెలిసి గూడా అంత ముందు ఎందుకొచ్చాడన్నది ప్రశ్న! అది రంగపతి వ్యక్తిత్వానికి సంబంధించిన విషయం. తనకు తానుగా తనకోసం నిర్ణయించుకున్న కొన్ని మూల సూత్రాలు అమలు జరపడంలో అదొక భాగం. రైలు టైముకు వచ్చినా ఆలస్యంగా వచ్చినా అది రైలుకు సంబంధించిన విషయం. తనమటుకు తను ముందుగా రావటం తన బాధ్యత. నిజానికి ఏపని చెయ్యాల్సి వచ్చినా ఒక పథకం అవసరం. ఈ పథకం అనేది 'రైలుకు రావడం'లాటి సాధారణమైన పనులు చేయడానికే కాదు. అలాటి చిన్న చిన్న పనుల దగ్గర నుంచి జీవితాలు బాగుచేసుకోవడం వరకూ అవసరమే! ఈ విషయాన్ని గురించి ఇప్పటికి ఎంత మందితోటో తర్కించాడు రంగపతి. ఇంతవరకూ ఎన్నడూ ఈ విషయం మీద మాత్రం తను ఆవగింజంత గూడా రాజీపడలేదు ఎవరితోనూ.

అలాటి పథకమే లేకపోతే ఈనాడు మధు ఇంత స్థితిలో వుండేవాడే కాదు. ఆ కరణంగారి కొడుకులా ఎందుకూ పనికి రాకుండా పోయేవాడే! మధును తల్చుకున్నప్పుడల్లా రంగపతి హృదయం ఒక రక

మయిన గర్వంతో నిండుతుంది.

మధు తన చెల్లెలి కొడుకు. ఆమె పోతూ పోతూ మధును రంగపతి చేతిలో పెట్టింది. రంగపతి మధును అడ్డాలలో పసివాడినిగా చేరదీసి పెంచి పెద్దచేసి చదివించి ఎం.ఎ. పూర్తిచేయించాడు. పట్నంలో మంచి వుద్యోగం సంపాదించుకునేలా చేశాడు. అయితే తనకు మగ సంతతి లేకపోవడం మధు మీద అంత శ్రద్ధ చూపించటానికి ఒక కారణమైతే కావచ్చు. ఏదయినా రంగపతి మధును ప్రయోజకుని చేశాడు. తన చెల్లెలుపోయే నాటికి వున్న మధు ఆస్తిని తన ఆస్తితో పాటు రెండు రెట్లు చేశాడు. ఇక తన ఒక్కగా నొక్క కూతురు పద్మను మధుకిచ్చి మూడుముళ్ళువేయిస్తే తన బరువు బాధ్యతలు తీరినట్లే. రానున్న మాఘమాసంలో మంచి ముహూర్తాలున్నాయి. మధు చేత ఒక నెలరోజులు శలవు పెట్టించాలి. పెళ్ళికి కావలసిన చీరసారెలు పట్నంనుంచి కొనితేవాలి! ఇవి ముఖ్యంగా రంగపతికి పట్నంలో వున్న పనులు.

రంగపతిస్టేషనుకు వచ్చినప్పుడు ప్లాట్ ఫారం దాదాపు నిర్మానుష్యంగా వుంది. దూరంగా టీకొట్టువాడు రైలు బొగ్గు కుంపటి కిరసనాలుపోసి అంటిస్తున్నాడు. పుస్తకాలమ్మే దుకాణంలో అమ్మకందారు కొట్టు తనదికానట్టు ఒక ఇంగ్లీషు నవల పుచ్చుకుని అందులో పూర్తిగా మునిగి పోయాడు. రైల్వేపోర్టర్లు ఓ పదిమంది ప్లాట్ఫారం మధ్యలో కూచుని ఏదో ఆటయి వుండాలి—ఆడుతున్నారు. పక్క ప్లాట్ ఫారంలోనూ ఆ పై ప్లాట్ఫారంలోనూ జనం సందడిగానే వున్నారు. పోర్టర్లు సామాన్లు మోస్తున్నారు. మరి ఇక్కడ వీరిలా కులాసాగా కాలక్షేపం ఎందుకు చేస్తున్నారో రంగపతికి అర్థంకాలేదు. పోర్టర్లలోనూ ఏదో కట్టు వుండివుంటుంది. వుండితీరాలి! ఒకడి ప్లాట్ఫారంమీదకు మరోడు పోగూడదనో, ఒకడి టైములో మరోకడు పనిచెయ్యగూడదనో...

టీకొట్టు తాలూకు కుంపటి బాగా అంటుకుంది. దానిమీద టీ కాస్తున్నారు. తినేవస్తువు లేవో తీగ అల్మిక బుట్టలకింద అమరుస్తున్నాడు. రైలు రావటానికి మరో పదిహేనునిమిషాలుంది. రంగపతి ఒక సిమెంటు బల్లమీద తన చేతిసంచి పక్కన పెట్టుకుని కూచున్నాడు. పక్క జేబులోంచి గడియారం తీసి చూసుకున్నాడు. నెమ్మదిగా కదులుతూంది. తను అనవసరంగా మరీ ముందు వచ్చాడేమోననిపించింది రంగపతికి. అలా అనిపించడం తన తత్వానికి పడదు. వెంటనే తేరుకున్నాడు. ఏమిటో ఈజనం! ఆఖరినిముషందాకా మీనమేషాలు లెక్కపెడుతూ కూచుని చివరికి హడావిడిలో ఖంగారుపడి పడుతూ లేస్తూ పరుగులు తీసి పని పాడుచేసుకోవడం తప్పించి ముందుగానే మేలుకుని జాగర్తపడడం వీళ్ళకు అలవాటు లేదు. తను ఎంతమందిని చూడలేదు రైలు అందలేదంటూ తిరిగి వచ్చినవాళ్ళను

'ఏమండోయ్ రంగపతిగారూ! అబ్బాయిని చూడడానికా ప్రయాణం కట్టారు' పలకరించాడు పద్మనాభం.

'మరే!...చూసి చాలా రోజులైందని బయల్దేరా! అది సరే మీరేమిటి ఇలా వచ్చారు' పక్కకు జరిగి పద్మనాభానికి కూచునేందుకు చోటు చూపిస్తూ అన్నాడు రంగపతి.

'ఆ! ఏంలేదండి! మా మూడోఅమ్మాయి వస్తానని వుత్తరం రాసింది. ఎదిగిన పిల్లలున్నారనేగాని అక్కరకు వుపయోగపడేందుకు ఒక్కడూ చేతికందడు. అమ్మాయిని తీసుకెళ్ళటానికి నేనే వచ్చా!'

'అల్లుడు రావటల్లేదా!' అడిగాడు రంగపతి.

'శలవు దొరకలేదట. అమ్మాయిని పంపుతున్నట్టు వుత్తరం రాశాడు.'

'అదేమిటండి! పెళ్ళయిన తర్వాత మొదటి పండుగ గదా! అతగాడూ వస్తే ముచ్చటగా వుండేదిగా!...'

'ఏం చేస్తాం చెప్పండి!...ఇంకా నయం. అమ్మాయినయినా పంపుతున్నాడు. అదే పదివేలు...' అన్నాడు పద్మనాభం నిస్పృహలోనే కొంత తృప్తిని వ్యక్తంచేస్తూ. రంగపతికి జాలేసింది...సర్ది చెప్పుకున్నాడు. ఎవరి అదృష్టం వారిది. తనకలాంటి బాధలుండవు. మధు తన మేనల్లుడు. కాబోయే అల్లుడు. అంతకుమించి తన చేతులమీద పెరిగినవాడు. ఇద్దరిని చిలకా గోరింకల్లా చూసుకుంటూ తనూ వాళ్ళదగ్గ రేవుండి శేష జీవితం గడుపుకోవచ్చు.

'సరే! అమ్మాయి వివాహం ఎప్పుడు చేస్తారండి! అబ్బాయి చదువు పూర్తయి వుద్యోగంలోకూడా చేరాడు గదా!...'

'వస్తున్న మాఘమాసంలో చెయ్యాలని సంకల్పం. అసలు నా ఈ ప్రయాణంగూడా అందుకే! చూశాముగా... వుద్యోగాల్లో వున్న వాళ్ళకు శలవుదొరకటం ఎంత కష్టమో! అందుకే ముందుగానే మేల్కొని అబ్బాయి చేత శలవుపెట్టిద్దామని...'

మధ్యలోనే అందుకున్నాడు పద్మనాభం!

'మీకేమండి అదృష్టవంతులు. ఏకష్టం లేకుండానే బంగారు పిచ్చికలాంటి అల్లుడిని సంపాదించారు...' అన్నాడు రంగపతి అదృష్టానికి నిజంగానే సంబరపడుతూ.

పద్మనాభం అలా నిరాడంబరంగా తన అదృష్టాన్ని మెచ్చుకుంటుంటే రంగపతికి మనసంతా సంతోషంతో నిండింది. రైలు వచ్చే టైమయినట్టుంది. గంట కొట్టారు.

'వస్తానండి. టైమయినట్టుంది...'

హైదరాబాదునుంచి వచ్చే రైలూ, హైదరాబాదు వెళ్ళే రైలూ స్టేషనుకు ఒకేసారి రావాలి. పద్మనాభం హైదరాబాదునుంచి వచ్చే రైలుకోసం ఓవర్ బ్రిడ్జి మీదగా అవతలి ప్లాట్ఫారంమీదకు వెళ్ళాడు. రంగపతి ఎక్కవలసింది హైదరాబాద్ వెళ్ళే రైలు.

సంచి చేతిలోకి తీసుకుని నిల్చున్నాడు రంగపతి.

పద్మనాభం మంచివాడు. లోపలొకటి బైటకొకటి పెట్టుకునే రకంకాదు. అందుకే తనకు పద్మనాభమంటే అభిమానం. అందరూ ఇతనిలా వుండరు. కళ్ళతో నవ్వుతూ నొసటితో వెక్కిరిస్తారు. ఆ కోవకు చెందినవాడే ప్లీడరు గుమస్తా ఆంజనేయశర్మ. చేస్తున్న వృత్తికి సరిగ్గా సరిపోయింది అతని బుద్ధిగూడా. మధు ఎం. ఏ. చదివి ప్రయోజకుడౌతున్నాడంటే శర్మ కళ్ళలో నిప్పులు పోసుకున్నాడు. కోర్టుపనిమీద ప్రతినెలా కనీసం రెండు సార్లయినా హైదరాబాదు పోయి వస్తుంటాడు శర్మ. అలా వెళ్ళి వచ్చిన ప్రతీ సారీ మధును గురించి ఏదో ఒకటి చెప్తూనే వుండేవాడు. స్నేహితుల్తో కలిసి సిగరెట్లు తాగుతున్నాడనో, గుర్రప్పందాల దగ్గర డబ్బంతా తగలేస్తున్నాడనో, క్లబ్బుల్లో తాగి తందనాలాడుతున్నాడనో! మొదట్లో శర్మ మాటలకు

మనమే కలతపడ్డ మాట నిజమే. అందుకే అనంతట తనే హైదరాబాదు ప్రయాణం కట్టి హాస్టలుకు వెళ్ళి మరీ చూసి వచ్చాడు. తనకు తెలిసిన వాళ్ళను మధు ప్రవర్తన గురించి అడిగి తెలుసుకుని శర్మ చెబుతున్న వాటిల్లో సత్యం లేదని నిశ్చయించుకు వచ్చాడు. అన్నిటికీ మించి మధు ఫస్టు క్లాసులో ప్యాసయి యూనివర్సిటీ మొత్తం మీద మార్కులు తెచ్చుకోవడంతో అసలు నిజం తనకు తెలిసిపోయింది. మధు బాగు పడుతుండడం చూసి శర్మ ఎంత అక్కసు పడుతున్నాడో తనకు అర్థమయింది.

నిజానికి వయసులో చిన్న వాడూ, పట్నంలో చదువుతున్నవాడూ ఒకసారి సరదాగా స్నేహితులతో సిగిరెట్టు కాల్చడమూ, ఎప్పుడయినా ఓసారి క్లబ్బుకు పోవడమూ, ప్రతి ఏడాదీ జరిగే గుర్రప్పందాలు సరదాగా ఓసారి చూడడమూ ఏమంత క్షమించరాని నేరాలని తను అనుకోడు. అక్కసు కాకపోతే నిజానికి శర్మకెందుకు! ఏమిటో ఈ మనుష్యులు! నిన్నటికి నిన్న కూడా శర్మ మధు గురించి తాజాగా చూసిన సంగతులు ఓ అరగంట వర్ణించాడు. అయినా తను పట్టించుకోలేదు.

ప్లాట్‌ఫారం మీద మరోసారి గంట మోగింది. రంగపతి చూస్తుండగానే ప్లాట్‌ఫారం జనంతో నిండిపోయింది. ఇలా చివరి క్షణంలో హడావిడి పడడం ఈ మనుష


కాషన్


లకు బాగా అలవాటయిపోయింది. మరో కొద్ది సేపట్లో రైలు వస్తుంది. ఆ పొడుగాటి ప్లాట్‌ఫారం మీద రైలు సుమారుగా ఎక్కడ ఆగుతుంది, ఆగితే అందులో తను ఎక్కాల్సిన ఫస్టుక్లాసు పెట్టెలు ఎక్కడుంటాయి, తను ఎక్కడ నుంచుంటే రైలు ఎక్కడం సులువవుతుంది ... ఇలా రక రకాల విషయాల గురించి రంగపతిలో ఆలోచన సాగుతూంది. అంతలో ఏదో కోలాహలం. కలకలం. రంగపతి తేరుకుని చూశాడు. ఓ ఇరవై మంది ఆడపిల్లలు ... పిక్నిక్‌కి బయల్దేరి వుంటారు. ఒకరినొకరు తోసుకుంటూ, ప్లాట్‌ఫారం మీది జనాన్ని తోసుకుంటూ, అల్లరిచేస్తూ, టైమైందని ఆదుర్దాపడుతూ పరిగెత్తుకుంటూ వస్తున్నారు. ఒక పంజాబీ డ్రస్సులో వున్న పిల్ల చేతిలోంచి ఫ్లాస్కు ధన్‌మని కిందపడి పోయింది. మూత వూడిపోయింది. లోపలున్న కాఫీ అంతా క్షణంలో నేలమీద పరుచుకు పోయింది. ఫ్లాస్కు లోపలి గాజుగొట్టం తాలూకు ముక్కలు కాఫీతో కలిసి మెరవడం మొదలు పెట్టాయి. ఫ్లాస్కు పడిపోగానే ఒక్క కేక పెట్టి ముందుకు పడబోయి నిలదొక్కుకుంది ఆ పంజాబీ డ్రస్సు పిల్ల. వెనకనే వస్తున్న మరో ఇంగ్లీషు డ్రస్సు పిల్ల బెత్తింగుతో పాటే ముందుకు పడిపోయింది. ఆ హడావిడిలో ఆ వెనకే వస్తున్న మరో తెలుగు డ్రస్సు అమ్మాయి చేతిలోని లెదరు సూట్‌కేసును కిందపడేసుకుంది. ఒక్క క్షణంలో ప్లాట్‌ఫారం యుద్ధం ముగిసిన యుద్ధరంగంలా తయారయింది. పాపమా పిల్లలు కిందపడ్డ సామాన్లు పైకి తీసుకునే లోపలే రైలు వచ్చేసింది.

ఇదంతా చూస్తున్న రంగపతికి మహా సరదాగావుంది... 'అంతేకావాలి!...!' రంగపతి తన ఫస్టుక్లాస్ పెట్టె కోసం చూసుకోవడంలో మునిగిపోయాడు. అంతవరకు ప్లాట్‌ఫారంమీద గుంపులు గుంపులుగావున్న జనం రైలు ఆగీ, ఆగకముందే ఒక్కసారిగా దండయాత్ర ప్రారంభించారు. ఇలాంటి సంఘటనలు ఇప్పటికి రంగపతి కొన్నివందల సార్లు చూశాడు. ఎన్నిసార్లు చూసినా అతనికి ఆ సంఘటన ఎప్పుడూ ఒకేమాదిరిగా కనిపిస్తుంది. జనంలో రైలు తొందరగా ఎక్కాలన్న తొందర తప్పించి ఎలా ఎక్కితే బాగుంటుంది, సాధారణంగా ఏ పెట్టెలు ఖాళీగా వుంటాయి అన్న ఆలోచనే వుండదు. తను చూసిన ప్రతిసారీ రైలు మొదటి పెట్టె, చివరిపెట్టె ఖాళీగానే వుండేవి. ఇప్పుడూ అంతే. అది ఈ జనం గమనించరు. ఎదురుగావున్న మధ్యపెట్టెలకోసం ఎగబడతారు, తోసుకుంటారు. తన్నుకుంటారు. అంతేగాని చివరి పెట్టెలు ఖాళీగా వుంటాయని వాళ్ళకు తోచదు. అలా తోచడానికి ఏమంత తెలివితేటలు అవసరం లేదు. ఏమిటో ఈ మనుష్యులు.

రంగపతి ఎగబడుతున్న జనాన్ని చూసి ఓసారి సన్నగా నవ్వుకుని దాదాపు ఖాళీగా వున్న చివరిపెట్టె ఎక్కాడు... మామూలే. అక్కడ ఎక్కువ రద్దీ లేదు. పెట్టెలో ఒడిగా వున్న సింగిల్ సీటుమీద కూచున్నాడు. సంచిగూడా తను కూచున్న సీటు మీదే ఒకమూలగా పెట్టుకున్నాడు ... తనకు సీటు దొరికింది. ఒక గొడవ వదిలిపోయింది. తాపీగా వూపిరి పీల్చుకుని కిటికీలోంచి ప్లాట్‌ఫారంమీదకు చూశాడు రంగపతి.

ఇంకా తలుపులదగ్గర మూగిన జనం లోపలపడే ప్రయత్నంలో వున్నారు. అందరికీ తొందరే! ప్రతివాడూ తనే ముందెక్కాలి.




ఆ చక్కని,
పరిశుభ్రమైన తెల్లదనానికి
ఓ ఓ బి
నీలి
OOB
BLUE
BEST ULTRAMARINE
MADE IN INDIA BY
ULTRAMARINE & PIGMENTS LTD.
AMBATTUR MADRAS-53
ఓ.ఓ.బి నీలి నీటిలో అతి సులభంగా, పూర్తిగా కరుగుతుంది. తెల్లటి దుస్తులకి సమమైన మంచులాంటి తెల్లదనాన్నిస్తుంది. మీ చొక్కాలకు, చీరలకు, దుప్పట్లకు మరియు ఇతర బట్టలకు అధికమైన తెల్లదనాన్నివ్వడానికి ఇదే అతి పొదుపైన పద్ధతి. నీలపు మరకలుండవు. పసుపు రంగుగా మారదు.
ఓ ఓ బి నీలి భారతదేశంలోకెల్లా పెద్దదైన, ఆధునికమైన ఫ్యాక్టరీలో పశ్చిమ జర్మనీవారి సహకారంతో తయారుచేయబడుతున్నది.
తయారుచేయువారు:
అల్ట్రామెరైన్ పిగ్మెంట్స్
లిమిటెడ్ అంబత్తూరు, మద్రాసు-53
UPL/650

క్రాషన్

అంతకంటే మరొకరేవరూ తనకన్న ముందెక్కకుండా చూడాలి. ఏం మనుషులో! ...క్రమశిక్షణలేని మనుషులు.

రంగపతికి ఈ కాలపు జనసమూహాన్ని చూస్తే ఒక రకమయిన చులకన... అలా అనడంకన్నా జాలి అనడం సమంజసం. మనుషులకు సరయిన ఆలోచనా విధానం లేదు. సరయిన క్రమశిక్షణ లేదు. తనలా చక్కగా ఆలోచించి పనులు చెయ్యడం ఈ జనానికి చేతకాదు. ప్రజలిలా గొర్రెల మందలా ఆలోచనలేకుండా పోతున్నారు. ఈ పోవడమన్నది కేవలం రైలు ఎక్కడం లాటి చిన్న చిన్న విషయాలలో కాదు. జీవితాలు చక్కబెట్టుకోవడం దగ్గర్నుంచి అంతే! తనలాగ క్రమబద్ధంగా జీవిత విధానాన్ని దిద్దుకోకపోబట్టే కదా ఆ కరణంగారి కొడుకులు అలా తయారయింది, తన శిక్షణలో పెరిగిన మధు తనమాట మీరగలడా తన ఇంట్లో పెరిగిన పద్మ తన ఎదుట తలెత్తి సమాధానం చెప్పగలదా!

రంగపతిలో ఎప్పుడో తలెత్తిన ఈ రకమయిన ఆలోచన అతనితోపాటే పెరుగుతూ అతన్ని అతనికి తెలీకుండానే మామూలు మనుషులకు దూరంగా తీసుకుపోయింది. పోతూంది. సమాజం ఒక మహాప్రవాహమనీ, దానికున్న శక్తి అపారమయిందనీ, కొంత సంఘంతో రాజీపడుతూ దాని మార్గంలోని లాజిక్‌ను సానుభూతితో అర్థం చేసుకుంటూ సహజీవనం చెయ్యడం ఒకరకంగా తన విధి అని రంగపతికి ఎన్నడూ అనిపించలేదు. ఎంతసేపూ రంగపతికి కనిపించేదాన్ని తన కంటితో చూడడమూ తన మెదడుతో అన్వయించుకోవడమే తెలుసుగాని అది అలా కనిపించడంలోని వాస్తవమైన సహజత్వాన్ని చూడడం తెలీదు.

హైదరాబాదునుంచి రావాల్సిన రైలు ఇంకా వచ్చినట్టులేదు. అవతలి ప్లాట్‌ఫారం మీద పద్మనాభం తారట్లాడుతున్నాడు. పద్మనాభాన్ని చూడగానే రంగపతికి ఆంజనేయశర్మ గుర్తుకు వచ్చాడు. అతనికి మధు అంటే అంత గిట్టకపోవడం నిందుకో రంగపతికి అర్థంకాదు. నిన్నటికి నిన్న హైదరాబాదునుంచి తిరిగివచ్చి మధును గురించి అతను చెప్పిన మాటలు తల్చుకుంటే రంగపతికి వొళ్లంతా సలసల కాగిపోతోంది. మధు ఎవరో అమ్మాయితో రిక్షా దిగి సినిమాకి పోతున్నట్టు. తను కళ్లారా చూశాట్ట. తన సత్యారం కళ్లతో ఎవర్ని చూశాడో! గిట్టని [illegible] లు చెప్ప దలుచుకున్నవాడికి అసలు ఏమీ చూడకపోయినా చెప్పగలడు. మధు గురించి తనకు బాగా తెలుసుగనుకే ఆ మాటలు అంత పట్టించుకోలేదు. శర్మ చెప్పింది రంగపతి నమ్మలేదు. మధును తను పెంచాడు. ఒక క్రమశిక్షణలో పెంచాడు. ఒక పద్ధతి ప్రకారం ఒక పథకం ప్రకారం పెంచాడు. మధు అలాటిపని చెయ్యడు. చెయ్యకూడదు. చెయ్యలేడు. అది తన విశ్వాసం. తనమీద తనకున్న గట్టినమ్మకం!

శర్మ మీద వచ్చిన ఆవేశాన్ని అదుపులోకి తెచ్చుకుని కిటికీలోంచి ప్లాట్‌ఫారం మీదకు చూశాడు. ఎక్కేజనం ఇంకా ఎక్కుతూనే వున్నారు. అందరికీ తొందరే! ఏదయినా అలా తలుపులదగ్గర కీచులాడుకునే జనాన్ని చూడడం సరదాగానే వుంటుంది రంగపతికి. పాపం ఎవరో ఆసామి ఒకచేతో గొడుగూ మరోచేతో సంచిపోటీ గుంపును తోసుకుంటూ లోపలకు ఎక్కడానికి ధర్మయుద్ధం చేస్తున్నాడు దూరంగా—చూడడానికి అచ్చు తనలాగే వున్నాడు అతను కూడా! కాని ఎంతో తేడా!...రంగపతి అతనివంకే జాలిగా చూస్తున్నాడు...అసలే ఇబ్బంది పడుతున్న అతగాడికి మరొక ఇబ్బంది ఎదురయింది... వెనకనుంచి కోలాహలం! కలకలం!...ఆడ గుంపు. ఇంకా ఎక్కనే లేదన్న మాట!

పైకెక్కే ప్రయత్నంలో ఎవరికి వారికే వెనక్కి తిరిగిచూసే సమయం లేదు. అలా చూస్తే రైలు పెట్టె తలుపు నుంచి మరి రెండడుగులు దూరమై పోతామని భయం...ఎవరి గోడవ వారిది.

ఆడపిల్లల గుంపు పాపమూ ఆసామి వునికిని గుర్తించినట్టే లేదు. అతన్ని ఒక్క తోపు తోశారు. అతనితోపాటు ఆ తోపుకు మరో ఇద్దరు తూలిపడిపోయారు. ఆ గుంపులో ఒకపిల్ల ముందుకు పోయే ప్రయత్నంలో అతగాని పైనుండు లాగి

చిట్కాలు

పాలమీగడలో మున్నపుతేటనీరు కలిపి గుడ్డమీద వేసి ప్రేలికి చుట్టుతూ ఉంటే గోరుచుట్టు తగ్గుతుంది.

ఒకచుక్క ఆముదాన్ని కాసింత పాలమీగడలో రంగరిస్తే వెన్నపూసలా తయారవుతుంది. దీన్ని గోరుచుట్టుపై పూస్తుంటే నయమవుతుంది.

లావు తగ్గడానికి చాలామంది ఉపాయాల కోసం వెతుకుతూంటారు. రెండు టీస్పూనుల తేనె ఒక గ్లాసుడు మంచినీళ్లల్లో కలిపి ప్రతిరోజూ ఉదయాన్నే పుచ్చుకుంటూ ఉంటే లావు తగ్గుతుంది.

తేనె ఎన్నోరకాలుగా ఉపయోగపడుతుంది. తేనె త్రాగడం వలన శరీరానికి కాంతికూడా వచ్చేస్తుంది. మొహంమీద చర్మ సంరక్షణకు తేనెను మొహానికి కూడా రాసుకోవచ్చు.

పళ్ళ శుభ్రతలో ఎంత జాగ్రత్త తీసుకున్నా కొందరి నోటినుండి దుర్వాసన వస్తూనే ఉంటుంది. 'అస్ట్రలిన్' గాని 'డెట్టాలిన్' గాని నీళ్ళల్లో కలిపి పుక్కిలిస్తుంటూ ఉంటే క్రమంగా దుర్వాసన తగ్గుతుంది.

కంటి క్రింది నలుపుచారలు పోవాలంటే రోజూ డికాక్షన్‌ను దూదితో తీసుకుని కంటి క్రింది చారమీద వడేలా అద్దాలి. క్రమంగా ఫలితం కనిపిస్తుంది.

ఆవనూనె ముక్కుమీద మర్దించితే జలుబు తగ్గుతుంది.

ఉప్పు, నిమ్మరసంతో పళ్ళు తోముతూ ఉంటే తెల్లగా మెరిసేట్టు తయారవుతాయి.

తులసిఆకు రసంలో తేనె కలిపి పూటకో అరస్పూను చొప్పున మూడు పూటలా వాకిస్తుంటే చిన్న పిల్లల దగ్గులు నయమవుతాయి.

పంచదార కలపని కాఫీ డికాక్షన్ 3, 4 చుక్కలు ముక్కులో వేసుకుని పీల్చితే తలనొప్పి తగ్గుతుంది.

పసుపు కాల్చి పొడిచేసి పసిపిల్లలకు తల్లిపాలల్లోగాని తేనెలోగాని కలిపి ఇచ్చినా లేక పాలిండ్లపై పూసి పాలు త్రాగించినా జలుబు, దగ్గు, జ్వరం తగ్గుతాయి.

ఆముదంలో పసుపు కలిపి కాళ్ళు పగిలిన చోట రాసుకుని స్నానం చేయాలి. అలా చేస్తూంటే త్వరగా కాళ్ళపగుళ్ళు తగ్గుతాయి.

— మూర్తిశ్రీ జయసౌజన్య

పారేసింది. మరో ఆడకూతురు మూట్
వేసును లోపలకు పంపే ప్రయత్నంలో
ఆ పెద్దమనిషి బట్టలను ఒక మజి
లీగా చేసుకుంది. రంగపతికి చిత్రదర్శిని

లోంచి రంగురంగుల వంకలను రకరకాల
డిజైన్లలో చూస్తున్నట్టు వుంది...
ఆ గుంపు మెదడున్న మనుషుల గుంపులా
కనిపించలేదు రంగపతికి.

మరో కొద్ది సేపటికి ప్లాట్‌ఫారంమీద
కొంత సద్దుమణిగింది. జనసమూహం
పల్చబడింది. రంగపతి ఒకసారి సిట్టూర్చి
సద్దుకు కూచున్నాడు. తను కూచున్న

కొన్ని సామాన్య వ్యాధులకు పథ్యాపథ్యములు

ప్రసవ స్త్రీలకు పథ్యాపథ్యములు

పథ్యములు :

బన్‌రొట్టె, కాఫీ, ప్రసవమయిన దినంనాడు ఆ మర్నాడు పుచ్చుకోవచ్చును. ప్రసవించిన తరువాత, మూడోదినం నాడు చక్కగా ఉడికించి బాగా గంజి వార్చిన మంచి పాతబియ్యపు అన్నం తినవచ్చును. శొంఠి గూడా కలుపుకొని ఆవు నెయ్యివేసుకుని భుజించవచ్చును. కందికట్టూ అన్నం, తినవచ్చును. వంకాయ, బీరకాయ, మునగకాయ, పడనాసకాయ, వీని కూరలు బాగా ఉడికించి వార్చినవిగాని— వేపుడు కూరలుగాని తినవచ్చును. శుభ్రమైన నువ్వుల తెలకపిండిని అన్నంలో కలుపుకొని తినవచ్చును. వెల్లుల్లి పాయల్ని నూనెలోగాని, నెయ్యిలోగాని వేయించి తినవచ్చును. పురిటాళ్ళకు చేసే వంటకాలలో ఇంగువ వేయవచ్చును. ఇంగువ పోగిచిన చారూ అన్నం తినవచ్చును. ఎండుచేపలు, ఎండు మెత్తళ్ళు, కాల్చిన మాంసం తినవచ్చును. ప్రసవమయిన తరువాత 15 లేక 21 దినముల వరకూ మధ్యాహ్నం పూట మాత్రమే భోంచెయ్యడం మంచిది. రాత్రివేళ శుభ్రమైన పాలు త్రాగడం అవసరం. మరగుతున్న శుభ్రమైన మంచినీళ్ళలో ఇనుపమేకు ఎర్రగా కాల్చి ముంచి— ఆ నీళ్లను చల్లారబెట్టి— దాహమయినప్పుడు ఆ నీళ్ళు త్రాగుతూ ఉండాలి. మధ్యాహ్నం వేళ భోజనం చేసిన వెంటనే నిద్రపోకూడదు.

అపథ్యములు :

కొత్తబియ్యపు అన్నం, బిరుసుగా వుండే అన్నం, చద్దన్నం, తినకూడదు. పెరుగు, మజ్జిగ, మొదలగు శీతల పదార్థాలను అన్నంలో కలుపుకొని తినకూడదు. సులభంగా జీర్ణం కాని పదార్థాలను, వాతం చేసే పదార్థాలను చలవ చేసే పదార్థాలను, తినకూడదు. కూరలలో ముఖ్యంగా దుంపకూరల్ని తినకూడదు. తేమగాలిలో తిరగడం, తడి ప్రదేశంలో పని చెయ్యడం, చల్లని నీళ్ళు త్రాగడం, చల్లని నీళ్ళలో స్నానం చెయ్యడం, బరువైన వస్తువులు ఎత్తడం యిట్లాంటి పనులుచేయకూడదు.

సేకరణ: ఆకుండి నారాయణమూర్తి

కాషన్

పెట్టెల్లో గూడా చాలామందే ఎక్కారు. ఏదయినా పెద్ద ఇరుకుగా లేదు...ఎంతయినా చివరి పెట్టె గదా!...రంగపతి పక్క జేబులోంచి గడియారం తీసి చూసుకొన్నాడు. రైలు కదలాల్సిన టైముదాటి రెండు నిముషాలయింది. హైదరాబాదు నుంచి రావల్సిన రైలు ఇంకా రాలేదు. అది వస్తేగాని ఇది కదలదు—

రంగపతి తను చెయ్యాల్సిన ప్రయాణం గురించి ఆలోచనలో పడ్డాడు. తనకు హాయిగా సీటు దొరికింది. అందులోనూ కిటికీపక్క సీటు. కదిలిపోయే చెట్లనూ, ఎగిరిపోయే రంగురంగుల పిట్టలనూ, ఎండలో మిలమిలలాడే వంటచేలనూ, దూరపుకొండలనూ చూస్తూ కూచో వచ్చు. ప్రయాణం విసుగు లేకుండా సాగిపోతుంది. తనుగూడా అందరిలా హడావిడిగానూ ఆలస్యంగానూ వచ్చివుంటే తనకీ సీటు దొరికేదేనా! అదే తనకూ మిగిలినవాళ్ళకూ వున్న వ్యత్యాసం!

హైద్రాబాదునుంచి రావాల్సిన రైలు గూడా వచ్చేసింది. పద్మనాభం కూతురు కోసం పెట్టెలు వెదుకుతుంటాడు.

ప్లాట్‌ఫారంమీద మరోసారి గంట మోగించారు. గార్డు ఈల వేశాడు. అమ్మయ్య! ఇక రైలు కదులుతుంది... హైదరాబాదులో మధును వెంటబెట్టుకుని వాడికి నచ్చిన మంచిబట్టలు కొనాలి. అమ్మాయికి కొనాల్సిన చీరలు కూడా వాడిచేతనే ఎన్నిక చేయించాలి. ఆ మూడు ముళ్ళూ వేయిస్తే చెల్లెలికిచ్చిన మాటను తను నిలబెట్టుకున్నవాడవుతాడు.

వచ్చిన బండిలో దిగినవాళ్ళు ఓవర్ బ్రిడ్జిమీదుగా వస్తున్నారు. పద్మనాభం గూడా వాళ్ళలో వుంటాడు...పాపం మంచివాడు.

తను కూచున్న రైలింకా కదల్లేదు. గార్డు ఈలవేసి గూడా చాలాసేపయింది. రైలు ఎందుకు కదల్లేదో రంగపతికి అర్థంకాలేదు. పెట్టె పక్కగా పోతున్న ఒక పోర్టర్ని పలకరించి అడిగాడు రంగపతి.

'ఏమయ్యా! రైలెందుకు కదల్లా?'

'రైలు కదిలి వెళ్ళిపోయిందండి...తమరెక్కడికి వెళ్లాలి!...' ఎదురు ప్రశ్న వేశాడు పోర్టరు.

'అదేనయ్యా! హైద్రాబాదు...' రైలు వెళ్ళిపోయిందంటా డేమిటో అర్థంకాలేదు రంగపతికి.

'ఈ పెట్టె హైదాబాదు పోయేది కాదు బాబూ!... బోర్డు చూళ్లా!... ఇదిక్కడ ఆపేసి ఢిల్లీ బండికి తగిలిస్తారు...'

రంగపతి తొంగి చూశాడు. రైలు వెళ్లిపోయింది.

'తమరు హైద్రాబాదు వెళ్లాలా బాబూ!' పక్కన కూచున్న పెద్దమనిషి అడుగుతున్నాడు. రంగపతికి వినిపించలేదు. హడావిడిగా గబగబ కిందకు దిగిపోయాడు ...రంగపతికి గుండెలు దడదడ కొట్టుకో సాగాయి.

'మామయ్యా నమస్కారం! ఏమిటిక్కడున్నారు?' అడుగుతున్నా రెవరో! రంగపతి తేరుకుని చూశాడు. ఎదురుగా మధు నిల్చుని వున్నాడు.

'ఎప్పుడొచ్చావురా!... ఖబురయినా లేకుండా వచ్చావేమిటి! కులాసాయేనా...' అడిగాడు రంగపతి...గుండెల్లో లేచిన దడ ఇంకా తగ్గలేదు.

'ఏంలేదు మామయ్యా!...ముందుగానే మీకు తెలియచెయ్యాల్సింది. కొన్ని కారణాల వల్ల అలా చెయ్యాల్సి వచ్చింది. మీరు నామాటను కాదనరని ధైర్యం చేశాను. ఈమె నా స్నేహితురాలు రజని. నాతోపాటే ఎం. ఏ దాకా చదివింది. మేము ఒకరినొకరం ప్రేమించుకున్నాం...నిన్ననే హైదరాబాదులో ఇద్దరమూ రిజిష్టరు మేరేజి చేసుకున్నాం. మీకు చెప్పకుండా ఇలా చేసినందుకు క్షమించండి మామయ్యా!...' చెప్పుకుపోతున్నాడు మధు. పక్కనున్న పిల్ల రంగపతికి నమస్కారం చేస్తోంది.


రంగపతి అన్నీ మర్చిపోయాడు. తనను తను మర్చిపోయాడు. అతని ప్రయత్నం లేకుండానే కళ్లవెంట రెండు నీటిబొట్లు రాలాయి.

'మామయ్యా!' పలకరించాడు మధు.

రంగపతికి తన వునికి తను గుర్తించ డానికి కొన్ని క్షణాలు పట్టింది. కంటి వెంట నీరు కారిందని గ్రహించి పై పంచతో తుడుచుకున్నాడు...ఏమిటి! తనే మయ్యాడు...తనలో తప్పెక్కడుంది!...

'నమస్కారం బాబాయిగారూ!' అంది మళ్ళీ రజని.

'సౌఖ్యంగా కలకాలం వుండు తల్లీ!... పద బాబూ! ఇంటికెళదాం పద. పద్మ ఇంటిదగ్గర...' ఇక మాట్లాడలేదు రంగ పతి. ముగ్గురూ కదిలారు. ●



జ రి గి న క థ

మాధవరావు ఆ వూళ్ళోకి స్కూలు మాస్టారిగా వచ్చాడు. ఎవరికో ఉపకారం చెయ్యబోతే అతను కుక్కకాటుకు గురి అయ్యాడు. బామ్మగారు అతన్ని యింటికి తీసుకువచ్చింది. అనురాధ తొలి చూపుల్లోనే అతన్ని ఆకర్షించింది. ఆ తర్వాత అతనిదగ్గర చదువుకోవడం ఆరంభించింది. రంగ రాజు కొడుకు రాజారావు ఊరికి ప్రెసిడెంటుగా నెగ్గాడని ఆమె చాలా బాధపడింది. మాధవికి పెళ్లయి అత్తవారింటికి వెళ్ళిపోయింది. రాజారావు రాధని నిర్బంధించాడు. మాధవరావుకు సంబంధించిన ఒక రహస్యాన్ని వెల్లడించాడు. రాధ నమ్మలేదు. రాజారావు అత్యాచారం చెయ్యబోగా ఆమెకి స్పృహ తప్పింది. మాధవరావు ఆమెని రక్షించాడు. దెబ్బలు తగిలి వమాధవరావు రాధ సపర్యలో కోలుకుంటాడు. మాధవరావు తల్లి విషాదగాధ రాధని కలచి వేస్తుంది. శశికళతో తన పరిచయాన్ని రాధకి వివరిస్తాడు మాధవరావు. అతని కథంతా చెప్పుకు వచ్చాడు. అన్నగారు ఎలా వంచించిందీ వివరించాడు.

21

బాధాతప్త హృదయంతో అతను చెప్పిన విషాదగాధ వినేసరికి నామనస్సు కరిగిపోయింది. ఇంతటి దావానలాన్ని మనస్సులో దాచుకొని తన సహజ మందహాసంతో తోటివారిని అలరించే అతని వ్యక్తిత్వం నా కత్యద్భుత మనిపించింది.

డాక్టర్ వేణుగోపాల్ అన్నమాటలు నిజం! అందరూ ఉండి, అన్నీ ఉండి అందరినీ అన్నిటినీ పోగొట్టుకున్న నిర్భాగ్యుడు అతను. అటువంటి వ్యక్తిని ఆదరించి అక్కున చేర్చుకోవాలని మనసున్న ప్రతి మనిషికి అనిపించదూ!

'...అబ్బ, ఎంతటి భారాన్ని మీ మనస్సులో దాచుకున్నారు!'...అన్నాను.

'నే నిక్కడకు రాకపోయినట్లయితే మనస్సుకి తగిలిన ఆ అఘాతంనుండి నే నింకెప్పటికీ తేరుకోలేక పోయేవాడని...'

'...ఆ వెంటనే విశాఖనుంచి ఇక్కడికి వచ్చేసారా?...'

'లేదు. వదిన జీవితంలో అపశ్రుతులు పలికిన నా అనుబంధాన్ని త్రెంచుకుని ఆవేళే విశాఖ వదిలిపెట్టి తిన్నగా మద్రాసు చేరుకున్నాను. కొన్నాళ్ళు మతిలేని వాడిలా మసిలాను. వేణు సరసన లేకుంటే నాకు మతిచలించేది కూడా! గాయపడిన నామనస్సుకు ఉపశాంతి కలిగించాలని పాపం వేణు ఎన్నో విధాల ప్రయత్నించాడు. నాకో ఉద్యోగం చూపించాడు. అందులో చేరానేకాని...సరిగా పనిచేయలేక పోయేవాడిని. ఒక రోజున ఆఫీసులో ఘర్షణపడి రాజీనామా ఇచ్చేసాను. చిత్రకళపైకి నా మనస్సు పోకుండా చూసాడు వేణు. కుంచె చేతికి తీసుకుంటే గత స్మృతులతో బాధపడతానని ఆపని చేసాడు. ఫిలాసఫీమీద ఏవో గ్రంధాలు తెచ్చి నన్ను చదవమనేవాడు. ఆఖరికి అతను కీ యిస్తే తిరిగే యంత్రంలా మారి పోయాను...ఒకనాడు 'ఏ పల్లెటూరికయినా వెళ్ళి చిన్నపిల్లలకి చదువుచెప్తూ...వాళ్ళ చిరునవ్వులమధ్య జీవితం గడపాలని వుందిరా' అన్నాను. ఎమ్. ఏ. ఫస్టులో పాసయినవాడికి బొత్తిగా చిన్న స్కూలు అయితే నవ్వుతారని అతడనేవాడు. ఆఖరికి ఈ స్కూల్లో ఖాళీ ఉందని తెలిసి తావే నాచేత అప్లికేషన్ పెట్టించాడు. నా జీవితంలో అందమైన మలుపుకు ఈ ఉద్యోగం కారణమవుతుందని నేనేనాడు ఊహించ లేదు! ఆ తర్వాత నా కథ నీ కథ ఒక్కటే!'

అనేక యుగాల బాధ తీరిపోయినట్లు అతను అందంగా నవ్వాడు.

'ఇప్పటికి నాకు తృప్తిగా హాయిగా ఉంది. నా రాధకు ఇక ఎటువంటి సందేహాలు లేవు కదూ!'

'నాకు మీపై ఎప్పుడూ ఏ సందేహాలు లేవు. కాని మీ మాటల్లో అప్పుడప్పుడు బయటపడే నిస్పృహచూసి బాధపడేదాన్ని. మీ మనస్సులోని వ్యథ తెలుసుకొని ఏ విధంగానయినా మనశ్శాంతి కలిగించాలని తాపత్రయ పడేదాన్ని. అంతే!'

'ఇది నాకు పునర్జన్మ!'

అతని ఒళ్ళంతా చల్లగా ఉంది. జ్వరం దిగజారి పోయిందన్న మాట! తృప్తిగా నిట్టూర్చాను.

'బాగా ప్రొద్దుపోయింది. ఇంక పడుకోండి ......తెల్లవారేసరికి హాయిగా ఉంటుంది.'

అవును...ఇంక నాకేబాధలు లేవు...' అన్నాడు అతను మందహాసం చేస్తూ.

అతని గదిలో క్రింద చాప వేసుకొని నెమ్మదిగా నడుం వాల్చాను. వీధి అరుగు మీద పడుకున్న శంకరయ్య గురకపెట్టటం అప్పటికి కాని నాకు వినపడలేదు!

* * *

నాన్నగారు, బామ్మా మద్రాసునుంచి వచ్చేసరికి అతనికి పూర్తిగా నిమ్మళించింది. గాయాలు మానుపట్టాయి. హెడ్మాష్టారు రెండు మూడుసార్లు వచ్చి చూసి వెళ్ళారు. ఆయన సలహామీద అతన్ని స్కూలుకు వెళ్ళనివ్వలేదు నేను.

నాన్నగారు బండి దిగుతూనే, '...ఒంట్లో కూలాసాగా ఉందా రావుగారూ!' అని పలకరించారు. నేను ఆశ్చర్యపోయాను—అప్పుడే ఈ విషయం ఆయనకెలా తెలిసింవా అని!

బామ్మ కుశల ప్రశ్న వేసింది. ఆమెకు శుభంగా వినిపిస్తోంది. ఆమెతో నెమ్మదిగా మాట్లాడటం ఇప్పుడు క్రొత్తగా ఉంది. మద్రాసు కబుర్లన్నీ అయినాక బామ్మ నెమ్మదిగా అసలు విషయం అడిగింది '...రాజారావు ఏదో గొడవ చేసాడట! ఏమిటయిందే అమ్మడూ?' అని.

నేను ఇబ్బందిగా తల దించుకున్నాను. నాన్నగారు వెనకగా వచ్చి ఎప్పుడు నుంచున్నారో. 'చెప్పు తల్లీ! ఏం జరిగింది? రాఘవుడు కొంత ఉత్తరంలో వ్రాసాడులే!' అన్నారు. ఎలా చెప్పాలో తెలియక సిగ్గుపడిపోయాను. నాకు కన్నీళ్ళు పొంగి వచ్చాయి. బామ్మ బుజ్జగింపుగా మళ్ళీ అడిగింది. నెమ్మదిగా జరిగిందంతా చెప్పాను.

'...ఎంత ప్రమాదం తప్పింది! ఆ అబ్బాయి సమయానికి వెళ్ళకపోతే పసిపిల్ల నిష్కారణంగా ప్రాణాలు తీసుకునేది...' అని బామ్మ నన్ను కౌగలించుకొని కన్నీరు పెట్టింది.

'రాఘవుడు నాకు ముందుగానే ఉత్తరం వ్రాయటం మంచికే వచ్చిందిలేమ్మా!... రాజారావుకి, వాడి బాబుకి బుద్ధొచ్చేలా చేస్తాను...' అన్నారు నాన్నగారు మండిపడిపోతూ.

'వాళ్ళతో ఘర్షణ పడకు నాయనా! పొగరమోతువాళ్ళతో ఏమొచ్చినా మనకే దెబ్బ...'

'అలాగని గాజులు తొడుక్కున్నట్లు కూర్చుంటే లాభం లేదమ్మా! వాళ్ళకు చెప్పవలసిన విధంగా బుద్ధి చెప్తాను... రంగరాజు ఇప్పుడు నాకెలాగా కబురంపుతాడు. వెళ్ళి నాలుగూ దులిపేసి వస్తాను.'

నాన్నగారన్నట్లే మధ్యాహ్నం రంగరాజుగారి నుంచి కబురు వచ్చింది. నాన్నగారు వెళ్ళినప్పటినుండి నా మనస్సెందుకో గాభ



రాగా ఉంది.

'...నాన్నగారు ప్రెసిడెంటు గారింటికి వెళ్ళారు. నాకెందుకో గాభరాగా ఉంది...' అన్నాను.

'ఎందుకు కంగారు? అప్పులు ఎన్నో వేయగలవుని అనుకుంటారు. వాళ్ళు చేయకలిగింది చివరికి ఏమీ ఉండదు...' అన్నాడతను.

'అదికాదు...నాన్నగారిదివరకేవో అప్పులు చేసారని...'

'...నేనూ విన్నాను. మనమెన్నో అప్పులు చేసి ఈ ప్రపంచంలో పుట్టాము. ఇక్కడ చేసేవి అందులో ఎంత?' అని నవ్వాడు అతను.

'అబ్బ...మీ అంత ధైర్యం నాకు లేదు. అన్నిటినీ తేలిగ్గా తీసుకోవటం నాకింకా చేతకావటం లేదు.'

'అనుభవం అంతా నేర్పుతుంది. నీవింకా పసిదానివి. నీకేం తెలుసు?... మీ నాన్నగారి అప్పులు తీరిపోతాయి. నువ్వేమీ బెంగపెట్టుకోకు...'

కొంత ధైర్యం చిక్కింది నాకు. మరో గంటకి రాఘవరావుగారు, నాన్నగారు కలిసి వచ్చారు. నాన్నగారిముఖం తేటగా ఉండటంతో కొంచెం స్థిమితపడ్డాను.

లోపలికి వస్తూనే, '...పెట్టవలసినవి నాలుగూ కడుపునిండా పెట్టి వచ్చానమ్మా. వాడి కొడుక్కి నా కూతురినివ్వకపోతే ఏదేదో చేస్తానని బెదిరించాడు. ఏవేవో వాగాడు. నేను తీర్చవలసిన అప్పులకోసం దావా వేయిస్తాడుట! వాడిష్టం వచ్చింది చేసుకోమన్నాను. నా కూతురు సుఖంకోసం తల తాకట్టు పెడతా కాని ... మానాభిమానాలు అమ్ముకోనని చెప్పాను. అంతగా అవసరమైతే ఇల్లు అమ్మేసి మరీ పెళ్ళి చేస్తానని చెప్పాను...' అన్నారు నాన్నగారు.

'మీరు దిగులుపడకండి పిన్నిగారూ! అతనేదో కోపంమీద అన్నిమాటలని వచ్చాడు కాని...అటువంటి ఖర్మ అతనికేమిటి? అంతగా అవసరమయితే అడ్డు నిలవటానికి మేమంతా లేమూ!...' అన్నారు రాఘవరావుగారు.

'ఏమో నాయనా! వాడికోపం చూస్తే నాకు భయంగా ఉంటుంది. నీవున్నావనే నాకు ధైర్యం.'

'సరే, జరిగిందేదో జరిగింది. ఇంత వరకు వచ్చింది కనుక రాధమ్మ పెళ్ళి చేసెయ్యటమే మంచిది...'

'అవును. ఇప్పటినుంచీ సంబంధం చూసుకుంటే వైశాఖంలో పెళ్ళి చేసెయ్యొచ్చు...' అంది బామ్మ.

ప్రక్క గదిలోంచి వాళ్ళ మాటలు వింటున్న నా గుండెల్లో ఏదో తెలియని కంగారు మొదలైంది. నాన్నగారి తీరును బట్టి మా అనుబంధం గురించి వేణుగోపాల్ ఆయనకు చెప్పే ఉంటాడని అనిపించినా వాళ్ళ సంభాషణతో నాలో అనేక ప్రశ్నలుదయించాయి.

'ఒక సంబంధం ఇదివరకే చూసాము పిన్నిగారూ!...' అని రాఘవరావుగారనటంతో ఊపిరి బిగపట్టాను.

'అలాగా! ఏవూరు బాబూ!...'

'విశాఖపట్నం.'

'అబ్బాయి వివరాలేమిటి?'

'ఎమ్. ఏ. చదివాడు. పాపం, తల్లి దండ్రులు లేరు. ఆస్తిపాస్తులేమీ లేవు. కాని భార్యని పోషించుకోగల తెలివితేటలు, ఉద్యోగం ఉన్నాయి. ఇంతకన్న మనకేం కావాలి?'

'అయితే, మంచిదే!...మరి అబ్బాయిని నువ్వుగాని చూసావా?'

'నేనేనేమిటి? మీరుకూడా చూసారు పిన్నిగారూ!'

అప్పటికాయన మాటల్లోని భావం గ్రహించుకొని దీర్ఘంగా హాయిగా నిట్టూర్చాను. బామ్మకీ విషయం మాధవిద్వారా తెలియజెప్పాలని ఎన్నో రోజులనుంచి అనుకుంటుండేదాన్ని. కాని, నేనూహించని విధంగా బామ్మకీ విషయం తెలిసిపోయింది. నా ఆనందానికి అవధులు లేకపోయాయి. బామ్మ జవాబుకోసం చెవులు రిక్కించుకున్నాను.

'...నేను చూసానా? ఎవరినాటబాబూ మవ్వనేది!'

'ఇంకెవరు?...మన మాధవరావు మాస్టారు గురించే నేను చెప్పేది...'

'అతనా?'

'అవును. అతని భార్యగా రాధమ్మ సర్వసుఖాలు అనుభవిస్తుంది. భోగభాగ్యాలు లేకపోయినా అతనికి అందరినీ ఆదరించే మంచి మనసుంది...అదీకాక అతడెంత బుద్ధిమంతుడో, తెలివితేటలు కలవాడో నాకంటె మీకే బాగాతెలుసు... నేను వేరే గొప్పచేసి చెప్పేదేమిటి?'

'అది నిజమే! కాని, అబ్బాయి ఏమంటాడో....' బామ్మ సందేహానికి నాకు నవ్వు వచ్చింది.

'విన్నావా శేఖరం?... పిన్నిగారికీవిషయం చెప్తే ఎంతో సంతోషిస్తారని 'నేనన లేదూ?....రంగరాజుగారితో మాట మాట వచ్చి ఆ బడిపంతులుకే తన కూతురినిచ్చి చేస్తానని ముఖాన ప్రబ్బలు కొట్టినట్టు చెప్పి మరీ వచ్చాడు. ఆ తర్వాత... వీళ్ళ అబ్బాయి నాతో సంప్రదించి మిమ్మల్ని ఒప్పించటానికి నన్ను తీసుకువచ్చాడు పిన్నిగారూ!' ఆయన మాటలతో నా మనస్సు ప్రూాత లూగింది.


'అదేమిటి నాయనా!...నాకీ చల్లనిమాట చెవిని వేస్తే సంతోషించకుండ ఉంటానా? ఆ అబ్బాయికేమిటి! రత్నంలాంటి వాడు... బంగారంలాంటి పిల్లాడు ఎదురుగుండా తిరుగుతూంటే నా బుర్ర ఎక్కడో ఉండి చించింది ఇన్నాళ్ళూ ... అన్నట్టు మనమంతా సరే అనుకుంటున్నాము కాని, అమ్మడికీవిషయం చెప్పద్దూ?' బామ్మ మాటలకి పొంగిపోయిన నేను ఆమె నమాంతంగా పైకెత్తేసి ఇల్లంతా త్రిప్పేయాలనిపించింది. సనాతనభావాలతో నా ఆశలకు ఆమె అడ్డు నిలుస్తుందేమోనని భయపడ్డ నాకు, నా అభిప్రాయం కనుక్కోనిదే పెద్దలు నిర్ణయించటం భావ్యం కాదన్నట్టు ఆమె మాట్లాడటం ఆశ్చర్యానందాలు కలిగించాయి. కాలానుగుణ్యంగా పిల్లల భవిష్యత్తును నిర్ణయించే పెద్దలుంటే పిల్లల జీవితాలు స్వర్గ తుల్యాలవుతాయి!

'...అమ్మాయిని పిలిచి మీరే అడగండి...'

'అమ్మడూ!...' అని బామ్మ పిలిచింది.

నా గుండె గొంతుకలోకి వచ్చింది. మందగమనంతో అవనత శిరస్కనై బామ్మ దగ్గరగా వెళ్ళాను. అంతుపట్టని సిగ్గుతో తల మునకలైపోయాను.

నా తలమీద చేయివేసి జుట్టు నిమురుతూ బామ్మ అంది. 'అమ్మడూ!... నాన్న నీ పెళ్ళిచేయాలని అనుకుంటున్నాడు. నీకోసం సంబంధం కూడ చూసాడు. ని



రేడియోపైన మహత్తర క్షణాల కోసం ఎస్ట్రెలా యొక్క శక్తివంతమైన రేడియో బ్యాటరీలు

ఎస్ట్రెలా యొక్క శక్తివంతమైన రేడియో బ్యాటరీలు..
మీ ప్రియమైన సంగీతం అధిక-శక్తివంతమైన ఎస్ట్రెలా బ్యాటరీల వల్ల అతి శ్రావ్యంగాను, సంపూర్ణ ధ్వనితోను ప్రసారమౌతుంది. కాగితపు, ప్లాస్టిక్ మరియు లోహపు జాకెట్లలో అమర్చబడియున్న బ్యాటరీలలో కావలసినది ఎంచుకోండి. అవి లీక్-ప్రూఫ్ మరియు చాలా ఎక్కువ కాలం ఉపయోగ పడతాయి. అతి కాంతిగల వెలుగునకు, నమ్మకముగా పనిచేయుటకు టార్చీలకు కూడ సరియైన ఎన్నికైనవి.



ఎస్ట్రెలా బ్యాటరీస్
అధిక శక్తి అధిక ఉపయుక్తత
ఎస్ట్రెలా బ్యాటరీస్ లి-
బొంబె-19.

అది పాయసం అడుగుదామని పిలిచావే... అబ్బాయి నీకు తెలిసినవాడే!...'

'ఊఁ!'

'ఏమనుకుంటున్నావు?'

'మీరే చెప్పాలి...'

'ఎవరో కాదే పిచ్చిపిల్లా! నీకిన్నాళ్ళు చదువుచెప్పిన మాస్టారు!' అని అతని గుణగణాలు పొగడసాగింది బామ్మ. పెల్లుబికే నవ్వు నాపుకుంటున్నాను. '...ఇంతకీ ఇన్ని చెప్పాను కాని... నీకు నచ్చిందీ లేనిదీ చెప్పలేదే' అని అడిగింది.

'నీకాయనకు నచ్చుతానా?' అన్నాను చటుక్కున.

'...అమాట నిజమే!...ఏమయ్యా రాఘవరావూ! ఆ అబ్బాయినికూడ పిలిచి అడగొద్దా మరి!'

'అలాగే పిన్నిగారూ! అలస్యమెందుకు?... ఇప్పుడే పిలుచుకొస్తాను...' అని అతని గదివైపు వెళ్ళిపోయారాయన. మరు నిమిషంలో అతన్ని తీసుకొనివచ్చి, '...మీరే అడగండి పిన్నిగారూ!' అన్నారాయన. నా జీవితం ఇంద్రజాలం కాదు కదా అని పించింది.

క్రీగంట అతన్ని చూసి ఆ చిరునవ్వులకు సిగ్గిల్లి కనురెప్పలు వాల్చేసాను.

'బాబూ! మా పెద్ద రాధకు పెళ్ళిచేయాలనుకుంటున్నారు మా అబ్బాయి. నీతో అముక్క చెప్పదామని పిలిచాను...' బామ్మ గొంతులోని ఆప్యాయతకు చకితురాల్నయ్యాను.

'మంచిదే!'

'ఇన్నాళ్ళూ ... మా అమ్మడికి నీలాటి సుగుణాలు కల పిల్లవాడు కావాలని కోరుకుంటూండేదాన్ని. కాని; రాఘవరావుగారు నీకే అమ్మడినిచ్చి చేస్తే బాగుంటుందనేసరికి నాకెంతో ఆనందమయింది. నీ గురించి అతను చెప్పాడు. మా గురించి నీకు క్రొత్తగా చెప్పవలసిందేమీ లేదు. అమ్మాయి ఎటువంటిదో మాకంటె నీకే బాగా తెలుసేమో కూడ! మరి నీ అభిప్రాయం చెప్తే...'

'...మీరు పెద్దవారు. మా మంచి కోరేవారు. మీరేం నిర్ణయించినా అది మాకు శుభం కలిగిస్తుంది. కాని, నా వివరాలు పూర్తిగా మీకు తెలుసో లేదోనని నా అనుమానం. నాకు నా స్నేహితుడు వేణు తప్ప నా అన్నవాళ్ళెవరూ లేరు...'

రాగధార

వెంటనే రాఘవరావుగారందుకున్నారు. ఆగి దక్షకన్యైన మహాశివుడు కూడ పెళ్ళికిముందు ఒంటరివాడేనయ్యా! తనకెవ్వరూ లేనివాడే అందరినీ తనవాళ్ళను చేసుకుంటాడు. నీకు నేను తండ్రిని. నాకు నువ్వు కొడుకువి...సరేనా!'

'అవును. మీ అభిమానం అటువంటిది.'

'అయితే, నీ అభిప్రాయం పిన్నిగారికి చెప్పెయ్యి.'

'అమృతభాండాన్ని అందిస్తానంటే అందుకోని వాడెవడైనా వుంటాడా...?' అతని మాటలు నా గుండెల్లో అమృతఝురు లొలికించాయి.

'ఆఁయ్! రాధమ్మంటే ఎంత యిష్టమైనా అలా పైకి చెప్పేస్తారుటయ్యా? మగ పెళ్ళివారెంత బెట్టుగా ఉండాలి?...' అని పరిహాసం ప్రారంభించారు రాఘవరావుగారు.

అక్కడి నుండి వాతావరణం మరింత ఆహ్లాదకరమైంది. నాన్నగారు, రాఘవరావుగారు అంత సరదాగా ఛలోక్తులు విసురుకొంటూ మాట్లాడుకోవటం నేనెప్పుడూ చూడలేదు.

ఉన్నట్టుండి 'పిన్నిగారూ! అనూరాధా మాధవ్లిద్దరూ ఒకరంటే ఇంకొకరిష్టపడుతున్నట్లు మన పెద్దాళ్ళక్కూడ ఆలస్యంగా తెలిసింది. కాని...మా మధూకి ఇదివరకే తెలుసుట. మొన్న డాక్టర్ వేణు శేఖరానికి మిగతా విషయాలు చెప్పాడుట...' అన్నారు రాఘవరావుగారు. బామ్మ ఆశ్చర్యంగా చూసి, 'అరి మీ ఇల్లు బంగారం కానూ! బడిపంతులు, బడిపంతు లను కున్నారు కాని...కుర్రాడు ఘటికుడే!'అంది. అతను ముసిముసిగా నవ్వుకున్నాడు.

నేను లజ్జాభారంతో లోపలికి పారిపోయాను. అల్మారాలోని టాయ్‌లెట్సు, పుస్తకాలు సర్దుతూ ఏదో పని కల్పించుకున్నాను. నా దృష్టి మాత్రం వాకిట్లో పెద్దవాళ్ళ మధ్య జరుగుతున్న సంభాషణమీదే ఉంది. అలా కాగితాలు సర్దుతుండగా నలిగిన కాగితం ముడతొకటి నా చేతిలోకి వచ్చింది.

యాదృచ్ఛికంగా ఆ ముడత విప్పాను. మొదటి వాక్యం చదివేసరికి చకితురాలనయ్యాను. అది పిన్ని నాన్నగార్కి వ్రాసిన ఉత్తరం. చదవకూడదనుకొంటూనే పైన నా పేరు కనిపించేసరికి ఆత్రుత నాపుకోలేక ఏమిటో తెలుసుకుందామని ఆసాంతం చదివాను. నా ఆశ్చర్యానికి అంతు లేదు. అతనికి నన్నిచ్చి పెళ్ళి చేస్తే ఎంతో బాగుంటుందని నాకు, అతనికి పరస్పరం ఒకరికింకొకరిపై అనురాగం ఉందని పిన్ని నాన్నగారికి తెలియజేసిందంటే ఆమె మా కదలికలను బాగా అర్థం చేసుకుందన్న మాట! నాన్నగారు ఊరునుంచి వచ్చిందే ఇవాళ. అయితే పిన్ని ఎప్పుడు వ్రాసి ఉంటుంది? మరొకసారి ఆ కాగితాన్ని పరిశీలనగా దనిమీద మూలగా వేసి ఉన్న తేదీ చూసేసరికి మరింత ఆశ్చర్యం కలిగింది. నాన్నగారు మద్రాసుకు మరునాడు వెడతారనగా పిన్ని ఈ ఉత్తరం ఆయనకు వ్రాసింది.

అయితే, నాన్నగారికి వేణుగోపాల్ కంటె ముందుగా ఈ విషయం చెప్పిన వ్యక్తి పిన్ని! ఆ తర్వాతనే వేణుగోపాల్ అతని వివరాలు—మా అనుబంధం గురించ తెలియజెప్పి ఉంటాడు! నే నెప్పుడూ ఊహించని విధంగా ఈ శుభ కార్యానికి పిన్ని కారకురాలైంది. ఏమీ తెలియనట్లుండే పిన్ని ఎంత పని చేసింది?

సంతోషం ముప్పిరిగొనగా పిన్ని దగ్గరకు వెళ్ళి ఆమె నమాంతంగా కౌగలించుకొన్నాను. ఆనందోద్రేకంలో ఆమె నెంతగా నొవ్వ చేస్తున్నానో కూడ చూసుకో లేదు.

ఏమిటన్నట్లు చూసింది. గబుక్కున ఆమె బుగ్గపై ముద్దు పెట్టుకొన్నాను.

'వాకిట్లో పెళ్ళిమాటలు జరుగుతున్నాయి కదూ!' అని నీళ్ళతో గమ్మపీద వ్రాసింది పిన్ని మందహాసం చేస్తూ.

'అవును. నువ్వు దీవించినదేగా!' అని నేను వ్రాసాను.

ఆ రాత్రి నాన్నగారు దగ్గరగా పిలచి 'నేను చాలా స్వార్థపరుడినమ్మా! నీ మనస్సులోని కోరిక ఇంత కాలం వరకు తెలుసుకో లేకపోయాను' అన్నారు.


నాకేమనాలో తెలియలేదు. తల వొంచుకొని నిలబడిపోయాను.

'ప్రతి తండ్రి కి ఇంత స్వార్థం ఉంటుందో ఉండదో తెలియదు. కాని, ఇన్నాళ్ళు నీకు పెళ్ళి చేసేస్తే నువ్వు నానుండి దూరమైపోతావని భయపడ్డాను తల్లీ!'

నేను పిచ్చిదానిలా ఆయన వైపు చూసాను.

'ఏమిటో ఈ బంధాలు! అంతా మనకు శాశ్వతంగా స్వంతమై ఉంటుందనుకుంటాము. పెళ్ళయిన మరుక్షణంతో కన్న కూతురిమీదనే ఆ తండ్రికి హక్కులు లేకుండా పోతాయి....ఇంక మిగిలిందేమిటి?'

ఆయన కంఠం గద్గదిక మవటంతో తట్టుకోలేక 'నాన్నా!' అని ఆయన భుజంపై బుజ్జగింపుగా చెయ్యివేసాను. అంతే! ఆయన నన్ను పెనవైచుకొని చిన్నపిల్లవాడిలా ఏడ్చేసారు. ఆయనకు నేను



ప్రాణంలో ప్రాణమని నాకు తెలుసు. కాని, ఆ క్షణంలోని ఆయన దుఃఖం ఎంత బాధాభరితంగా ఉందో అంత విచిత్రమని పించింది!

బామ్మ వెనకాలే వచ్చినట్లుంది. 'ఏమిట్రా అబ్బాయి! నువ్వే అలా అయిపోతే, పసిపిల్ల అది బెంబేలు పడిపోదూ! నీళ్లుపోసి అతి ప్రేమగా పూలమొక్కను పెంచే తోటమాలికూడ ఆ పువ్వుల్ని దేవుడికే అర్పిస్తాడు. అటువంటప్పుడు పువ్వులు తన్ను విడిచిపెట్టిపోయాయని ఆ తోటమాలి బాధపడటంలో అర్థమేమైనా ఉంటుందా? దేవుడికా పువ్వుల్ని అర్పించటంలో కలిగిన ఆనందం ముందు ఈ కష్టబాధ ఏపాటిది?...' అని అంది.

'నా బాధ నీకు తెలియదమ్మా!... వాళ్ళమ్మ లేకపోయినా మొండిగా బ్రతికానంటే అమ్మడి మూలాన కాదూ! ఇప్పుడు అమ్మడు వెళ్ళిపోతే... ఈ ఇల్లంతా బావురుమనిపోదూ!....'

'అవును బాబూ!... నీ బాధ నాకు తెలుసు. నేను మా అమ్మని వదిలి రాలేదూ! అమ్మడి తల్లి. ఆఖరికి మొన్న మొన్న శాంత...వీళ్ళంతా పుట్టిళ్ళు వదలి వచ్చినవాళ్ళే! ఆడపిల్లలయి పుట్టాక ఒక ఇంటి కోడళ్ళయినాక మరి పుట్టిళ్లు వదలిపెట్టకుండ ఎలా ఉంటారు? ఇక అమ్మడు లేకుండా మనం బ్రతకటం నేర్చుకోవాలి బాబూ!'...

అంతవరకు బామ్మని, నాన్నని, పిన్నిని, తమ్ముళ్ళని వదలి వెళ్ళవల్సి వస్తుందన్న విషయాన్ని గురించి ఆలోచించని నేను బామ్మ మాటలకి కలవరపడిపోయాను. అందరినీ వదలి ఉండటం ఎలా? అదేమాటే పైకి అనేశాను.

'ఓసి... పిచ్చిపిల్లా! ప్రతి ఆడదీ ఒకనాడీ ప్రశ్న తాను వేసుకున్నదే నే! కొన్నాళ్ళపాటూ బాధ వెంటాడుతుంది. తర్వాత కాలమే మార్పేస్తుంది ... మారిపోవాలి. లేకపోతే, మేమంతా ఇలా ఉండే వాళ్ళమేనా!...'

బామ్మ మాకు ధైర్యం చెప్పాలని అలా అందే కాని తర్వాత చాటుగా కళ్ళు తుడుచుకోవటం నేను చూశాను. 'అవును. అమ్మడు వెళ్ళిపోతే ఎలా ఉండటం...' అని ఆమె తనలో తాను గొణుక్కోవటం వినిపించింది.

అంతుపట్టని ఆ బాధతో చాలసేపటి వరకు తేరుకోలేక పోయాను. అంతా నెమ్మదిగా ప్రక్కలమీద వాలారు. ఆలోచనలలో పడిన నాకు అతనికి పాలు తీసుకు వెళ్ళి ఇవ్వలేదన్న విషయం చటుక్కున గుర్తుకు వచ్చింది.

పెళ్ళి నిశ్చయమైందని తెలిసాక అతని ముందుకి ఒంటరిగా వెళ్ళాలంటే ఏదో సిగ్గు ముంచుకొస్తోంది. ఇంతవరకు అతని గదికి వెళుతున్నానంటే ఈ విషయం ఎవరికీ తెలియదు గనుక...ఫర్వాలేక పోయింది. కాని, ఇప్పుడు? ఎవరైనా చూస్తే ఏమనుకుంటారో...అదీ గాక....అతని ముందు నిలబడగలనా అని? రాజుచేత పాలు పంపిద్దామనుకున్నాను. వెధవాయి! అప్పటికే వాడు నిద్ర పోయాడు.

'పట్టుకు వెళ్ళి ఇయ్యి...' అన్నట్లు పాలగ్లాసు నా చేతి కందించింది పిన్ని.

ఆమె చిరునవ్వులు కితకితలు పెట్టి నట్లయి, 'ఊహూఁ!' అన్నాను గోముగా.

'మరి రోజూ ఎలా తీసుకు వెళ్ళి ఇచ్చే దానివి...' అన్నట్లు నవ్వింది ఆమె.

ఇక తప్పనిసరి! మందగమనంతో పాలగ్లాసుతో అతని గదిని సమీపించాను. నా కోసమే నన్నట్లు అతను గుమ్మంలో నిలబడి ఉన్నాడు.

చిరునవ్వుతో పలకరించి, '... లోపలకు రా రాధా!' అన్నాడు.

'ఊహూఁ! ఇకనుంచి అలా రాకూడదు...'

'అయితే, పెళ్ళిమాట ఇప్పుడు తలపెట్టవద్దు...'

''ఏం?'

'పెళ్ళంటేనేగా నాకు దూరంగా ఉంటానంటున్నావు?...'

'ఊహూఁ!...ఎవరైనా చూస్తే?'

'నువ్వు లోపలికి రాకపోతే అంతా బయటే చూస్తారు...' అన్నాడతను నవ్వుతూ.

నేను గుబ్బాటుతో లోపలకు అడుగు పెట్టాను.

నా చేతిలోని పాలగ్లాసు నందుకొని, '... ఇప్పుడెవరూ చూడరుకదా!' అన్నాడు.

'చూసినా ఫర్వాలేదు, ఏదో పాఠాలు చెప్పించుకోటానికి వచ్చిందనుకుంటారు.'

'ఓహో! పాఠాలా? ... వాళ్ళకి తెలుసు ప్రేమపాఠాలు చెప్పించుకోటానికి వచ్చుంటుందని ...'

'ఈ మాస్టారుకు ఆ పాఠాలే బాగా తెలుసనుకుంటారు.'

'ఒకవేళ అదే నిజమయినా ఆ పాఠాలు చెప్పేది ఒక్క అనూరాధకు మాత్రమే!'

'ఒకవేళ పొరపాటున మరో పాఠానికి బదులు ఈ పాఠాలను మాస్టారు వల్లెవేస్తే బళ్లో అమ్మాయిలు కంగారుపడతారేమో జాగ్రత్త!'

'అమ్మాయిలకిటువంటి పాఠాలంటే ఎప్పుడూ ఇష్టమే!'

'ఊహు! అలాగని నేనెప్పుడయినా చెప్పానా? ...'

'శిష్యురాలు మనస్సుని ఆమాత్రం గ్రహించలేనా?...'

'అబ్బ, ఏం గడుసువారు?' అయితే ఇప్పుడు నా మనస్సులో ఏమనుకుంటున్నానో చెప్పండి!' అంతకంతకీ నాలో చిలిపి తలపులు చిరుకెరటాలై కదిలాయి.

'మనసిచ్చిన మగువను గుండెలకు హత్తుకోకుండా అమూల్యమైన సమయాన్ని కబుర్లతో గడిపేస్తారెందుకు? నా కళ్ళు చెప్పటంలేదూ?—తమలో ప్రతిబింబాలను చూసుకోమని! నా మనస్సు చెప్పటం లేదూ?—హృదయవీణ శ్రుతులు చేసుకుంటున్న మధురస్వరాలు వినమని..'అనికదూ నీ మనస్సులో అనుకుంటున్నావు!'

అతని చిరునవ్వుల తళతళల తాకిడికి కుంచించుకుపోయి నేను అతని పరిహాసాల తాకిడికి మూగదానినయిపోయాను. ఊపిరి తీసి విడిచేటంతలో అతని బాహువులు నా తనువుకు గొలుసులువేసి అతని విశాలహృదయానికి హత్తుకున్నాయి. ఉక్కిరి బిక్కిరి అయిన తనువు పులకించి పరవశించింది.

'అనూ! అనూ! ...' అతని పిలుపులోని మాధుర్యానికి, తన్మయతకు వివశురాలనయ్యాను.

'ఇదంతా కలకాదు కదా!' అన్నాడతను.

'కాదు. మన అనురాగమంతటి సత్యం!'

'ఎందుకో గుండెల్లో పొంగి పొరలే ఈ ఆనందం భయపెడుతోంది రాధా!'

'...ఎందుకు మీకీ ఆవేదన! మన అనురాగానికి పెద్దల అంగీకారం లభించింది. మన కోరికలు ఫలించాయి. ఇంకా మీదు

గతాన్ని తలుచుకొని బాధపడటం నాకేం బాగోలేదు.'

'నేనుకూడ మామూలు మనిషినే కాదా! అందుకనే వరించివచ్చిన అదృష్టాన్ని కూడ ఒక్కసారిగా నమ్మలేను...ఏదో భయం అంతర్గతంగా అలా ఉంటూనే ఉంటుంది. దాన్ని తొలగించటం ఒక్క కాలానికే సాధ్యం ... ఈ శుభవార్త వింటే వదిన ఎంత ఆనందిస్తుందో! ...'

'ఆ తర్వాత మీ రెప్పుడూ ఆమెను చూడలేదా?'

'లేదు. బాబు పుట్టాడని తెలిసింది. కాని, ఆమె ఆరోగ్యం బాగుండటం లేదుట...అన్నయ్య ధోరణి మారలేదు... అన్నపూర్ణమ్మగారెప్పటిలాగునే ఉంది. నా అన్నవాళ్ళ పరిస్థితులు తెలుసుకోటానికి ఇంటి దాసీది నాకు ఆధారమయింది. మళ్ళీ ఏ ముఖం పెట్టుకొని చూడటానికి వెళ్ళను?...'

ప్రస్తావన మారుద్దామని, '...రేపటి నుంచి నేను మీ దగ్గరికి రాకూడదు...' అన్నాను.

'ఏం?'

'ఏం అని అడుగుతారేమిటి, ఏమీ తెలియనట్లు?'

'నాకేం తెలుసు?...'

'పాపం, ఏమీ తెలియని పసివారు కదూ!...ఒళ్ళోకి తీసుకొని లాల పోయా లన్నారు కాదు...'

'ఈ వయస్సులో అంతకన్న అదృష్టం ఏముంది?' అని అంటూ నా అరచేతుల్ని తన బుగ్గలకి రాచుకున్నాడు అతను. అతని ఒళ్ళు ఇంకా వెచ్చగా ఉందని అప్పుడుకాని గ్రహించలేదు నేను...'

'...అబ్బ. ఇంకా మీ ఒళ్ళు వెచ్చగా ఉందేమిటి?' అని ఒళ్ళంతా నిమిరి చూసాను.

అతను నవ్వేస్తూ, '...నువ్వు సరసని ఉంటే ఒళ్ళు వెచ్చగా ఉండదూ?' అన్నాడు.

'మీ పరిహాసాలకేమిగాని...మీ కింకా ఒంట్లో బాగ లేదని నాకు చెప్పరేం? మిమ్మల్ని చూస్తే నాకందుకనే భయం! ఏదీ పైకి చెప్పుకోరు....సంసారం గుట్టు రోగం రట్టు అన్నారు పెద్దలు. కాని, మీరే ఒక పెద్దగుట్టు....'

'నీ పట్టులో ఆ గుట్టు బట్టబయ లయిందిగా!....పిచ్చిదానా? ఎందుకంత కంగారు? నువ్వు ప్రక్కనే ఉంటే అన్ని బాధలు, అన్ని రోగాలు నన్ను విడిచిపెట్టి పారిపోతాయి. వాటికి నువ్వంటే అంత భయం తెలుసా!'

'నన్నిలా మభ్యపెట్టద్దుకాని, ప్రొద్దున్నే నాన్నగారికి చూపించుకొని మందు వేసుకోండి. లేకపోతే నేను మీతో మాట్లాడను....' అన్నాను గోముగా.

'మందు వేసుకుంటే మరి నాదగ్గరే ఉంటావా?'

'అబ్బ, ఎంత ఆశ?'

'మరి నీ మీద ఆశ లేకపోతే మరి దేనిమీదుంటుంది?'

'ఊ! అల్లరివారై పోతున్నారు!'

'నీవు నేర్పిన విద్యయే నీరజాక్షి!...'

'ఇది మరీ బాగుంది!'

'అవును నీ చక్కదనంలా ... నీ కను చూపులు పెట్టే చక్కిలిగింతల్లా...'

'అబ్బ...నేనింక ఉండలేను, నన్ను వదలి పెట్టండి....'

'కోపంలో కూడ నీ ముద్దు మోము ముద్దు లొలుకుతుంది సుమా!'

'ఊఁ!'

'ఉండలేనంటే దానివి విడిపించుకొని వెళ్ళి పోవేం? మనస్సు వెనక్కు లాగుతోంది కదూ!...'

నా పట్టు సడలిపోయింది. అతని గుండెల్లో నా నవ్వులు దాచుకున్నాను. అతని పెదవుల స్పర్శ నా ముంగురుల చివళ్ళపై విద్యుత్తును ప్రసరించింది. ఆ విద్యుత్ప్రవాహము ఒళ్ళంతా ప్రాకి నేను సోలిపోకముందే అతని కౌగిలి విడిపించు కొన్నాను. 'మీ రిక నిద్రపోండి.'


'పోనీ, కలలోనైనా తిరిగి నీ దర్శనమి స్తావా?....'

'...మీ కలల్లోకి వస్తే నన్నెక్కడికో తీసుకుపోయి తిప్పేస్తారు బాబు. నాకు కాళ్ళు లాగుతాయి. నేను రాను బాబూ!...'

'నా కలల్లో నిన్ను నడిపిస్తాననుకు న్నావా రాధా!....పూల పల్లకిలో నిన్ను కూర్చోబెట్టి తెలిమబ్బులపై తేలియా డించనూ!'

'అవును .... మీతో కూడిన మధుర స్వప్నాలంటే నా కెంతో ఇష్టమైన ... మరి, కొంతసేపటిలో ఎలానూ కలలోకి వస్తానుగా!....బై బై!....' అని అతన్ని నవ్విస్తూనే గుమ్మం లోపలికి పారి పోయాను.

భవిష్యత్తును గురించి మధురోహలతో తేలియాడుతూ మత్తుగా కళ్ళు మూసుకున్నాను. (ఇంకా ఉంది)



గాయని అయిన నటి సుమిత్ర



పెండ్లి చేసిన మేలు

✷ నెల్లూరులో స్నేహితుల యింటి పెండ్లికి వెళ్ళింది, ఎనిమిదేండ్ల బాలిక ఒకతె. మంగళహారతి పాడింది. ఆ చిన్నారి స్వరం, ఆ పొన్నారి అందం ఒక చిత్ర నిర్మాతకు నచ్చింది. మేము 'సువర్ణమాల' సినిమా తీస్తున్నాము. నువ్వు అందులో వేషం వేస్తావా? అని అడగడం, ఆమె తండ్రి సమ్మతించడం, మద్రాసుకు రావడం జరిగింది. ఆమె పేరు సుమిత్ర.

'సువర్ణమాల' చిత్రం కాగానే, నెల్లూరికి పయనం కట్టింది. రంగు రుచి వూరికే వస్తుందా? సింహపురిలో భరతనాట్యం, సంగీతం నేర్చుకుంది. 'తిలోత్తమ'లో వేషం వుంది అంటూ సుమిత్రకు కబురు వచ్చింది. కొండంత ఆశతో వచ్చింది. 'ఆ పాత్రకు నువ్వు చిన్నదానివి అవుతావు' అని దర్శకుడు చెప్పడంతో నిరాశ చెందింది. ఎప్పటికయినా నటిని కావాలి అన్న పట్టుదల ఆమెను ఆవరించింది.

నృత్య, సంగీతాల్లో శిష్యరికం

నెల్లూరునుండి మద్రాసుకు మకాం మార్చింది. వెంపటి చినసత్యం దగ్గర నృత్యాభ్యాసం చేసింది. త్యాగరాయనగర్ రామన్‌వీధిలో యిల్లు తీసుకుంది. ప్రతి రోజూ రాగాలు ఆలాపించే అలవాటు సుమిత్రకు వుంది. ఒకరోజున సంగీత దర్శకుడు చాంద్ సుమిత్ర పాటను విన్నారు. ఆమె చేత రామినీడుగారు దర్శకత్వం వహించిన 'బంగారు సంకెళ్లు'లో పాడించారు. అప్పటి నుండి సినిమాల్లో పాటలు పాడాలన్న కాంక్ష బయల్దేరింది. 'సతీ అనసూయ, శ్రీ కృష్ణాంజనేయ యుద్ధం, చిట్టి తల్లి, వూరికి వుపకారి, సికింద్రాబాద్ సి. ఐ. డి.' చిత్రాల్లో పద్యాలు, పాటలు పాడింది. హెచ్. ఎం. వి. లో వెంకటేశ్వరస్వామి పై చక్రవర్తితో కలిసి ప్రయివేటు రికార్డు నిచ్చింది.

నాటకానుభవం

సినిమాల్లో పాటలు పాడాలన్న ఆసక్తి, నాటకాల్లో వేషాలు వెయ్యాలన్న తలంపు సుమిత్రకు వుంది. చింతామణిగా ఆంధ్ర దేశంలో సుమిత్రకు మంచిపేరు వుంది. మధురవాణి (కన్యాశుల్కం) దేవదేవి (విప్రనారాయణ) నక్కుబాయి పాత్ర పోషణలో తనకంటూ ఒక ప్రత్యేకబాణీని యేర్పరచుకుని, నాటకాన్ని రక్తి కట్టిస్తుంది, సుమిత్ర. 'శ్రీ కృష్ణరాయబారం'లో కృష్ణుడి వేషం కూడా ధరించింది.

సినిమాల్లో నటించే వుద్దేశం లేదా? అన్న నా ప్రశ్నకు నవ్వి 'ఎవరు యిస్తారండీ. వాళ్ల నిబంధనల ప్రకారం నడిచే వాళ్ళకయితేనే సినిమాల్లో వేషాలు దొరుకుతాయి. పైగా రికమెండేషన్సు కావాలి' అంది సుమిత్ర.

ఆశ ఫలిస్తుందా?

'భగవత్ కృపవల్ల నాకు మంచి కంఠం వుంది. నాకు సినిమాల్లో పాటలు పాడాలి అన్న ఆశ వుంది. నాకు సరయిన అవకాశాలు యిస్తే, మంచి గాయనిగా రాణించగలనన్న నమ్మకం నాకు వుంది' అంది గాయని సుమిత్ర.

— శ్రీనివాస్ ●

మీకు తెలుసా?

'ఇన్‌స్పెక్టర్ భార్య' చిత్రంలో అమ్మవారి జాతరకోసం, ఆంధ్రానుండి దాదాపు వందమంది వివిధ విన్యాస ప్రదర్శనలకోసం వచ్చి పాల్గొన్నారు.

వర్షం కురిసినా, లెక్కపెట్టకుండా ప్రేక్షకులు 'మానవుడు—దానవుడు' చిత్రాన్ని చూస్తున్నారు.

ఈ పాట రఘురామయ్య చేత గబ్బిట వెంకటరావు ఆంజనేయ పాత్రను పోషింపచేస్తున్నారు. ఈ చిత్రానికి కడారు నాగభూషణం దర్శకత్వం నిర్వహిస్తారట.

ఏ. వి. ఎమ్. నిర్మిస్తున్న చిత్రంలో శోభన్‌బాబు చెల్లెలుగా చంద్రకళ, కృష్ణ చెల్లెలుగా లక్ష్మి నటిస్తున్నారు.



అతనంటే నాకు ప్రాణం. అతన్తో ఎట్లా చెప్పేది?
"అయ్యో, నే నేం చేసేది? మా ఇద్దరి మధ్య నోటి దుర్వాసన అడ్డు రావటం సహించ లేక పోతున్నాను"
తరువాత, ఒక రోజున రాధ స్నేహితురాలు, కుసుమ కాలక్షేపం కోసమని వచ్చింది.
"అల్లా దిగాలుగా ఉన్నావేం, రాధా?"
"రమేష్ నోటి దుర్వాసన...అతను దగ్గరికి వచ్చినప్పుడల్లా, దానిని భరించ లేకుండా ఉన్నాను"
"బినాకా గ్రీన్‌తో దానిని వదిలించుకోటం చాలా తేలిక. దుర్గంధమును కలిగించే సూక్ష్మ క్రిముల నిర్మూలించటానికి ప్రత్యేకంగా బినాకా గ్రీన్ తయారు చేయబడింది. అంతేకాదు, దుర్వాసన రాకుండా, నోటికి అధిక సంరక్షణను సమకూర్చే క్లోరోఫిల్ బినాకా గ్రీన్‌లో ఉంది".
"అతనంటే నాకు ప్రాణం. అతన్తో ఎట్లా చెప్పేది?"
"చెప్పనేల్లా, అతన్తో చెప్పాలా ఏంటి? ప్రస్తుతం అతను వాడే టూత్ పేస్టు తీసేసి బినాకా గ్రీన్ పెట్టు"
నెల తరువాత—
"నీవు గమనించావో లేదో గాని, రాధా, నాలో ఏదో మార్పు వచ్చినట్లు అనిపిస్తోంది. ఆఫీసులో పనివారందరూ నాతో చాలా ఆప్యాయంగా ఉంటున్నారు. నా కిప్పుడు ఎంతో నిబ్బరంగా ఉంది".
"అవునండీ, నాకూ అలాగా కనిపిస్తోంది"
ఆమెకు తప్పకుండా తెలుసు. బినాకా గ్రీన్ వారిని ఒకరి కొకరికి అత్యంత సన్నిహితులుగా చేసింది.
CIBA Cosmetics
50 g
Bi Binaca
Binaca Green
రోజంతా, మీ శ్వాసను తాజాగా మధురంగా ఉంచగల, ప్రకృతి యొక్క స్వకీయ దుర్గంధ నివారిణి క్లోరోఫిల్ బినాకా గ్రీన్‌లో గలదు.
pcm/co/13a tel



'ఇల్లు–ఇల్లాలు' అవుట్ డోర్ లో వాణిశ్రీ, ప్రమీలత, దర్శకుడు పి. చంద్రశేఖరరెడ్డి,

సినిమా

చలం కలకత్తా పయనం

గత నాల్గయిదేండ్లలో ప్రేక్షకుల ప్రత్యేక అభిమానాన్ని చూరగొన్నాడు చలం. ఆయన నిర్మించిన సినిమాలకు ప్రజాదరణ లభించింది. పరిశ్రమలో అంతస్తు పెరిగింది. గత యేడాది శ్రీరమణ చిత్ర 'మట్టిలో మాణిక్యం' అనేడి సందేశాత్మక చిత్రాన్ని నిర్మించింది. ఆ చిత్రానికి భారత ప్రభుత్వం ప్రాంతీయస్థాయిలో ఉత్తమ బహుమతి నిచ్చినట్లు ప్రకటించింది.

బహుమతీ ప్రదానం జూలై నాలగన తేదీన కలకత్తాలో జరుగుతుంది. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అధ్యక్షంలో అవార్డు ఫంక్షన్ జరుగుతుంది. 'మట్టిలో మాణిక్యం' నాయకుడు చలం, నటి జమున, రచయిత రాజశ్రీ జూలై 3న విమానంలో కలకత్తాకి పయనం అవుతారు.

సినిమా డైరీ

● సినీ—సహజా పిక్చర్స్‌వారి పూర్తి రంగుల చిత్రం బాల భారతంను గూర్చి జూన్ 28న, వారి ఆఫీసులో పత్రికేయులను సమావేశపరచి, నిర్మాత సి. హెచ్. ప్రకాశరావు దర్శకుడు కె. కామేశ్వరరావు, జి. కె. రాము, ఎస్. కృష్ణారావు, ఆరుద్ర గార్లు వివరించారు.

● శ్రీ కళాలక్ష్మీ ప్రొడక్షన్స్ 'శ్రీరామాంజనేయ యుద్ధం' పూర్తి రంగుల చిత్రం పాటల రికార్డింగ్ జూన్ 29న విజయా గార్డెన్స్‌లో ప్రారంభం అయింది. కె. కామేశ్వరరావు దర్శకుడు.

● లక్ష్మీ ఆర్ట్స్ మొదటి చిత్రం పాట రికార్డింగ్ జూన్ 29న జెమినీలో ప్రారంభమైంది. కొసరాజు పాటను, హనుమంతరావు వద్ద, ఈశ్వరి పాడింది. గిడుతూరి సూర్యం దర్శకుడు.

● రామ విజేతా ఫిలింస్ 'రామరాజ్యం' షూటింగు జూన్ 21, 22 తేదుల్లో విజయాలో జరిగింది. జగ్గయ్య, సావిత్రి, రోజారమణి, దీక్షిత్, సీతారాం పాల్గొన్నారు. కె. బాబురావు దర్శకుడు.

● ఉమా ప్రొడక్షన్స్‌వారి రంగుల చిత్రం 'కత్తుల రత్తయ్య' యిప్పటికి 11 రీళ్ళు పూర్తయింది. కె. ఎస్. ఆర్. దాస్ దర్శకుడు.

● పద్మశ్రీ పిక్చర్స్‌వారి రంగుల చిత్రం షూటింగు జూలై 2 నుండి 10 వరకు సారథిలో జరుగుతుంది. పి. పుల్లయ్య దర్శకుడు.

దర్శకునికి ఆహ్వానం

'మట్టిలో మాణిక్యం' చిత్రానికి దర్శకత్వం నిర్వహించిన బి. వి. ప్రసాద్‌కు భారత ప్రభుత్వం ఆహ్వానం అంపింది. దాన్ని పురస్కరించుకుని బి. వి. ప్రసాద్ కూడా కలకత్తా వెడుతున్నట్లు, యిటీవల ప్రతాప్ ఆర్ట్స్ ప్రొడక్షన్స్ ఆఫీసులో కలిసినప్పుడు వెల్లడించారు.

ప్రస్తుతం చలనచిత్ర నిర్మించే చిత్రానికి, నవశక్తి పిక్చర్స్‌కి, 'బందిపోటు భీమన్న' బ్రహ్మయ్య నిర్మించనున్న చిత్రానికి బి. వి. ప్రసాద్ దర్శకత్వం నెరవమన్నట్లు, ఆయన చెప్పారు.

కవి, గాయకుల పోటీ !

గతవారం శ్రీధర్ ప్రొడక్షన్స్ ఆఫీసులో ఒక మధురమైన పాటను విన్నాను. ఆ పాటకు కవి ఎంత అందమైన రూపాన్ని యిచ్చాడో, గాయకులు అంతకంత మధురిమను తమ గానంలో చూపించారు.

'జీవితం' చిత్రానికిగాను డాక్టర్ నారాయణరెడ్డి వ్రాసిన ఆ పాటయొక్క పల్లవి యిదే.

"ఇక్కడే కలుసుకున్నాము,
ఎప్పుడో కలుసుకున్నాము.'

ఈ పాటను కొత్తగాయకుడు, రామకృష్ణ, ప్రముఖ గాయకి సుశీలతో పోటీపడి పాడినట్లు నాకు అనిపించింది. ఈ యుగళగీతాన్ని అవుట్‌డోర్‌లో నాయికా నాయకులపైన చిత్రీకరిస్తామని దర్శకుడు కె. ఎస్. ప్రకాశరావు చెప్పారు.

పైసంస్థను గిరిబాబు, సూర్యచంద్రరావులు కలిసి నిర్మించారు. సి. ఆనందారామం విరచితమైన 'ప్రేమసూత్రం' నవలను కొన్ని అవసరమైన మార్పులనుచేసి, భమిడిపాటి కలం రూపొందించిన చక్కటి యితివృత్తమే 'జీవితం'చిత్రం. ఈచిత్రంలో రమేష్‌నాయుడు సరిగమల అందువదుతున్నారు. ముఖ్యపాత్రలను శోభన్‌బాబు, శారద, జయంతి, క్రిష్ణంరాజు, వివేకానందమూర్తి, జయ, నిర్మల పోషిస్తున్నారు. ఛాయను జె. సత్యనారాయణ, కూర్పును గోపాలం నిర్వహిస్తున్నారు. అక్టోబరు విడుదల.

సీతగా హేమమాలిని

వెండితెర స్వప్నసుందరిగా హిందీ చిత్ర ప్రేక్షకులచే ప్రశంసింపబడే దక్షిణాదినటి హేమమాలిని సీత పాత్రను పోషించడానికి అంగీకరించినట్లు తెలిసింది. ఇక దర్శకత్వం మాట అంటారా? 'పర్ణశాల, పాండవ వనవాసం, హిరణ్యకశిపుడు'లాంటి బాక్సాఫీస్ చిత్రాలకు సారథ్యం వహించిన కమలాకర కామేశ్వరరావుగార్ని వేరే చెప్పాలా?


విధి బలీయం

అనగనగా ఒక ఇల్లు. ఆ యింటికి ఒక్కగా నొక్క వారసుడు. అతగాడికి జబ్బు చేసింది. జబ్బు నయం కావడానికి స్విట్జర్లాండ్ వెళ్ళవలసి వచ్చింది. ఆ జీవితయాత్ర విమానమెక్కడమే. ఒక్కగా నొక్క కొడుకును దక్కించుకునేందుకు, అతడి మాతాపితలు. కుర్రవాడ్ని విమానం ఎక్కించారు. వాళ్ళ మామయ్యతో.

విధి బలీయం అంటారే, అదే జరిగింది ఆ కుర్రవాడికి. స్విస్ వెళ్ళవలసిన విమానం కూలిపోయింది. దైవకృపవుండడంవల్ల, కుర్రవాడు ప్రాణాలతో బయటపడ్డాడు, కానీ, ఏం లాభం? తిండి, నీరు దొరకని ఎడారిలో పడ్డాడు. అతనికి కుక్కపిల్ల, జంతువులు తోడుగా దొరికాయి. ముక్కుపచ్చలారని పసిబాలుడ్ని. విధి ముప్పుతిప్పలు పెట్టింది. చివరికి; ఆ పసివాడు ఏమయ్యాడు? తన స్వగృహానికి వచ్చాడా? ఎడారిలో ఎలా మసలగలిగాడు? అనేడి ప్రశ్నలకు సమాధానం కావాలంటే వి. పూర్ణచంద్రరావు నిర్వహణలో ఈస్ట్‌మన్ కలర్‌లో తయారవుతున్న 'పాపం పసివాడు' చిత్రం చూడవలసిందే. ఈ చిత్రానికి గొల్లపూడి రచయిత. దర్శకత్వాన్ని ఐ.ఎన్. రామచంద్రరావు, నాయుడు కృష్ణ. సంగీతాన్ని సత్యం నిర్వహించారు.

కృష్ణకు దొరికిన మంచిపాత్ర


ఇటీవల కృష్ణ హీరోగా నటించిన 'అబ్బాయిగారు—అమ్మాయిగారు, ఇన్‌స్పెక్టర్ భార్య, మరపురాని తల్లి' చిత్రాల రషెస్‌ని చూశాను. కృష్ణ నటనలో మెచూరిటీ వచ్చింది బాగా. చెప్పేగంతో వైవిధ్యం కనిపించింది. ఒక చక్కటి సాంఘిక కథా నాయకుడు అయ్యే గ్రీన్‌మార్కు గోచరించింది. కృష్ణ చాలా అదృష్టవంతుడు. ఎందుకంటారా? ఏ. వి. ఎమ్. సంస్థ నిర్మించే చిత్రంలో ఉదాత్తమైన పాత్ర దొరకడమే. తన గారాబు చెల్లెలికోసం, అన్నం పున్నెం ఎరుగని భార్యను దూరం చేసుకొని, విలపించే పాత్ర అది. అతడి చెల్లెలిగా లక్ష్మి, భార్యగా చంద్రకళ నటిస్తున్నారు.



'మా యింటి వెలుగు'లో వి. నిర్మల

హీరోగా శోభన్‌బాబు

ఏ. వి. ఎమ్. నిర్మిస్తున్న అదే చిత్రంలో శోభన్‌బాబు కథానాయకుడి పాత్రను ధరిస్తున్నారు. తల్లికోసం, గర్వంతో కన్నుమిన్ను గానని భార్యను గృహ బహిష్కారం చేసిన ఉదాత్త నాయకుడే శోభన్‌బాబు. తల్లిగా సావిత్రి, భార్యగా లక్ష్మి నటిస్తున్నారు. ఈ చిత్రానికి ఎన్. ఆర్. నంది మాటలను, సత్యం సంగీ



పాపం పసివాడు లో మాస్టర్ రాము



రామవిజేతా 'రామరాజ్యం' చిత్రం ప్రారంభోత్సవంలో కెమెరా స్విచ్ ఆన్ చేస్తున్న లక్ష్మీ ఫిలింస్ శివరామకృష్ణయ్య గారితో దర్శకుడు బాబూరావు, నిర్మాత ప్రభాకర్.

గాన్ని; మారుతీరావు ఛాయను, పట్టు దర్శకత్వాన్ని నిర్వహిస్తున్నారు. విజయా విడుదల.

పేరు ఎలా కుదిరింది?

సుభాషిణీ ఆర్ట్స్ పిక్చర్స్ నిర్మిస్తున్న సాంఘిక చిత్రానికి 'వింత దంపతులు' అన్న పేరు ఎలా కుదిరింది? అని నిర్మాత, దర్శకుడు కె. హేమాంబరధరరావును అడిగాను. ఈ చిత్రంలో మూడు జంటలు కనిపిస్తాయి.


జమున—కృష్ణంరాజు; నాగభూషణం—కృష్ణకుమారి; జయ—చంద్రమోహన్.

ఈ మూడు పెళ్ళిళ్ళు వింత పరిస్థితులలో, విచిత్ర ధోరణుల్లో జరుగుతాయి. అందుచేత యీ చిత్రానికి 'వింత దంపతులు' అన్న పేరు సరిపడుతుంది, అని చెప్పారు హేమాంబరధరరావు.

పై చిత్రానికి కథ, మాటలను భమిడిపాటి వ్రాశారు. సాంకేతికవర్గం: ఛాయ: శేఖర్—సింగ్; నిర్మాణం: శ్రీమ హేం ద్ర. సంగీతం: కోదండపాణి, కూర్పు: గోపాలం కళ: బి. ఎస్. కృష్ణ, విడుదల: పూర్ణా.

* * *

పై చిత్రం విడుదలకాగానే, శోభన్ బాబు నాయకుడిగా మరొకచిత్రాన్ని ప్రారంభిస్తున్నట్లు, హేమాంబరధరరావు చెప్పారు. ఈ చిత్రానికి భమిడిపాటి కథకుడు. నాగభూషణం సుఖపాత్రధారి



జాన్ స్పెక్టర్ ఫార్ములో చంద్రకళ, కృష్ణంరాజు

హస్తవాసి వున్న డాక్టరు

రామవిజేతా ఫిలింస్ వారి నాలుగవ చిత్రం 'రామరాజ్యం'లో హస్తవాసి వున్న డాక్టరుగా జగ్గయ్య, ఆయన సహధర్మచారిణిగా సావిత్రి నటిస్తున్నారు. ఈ చిత్రం షూటింగు జూన్ 21 న విజయా స్టుడియోలో కోలాహలంగా ప్రారంభమైంది. లక్ష్మీ ఫిలింస్ అధినేత శివరామకృష్ణయ్య స్విచ్ ఆన్ చెయ్యగా, తొలిషాటు దేవతామూర్తుల పటంపై చిత్రీకరించబడింది. ఆనాటి కార్యక్రమానికి కె. వి. రెడ్డి, చక్రపాణి, గుమ్మడి, రాజబాబు, నారాయణరెడ్డి, సేన్‌గుప్తా లాంటి పెద్దలు వచ్చి, యువకులిద్దరికీ శుభాశీస్సులు పలికారు. మొదటి షెడ్యూలు రెండురోజులు జరిగింది.

'రామరాజ్యం' కథకి ప్రోలాప్రగడ సత్యనారాయణ వ్రాసిన 'దీపశిఖ' నవల ఆధారం. సినిమా రచన్ను భమిడిపాటి సమకూర్చారు. ఈ చిత్రంలో జగ్గయ్య, సావిత్రి, ఎస్వీ రంగారావు, గుమ్మడి, రాజబాబు, అల్లు రామలింగయ్య, ప్రభాకరరెడ్డి, లకనం మరియు చంద్రకళ ప్రధానపాత్రలను పోషిస్తున్నారు. డాక్టర్‌గారి తమ్ముడు పాయరుగా కొత్త నటుడు సత్యనారాయణ దీక్షిత్ నటించడం ఒక విశేషం. లక్ష్మీ ఫిలింస్ విడుదల. నిర్మాత: కె. ఏ. ప్రభాకర్; దర్శకుడు: కె. బాబురావు.

లక్ష్మీ ఆర్ట్స్

రష్యా అనుభవాన్ని తెలుగు సినిమాల్లో చూపెట్టాలన్న ధ్యేయం వున్న వ్యక్తి గిడుతూరి సూర్యం. సినిమా శాఖలన్నిటిలో అనుభవం సంపాదించిన వ్యక్తి. ఇప్పుడు లక్ష్మీ ఆర్ట్స్ పేరిట స్వంత సంస్థను స్థాపించారు. కథను ఆయనే వ్రాశారు. మాటలను దాసరి నారాయణరావు చేత వ్రాయించారు. దర్శకత్వాన్ని గిడుతూరి చేపట్టారు.

జూన్ 29 న కొసరాజు వ్రాసిన పాటను, సాలూరి హనుమంతరావు ఆధ్వర్యంలో ఎల్. ఆర్. ఈశ్వరిచేత, జెమినిలో రికార్డింగ్ జరిపించారు. ఈ చిత్రానికి దేవరాజ్ ఛాయను, కందస్వామి కూర్పును, భాస్కరరాజు కళను నిర్వహిస్తారు. ప్రధాన తారాగణం: రామకృష్ణ, జ్యోతిలక్ష్మి, రాజశ్రీ, ప్రభాకరరెడ్డి, త్యాగరాజు, కె. వి. చలం, మీనాకుమారి. —శ్రీనివాస్

అధర్వ వేదీయ భావనోపనిషత్

భావనా పద్ధతి సహితం. సంపాదకుడు—యోగాసనరత్న శ్రీ యశ్వంతసింహ. క్రౌను సైజు 11+20 పేజీలు. వెల లేదు. ప్రాప్తిస్థానం—శ్రీ యశ్వంతసింహ, 25—బి, సెయింట్ జాన్ రోడ్, సికింద్రాబాదు—26.

యోగసాధన మూలంగా శక్తిని సాధించే పద్ధతి మన భారతీయులలో ప్రసిద్ధం. ఆ యోగ సాధకులలో పేరుపడినవారు శ్రీ యశ్వంతసింహ గారు. 75 ఏండ్లను దాటిపోయినా ఏదో యువకుని వలెనే కానవస్తారు ఈ యోగశక్తి వల్లనే! శ్రీ విద్యోపాసకులైన వీరు స్వయం సాధన చేస్తూ, ఆ విద్యను అర్హులైన ఇతరులకున్నూ బోధిస్తున్నారు. శ్రీ యశ్వంతసింహగారు ఉపాసకుల ఉపయోగార్థం అధర్వ వేదానికి సంబంధించిన భావనోపనిషత్తును, భావనా పద్ధతితో కూడా ప్రకటించారు.

ఈ ఉపనిషత్తు శ్రీ విద్యకు సంబంధించిన ఎన్నో విషయాలను వివరిస్తున్నది. దీనికి అనుబంధంగా 'భావనా పద్ధతి స్వరూపంగా' వివరించబడింది. భావనా రూపమైన పూజా పద్ధతి—పూజాద్రవ్యాలు అక్కరలేకుండా— ఎట్లు ఉండవలెనో సులభ పద్ధతిలో తెలుపబడింది. సాధకులందరికీ ఉపయోగపడుతున్నట్టి యీ చిన్న పుస్తకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. అయితే—ఇది చదివిన వారికి శ్రద్ధ, భక్తి, ఆసక్తి ఉండాలి. ఈ మూడే దీని సారాంశం. ఆస్తికులైన సాధకులకు ప్రాప్తి కలిగే అవకాశం కలిగిస్తుంది.

దీనిని శ్రద్ధగా చదివి సాధన చెయ్యడానికి ఇతరులకు కూడా ఆసక్తి కలుగుతుంది. ఇందు మొదటి 11 పేజీలలో శ్రీ యశ్వంతసింహగారి వైశిష్ట్యం ఇతరుల మూలంగా తెలుపబడింది. వీరు కాశీ, నాసిక, పూరీ, శృంగేరీలలోని పీఠాధిపతుల ప్రశంసలు పొందారు. హృషీకేశ్‌లోని స్వామి శివానందులవారి వద్ద 'యోగాసన రత్న' బిరుదాన్ని స్వీకరించారు. గాయత్రి పీఠాధిపతులు శ్రీ విద్యాశంకర భారతీస్వామి వారు, శ్రీ వేదాల— తిరువేంగళాచార్యులు గారు, శ్రీ మల్లాది—సూర్యనారాయణశాస్త్రి గారు, శ్రీ కరుగుంటి సీతారామభట్టాచార్య, డాక్టర్ రంజన్ పాండెయు, కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ శ్రీ శేష సూర్యనారాయణ శాస్త్రి— ఇంకా ఎందరో పెద్దలు ప్రశంసించారు. ఆచార్య రాయప్రోలు, పండిత చెలమచర్ల, రాకర్ వెంకటేశ్వర్లు, శ్రీ కొప్పరపు లక్ష్మణశాస్త్రి మొదలగు వారు పద్యాలు వ్రాసి అభినందించారు.

ఉదారహృదయులు, యోగివర్యులు అయిన శ్రీ యశ్వంతసింహగారు పరోపకారార్థం ప్రకటించిన ఈ గ్రంథం సాధనలో ఆసక్తిగల వారందరికీ ఉపయోగపడగలదని నమ్ముతున్నాను.

అహల్యా సంక్రందనము

సముఖ—వేంకటకృష్ణప్ప నాయక కృతము పాకెట్ సైజు 152 పుటలు. వెల, వరుసగా ప్రతి రూ. 2—50, లైబ్రరీ ఎడిషన్, రూ. 4—25 ప్రకాశకులు—యం. శేషాచలం అండ్ కో, మచిలీపట్నం, మదరాసు, సికింద్రాబాదు.

పుస్తకాలు

ఇది మూడాశ్వాసాల శృంగార ప్రబంధం. మధుర తంజావూరు మున్నగు ప్రాంతాలను ఆంధ్రులు, మహారాష్ట్రులు పాలించేకాలంలో వెలువడిన గ్రంథాలలో శృంగార కావ్యాలే ప్రముఖ స్థానాన్ని ఆక్రమించాయి. ప్రభువుల ఆస్థానాలలోని విద్వత్కవులేకాక ప్రభువులూ, వారి కొలువులో ఉన్న ఉన్నతోద్యోగులూ కూడా రసవంతాలైన శృంగార ప్రబంధాలను రచించి రసికులచేత ఔననిపించుకున్నారు.

అట్టి ప్రబంధాలలో సముఖ 'సముఖం వెంకటకృష్ణప్ప నాయకుని అహల్యా సంక్రందనం ఒకటి. దీనిని ఇదివరలో శృంగార గ్రంథమాల మద్రాసు వారూ, శృంగార కావ్యగ్రంథమండలి బందరు) వారూ కొన్ని దశాబ్దాల క్రితం ప్రకటించియే ఉన్నారు. అయినా యిప్పుడు ఆ సంస్థలూ లేవు. వారి గ్రంథాలూ దొరకవు. సంప్రదాయ సాహిత్యాన్ని క్రమంగా చక్కని ఆకృతిలో ఎంతో అందంగా ప్రకటిస్తున్న ఎమెస్కో వారు—ఆపద్ధతిలోనే దీన్ని ప్రకటించి అలభ్యంగా వుండే ఆ ప్రబంధం లభ్యమయేటట్లు చేశారు.

ముద్రిత గ్రంథాలనూ, ఓరియంటల్ లైబ్రరీలోని ప్రాచీన దీర వ్రాత ప్రతినీ, ధరణిదేవుల రామయమంత్రి రచించిన దశావతార చరిత్రనూ

- **ఒక్క రూపాయి అయినా సరే పోగొట్టుకోను!—వహీదా**
- **ముంతాజ్‌కి పెళ్ళి అయిందా?**
- **ఉన్న ఒక్కణ్ణీ పెంచితే చాలు!—నూతన్**

ప్రముఖ నటి వహీదా రెహమాన్ యీ మధ్య కుంభకోణంలో తమ మేనల్లుడి వివాహానికని—బంధు మిత్రులతో కార్లలో బయలు దేరటం జరిగింది బొంబాయినుంచి బయలుదేరే దారిలో ఖండాలా అనే ప్రాంతంలో యీ పెళ్ళిబృందం కార్లలో ఒకకారు ఏదో రిపేరు వచ్చి ఆగిపోయింది. ఖండాలాలో నటుడు మెహమూద్‌కి ఒక చక్కని బంగళా ఉన్నది. చీకటి పడింది. గనుక, కారురిపేరు కావలసి ఉందికనుక, ఆరాత్రి వారు ఆబంగళాలో విశ్రాంతి తీసుకున్నారు. సహిగా ఉదయానే లేచి చూసె సరికల్లా అయిదువేల రూపాయల మొత్తంతో ఉన్న ఆమె హాండ్‌బేగ్ కనిపించలేదు.

ఉదయానికల్లా ఆమె మేనల్లుడి పెళ్ళి సమయం వచ్చింది. మార్గ మధ్యంలో సరిగా ఏర్పాటు చేసుకుని ఆమెవారు అనేక గంటల తరువాత ఎలాగయితేనేం కుంభకోణం చేరుకున్నారు. అక్కడ ఆమె ప్రయివేటు మూడువందల రూపాయలున్న తన పర్సును పోగొట్టుకొన్నాడు. అంటే ఎవరో కొట్టేశారన్నమాట!

వహీదా తన డబ్బు గురించి పోలీసులకు రిపోర్టు చేసింది. 'ఒక పెద్ద సినిమాతారవి చాలా చిన్న మొత్తం కదా!' అని ఒక్కాయన అంటే 'డబ్బు పోగొట్టుకోవటం నాకు యిష్టం ఉండదు. అది ఎంతయినా కానివ్వండి ఆఖరికి ఒక్క రూపాయి అయినా సరే!' అన్నది.

* * *

ముంతాజ్‌కి వచ్చినవాళ్ళు ఇద్దరు ముగ్గురు ఉన్నారు. మరి వాళ్ళలో ఎవర్ని పెళ్ళిచేసుకుంటుందో తెలీదు. జితేంద్ర—ఆమె మంచి స్నేహితులు, వాళ్ళ రెండు కుటుంబాలు బాగా సన్నిహితంగా కూడా ఉంటాయట! వాళ్ళిద్దరి మధ్యా పెళ్ళిని గురించి చర్చలు జరుగుతున్నాయిగాని, ఇంకా సెటిల్ కాలేదని కొందరంటున్నారు. ముంతాజ్‌ని పెళ్ళి చేసుకోవటానికి జితేంద్రకు అభ్యంతరాలేమీ లేవు గాని, ఆమె సినిమాలనుంచి విరమించుకున్నప్పుడు యీ వివాహం జరుగుతుందని కొందరంటున్నారు.

ముంతాజ్‌కి వచ్చిన యువకుడు ఇంకొకరున్నారు. అతన్ని పెళ్ళి చేసుకోవాలంటే సినిమాలనుంచి విరమించుకోవడమేగాక ఈదేశాన్ని కూడా వదలి పెట్టెయ్యాలి అతను నైరోబీ లో పెరిగిన మధ్యాని (గుజరాతీ) కుటుంబంలో ఉన్నాడు. ముంతాజ్, అతడు బాల్య స్నేహితులట!

ఏమయినా, ఇప్పుడు బొంబాయిలో సరికొత్త రూమరు ఏమిటంటే— జితేంద్రకి, ముంతాజ్‌కి పెళ్ళి అయిపోయిందని.

* * *

నూతన్‌కి ఇంకా పిల్లల్ని కనాలని ఆశలేమీ లేవు. ఉన్న ఒక్క కొడుకునీ పెంచితే చాలు! ఎక్కువ మంది పిల్లలకు బదులుగా ఏ ప్రయాసలూ లేకుండా సంతోషంగా పెంచుకోవచ్చునని కాబోలు నాలుగు కుక్కపిల్లల్ని కొన్నది. వాటి పేర్లేమిటో తెలుసా?..విస్కీ, బ్రాందీ, జిన్, సోడా.

—మోహన్ కుమార్

తెంప్రతించి, సంపాదకులు సరియైన పాఠాలను గ్రహించి చక్కగా సంస్కరించినందువల్ల గ్రంథం ఉత్తమంగా తయారయింది.

పరిష్కరణలలో ఎంత శ్రమపడినదీ సంపాదకుల 'పరిష్కరణము—పాఠనిర్ణయము' అనే శీర్షికలోని విషయం వల్లనే తెలుస్తున్నది. వారి పాఠనిర్ణయం సముచితంగా ఉన్నది. ఆశీర్షికలో కవి వాడిన విలక్షణ ప్రయోగాలున్నా చూప బడినవి.

దీనికి శ్రీ డి. చిన్ని కృష్ణయ్య (ఎం లిట్) గారు కూర్చిన 'అనుశీలనము' వన్నెకూరుస్తున్నది అహల్యా సంక్రందనులకథ—వైదిక వాఙ్మయంనుంచి ఏయే రూపంలో ఉన్నదీ వారు సహేతుకంగా వివరించారు. ఆయా సందర్భాలలో హృదయాన్ని ఆకర్షించే పద్యాలను ఉదాహరిస్తూ, వారు కథాకథనంలో తమ నేర్పును వెల్లడించరు. పరిశోధనాత్మకమైన వారి పీఠిక విద్వత్కవులకూ, పరిశోధకులకూకూడా ఎంతో ఉపయోగకరమైనది.

పుస్తకాలు

అహల్యా సంక్రందన ప్రబంధం ఈరీతిని అత్యుత్తమంగా వెలువడుటకు కారకులయిన ప్రకాశకులూ, పరిష్కర్తలూ, పరిశీలకులూ అభినందనీయులు. —ఆంగీరస

రమణ రచనలు

బుడుగు-2

శ్రీ ముళ్ళపూడి వెంకట రమణ చందమామ సైజు 116 పేజీలు. వెల రూ 3—50 ప్రతులకు, బుడుగు బుక్స్, ఏలూరు రోడ్డు, విజయవాడ—2

సీతా కళ్యాణం—ఇతర కథలు

ఎమెస్కో పాకెట్ బుక్కు. 162 పేజీలు. రూ 2—50 ప్రచురణ యం శేషచలంఅండ్‌కో మచిలీపట్నం మద్రాసు, సికింద్రాబాదు

రమణ రచన, బాపు చిత్రణ—రెండింటికీ అవినాభావమైన సంబంధమున్నది ఇది ఎనిమిదికి తావి అబ్బినట్టు ఇప్పుడీ 'బుడుగు' పాపాయిల మనస్తత్వాన్ని ప్రదర్శిస్తుంది వివిధ విషయాలపై బాలభాషలో వారి హావభావాల్ని వ్యక్త పరుస్తుంది డిటెక్టివ్, ఫామిలీ ప్లానింగు, ఎలెక్షన్లు, సినిమా రంగం లాంటి పెద్ద పెద్ద సమస్యలను పసిహృదయాలకు హత్తుకునేట్టు విశద పరుస్తుంది మొత్తం పుస్తకమంతటికీ సూత్రధారిణి 'సీగాన పెసూనాంబ' బాలసాహిత్యానికి ఇది మరి ఒక మణిపూస

*　*　*

పది కథల సంపుటి మొదటి కథే పుస్తకంపేరు తొలిపూజలందుకోవలసిన ఈ పద్నాలుగు పేజీల కథను తిరగేస్తుంటె, ఒక కాంటెస్టంలో పరవశులమై గడిపినట్టున్నదికాని, చదువుతున్నట్టు అనిపించలేదు. చిట్టి చిట్టి పదాలు, చిన్నారి వాక్యాలు ముక్తసరు వర్ణనలు—ఈ బాణీలో సంపూర్ణరామాయణమే వస్తె ఎంత బాగుండునో అని అనిపించగడునా ఉన్నికళ్యారతాం 'కళ్యాణాత్మకమైన ఆ విష్ణుకథ'కు తగిన హంగులో నడిచింది భాష, శైలి అన్ని విధాలా మార్గదర్శకమైన చక్కటి ప్రాసరచన కావ్యమిది మన కథాశాలలో శిల్పావ్యావహారికరచనలు పారంగా నిర్ణయించే పుంచిపోడే వస్తే, ఈ సీతాకళ్యాణం తొలిపరంగా రావాలి

కథారచనలో రమణ సిద్ధహస్తుడు తక్కిన తొమ్మిది కథలూ—సెరిబ్రల్ సినిమయా, లోకయాత్ర, తాంబూలాలు లిచ్చేశారు, వరలక్ష్మీవ్రతం, ఛాయలు, ఏకలవ్యుడు, భూషణం వైరాగ్యం, జలప్రళయం, సాక్షి ఈ పది కథలు మిక్‌శ్చర్ 'దిల్‌ఖుష్' దిల్ పసంద్'.

—శివకుమారి.

రెండు నవలల అనువాదాలు

1 **ఏటి అవతల** హిందీ మూలం గుల్షన్ నందా. తెనుగు అనువాదం. ఎ. అంజని ప్రతులకు. ఎమ్. శేషాచలం అండ్ కో. మచిలీపట్నం. మద్రాసు, సికిందరాబాదు వెల: రూ: 2—50.

2 **పాప పరిహారం** కన్నడ మూలం త్రివేణి. తెనుగు అనువాదం శర్వాణి. ప్రతులకు ఎమ్. శేషాచలం అండ్ కో, మచిలీపట్నం, మద్రాసు, సికిందరాబాదు వెల. రూ. 2—50

ఎమెస్కోవారు ప్రచురించిన ఈ రెండు నవలలలోను మొదటి నవల 'ఏటి అవతల' వ్రాసిన శ్రీ గుల్షన్ నందా హిందీ భాషలో బహుళ ప్రచారం పొందిన రచయిత. ఈ నవల హిందీ ప్రచురణ ప్రతులు అయిదు లక్షలదాకా చెల్లిపోవడాన్ని బట్టి దీని ప్రచారం ఎంతటిదో ఊహించుకోవచ్చును.

దీనిలో ఒక జమీందారు బీద కుటుంబంలో పుట్టిన గుడ్డిపిల్లని పెళ్ళి చేసుకుంటాడు. ఆ పిల్లని ఆ జమీందారు అన్న బలాత్కరించే సమయంలో జమీందారు అకస్మాత్తుగ వచ్చి ఆమె వాదుకుని సంరక్షిస్తాడు. తన కుమార్తె జగ్నాను జమీందారు కిచ్చి పెళ్ళి చెయ్యాలని అతని దివాన్జీ ప్రయత్నిస్తాడు. అందువల్ల గుడ్డిపిల్లమీద జగ్నాకు ప్రబలమయిన స్పర్థ ఏర్పడుతుంది గుడ్డిపిల్ల సవతి తల్లికి హరియా అన్న యువకునితో అక్రమ సంబంధం కొనసాగుతుంది జమీందారు అన్న తాగుబోతు. వ్యభిచారి తండ్రి ఆస్తి కాజెయ్యాలని ప్రయత్నించి విఫలుడవుతాడు. చిట్ట చివరికి కథ సుఖాంతమవుతుంది ఇలాగి ఈ నవలలో అడుగడుగునా పాఠకుల తహతహ, ఔత్సుక్యము రెకెత్తించడానికి కావలసిన హంగులన్నీ సమకూర్చారు రచయిత

సామాన్య పాఠకుల నెంతయినా ఆకర్షిస్తుంది దీ నవల అంతకన్న దీనిని గురించి ప్రత్యేకించి చెప్పవలసినదేమీ లేదు. అనువాదం కూడా మొత్తంమీద చదివిస్తుందిగాని, అంత చక్కగా కొనసాగలేదు. దానికితోడు అచ్చు తప్పులు కూడా అక్కడక్కడ కొట్టవచ్చినట్టు కనిపిస్తాయి.

ఇక రెండవ కన్నడ నవల రచయిత్రి శ్రీమతి త్రివేణి, శ్రీమతి శర్వాణిగారి తెనుగు అనువాదాల ద్వారా పాఠక లోకంలో బాగా ప్రసిద్ధి పొందినవారు. ఈమె రచనలలో అంతగా లోతుగాని, వైశాల్యం గాని కానరావని ఒక కర్ణాట సాహిత్య విమర్శకు లన్నారు. కాని సామాన్య సాంసారిక పరిస్థితుల చిత్రణలోను, స్త్రీల సున్నితమయిన మనోభావాల చిత్రణలోను శ్రీమతి త్రివేణి సిద్ధహస్తురాలు.

మన సంఘంలో మగవాడెన్ని చీకటి తప్పులు చేసినా అంతగా పట్టించుకోదు. కాని స్త్రీ గాని కాలు జారితే అధఃపాతాళానికే అణగద్రొక్కివేస్తుంది. ఈ దురన్యాయం వేలెత్తి వ్యంగ్యంగా నిర్దేశించి, న్యాయదృష్టి అవలంబించాలని చక్కగా నిరూపిస్తుంది దీ నవల

అలాగే అనువాదం కూడా చాలా హాయిగా సాగిపోతుంది అసలిది అనువాదమన్న ఆలోచనే పాఠకులకెవ్వరికి కలగదు! ఇటువంటి మంచి నవల ప్రచురించిన ఎమెస్కోవారు అభినందనీయులు.

—శాస్త్రి

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1, and at Andhra Patrika Press, Mallikarjuna Rao Street, Gandhinagar, Vijayawada 3.
Editor: S. Radhakrishna.



వెంకన్న కోట్లు
7
ఈయన ఈ ఊళ్ళో ఒక పెద్ద కంట్రాక్టరు- ఓ ఐదు లక్షల రూపాయలకు కాంట్రాక్టు వర్కు కోసం బయలు దేరుతున్నాడు - దానికి విజయం సాధించడానికి నిమిత్తం నువ్వు తుమ్మాలి
ఇలా వున్న పళాన తుమ్మమంటే ఎలారా? - నేనమ్మకపోతే గాదో- నా తుమ్ముమీద నమ్మకం లేదు నాకు
అమ్మమ్మ తమరు అలా అనొద్దు
మీకు తుమ్ము వచ్చేవరకూ ఇక్కడే వుంటా - సరేనా?
నా కొద్దిగా పనుందండి మరి
ఆ పనేదిటో నాకొదిలేయండి - నిముషాల మీద చేయిస్తాను - చెప్పండి!
ఇవాళ ఒకాయన ఉద్యోగం ఇప్పిస్తా నన్నారు
హా! వెరీ సింపిల్ - మీకు ఎలాంటి ఉద్యోగం కావాలో చెప్పండి - ఇప్పిస్తా!
ఇంటర్మీడియెట్ (తర్డ్‌క్లాసు) పాసయ్యేను - దానికి తగ్గట్టు ఏ ఉద్యోగమైనా సరే!.....
హాచ్!
(ఇంకా ఉంది)